సాహితీ వరంగల్ పై వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 182, పేజీలు : 10+6 వెల : 6.50

మళ్లీ కరోనా బారిన పడిన అమెరికా అధ్యక్షుడు బైడెన్

3 సహకార బ్యాంకుల్లో విత్‌డ్రాలపై ఆర్‌బిఐ నిషేధం

5లో

## స్వరాజ్య సంగ్రామంలో.. రైల్వేలదీ కీలకపాత్ర



### 75 స్టేషన్లకు స్వాతంత్ర్య పోరుతో అనుబంధం

### మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 31:** దేశానికి 75వ స్వాతంత్ర్యదినోత్సవం నిర్వహించుకుంటున్న సందర్భంగా ఆజా దికా అమృత్‌మహోత్సవ్‌ను దేశ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. దేశభక్తిని ఇనుమడింపచేసేవిధంగా దేశ ప్రజలంతా కుటుంబసమేతంగా ఆజాదీకా అమృత్‌మహోత్సవ్ నిర్వహించాలనిసూచించారు. పూర్తి అంకితభావంతో నిర్వహించినపుడే నాటి సమరయోధుల త్యాగాలు సార్ధకం అవుతాయని ఆయన అన్నారు. ప్రతినెలా నిర్వహించే మన్‌కీబాత్ 91వ కార్యక్రమంలో ప్రధానిమోడీ దేశప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వచ్చే 25 ఏళ్లు మనకు ముందున్న కర్తవ్యకాలమని ప్రతి పౌరుడి బాధ్యతగా ముందుకువెళ్లాల్సి ఉందని అన్నారు. దేశాన్ని దాస్యశృంఖలాలనుంచి విముక్తిచేసేందుకు మన సాహస యోధులు ఎన్నో త్యాగాలుచేసారని, భవిష్య త్తులో దేశ సార్వభౌమత్వాన్ని మరింత పరిరక్షించడం మనందరి కర్తవ్యమని అన్నారు.ఈ ఏడు స్వాతంత్ర్యదినోత్సవానికి ఎంతోప్రాముఖ్యత ఉందని, ఆజాదిగా అమృత్‌మహోత్సవ్‌ను ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. సమాజంలోని అన్నిరంగాలపౌరులు సమాజం లోని ప్రతి ఒక్క విభాగం కూడా ఈ మహోత్సవలో పాలుపంచుకుంటున్నారన్నారు. ఇలాంటిదే మేఘా లయలో ఈనెలలో ఒక వేడుక జరిగిందని అన్నారు. మేఘాలయ కు చెందిన ఒక సాహస యోధుడిని రాష్ట్రప్రజలు గుర్తుచేసుకున్నారని, తీరత్‌సింగ్‌ను ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాలను గుర్తుచేసుకున్నారన్నారు. ఖాసి హిల్స్‌లో బ్రిటన్ ముష్కరులను కట్టడిచేసేందుకు సాహ సోపేతంగా పోరాడారని అన్నారు. అంతేకాకుండా కేంద్రం ఆజాదిగా రైల్‌గాడి ఔర్ రైల్వేస్టేషన్ కార్యక్రమం కూడా అమలుచేస్తోందని, స్వాతంత్ర్యోద్యమంలో భారతీయ రైల్వేల పాత్రను కూడా స్పష్టంచేసేందుకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లుతెలిపారు. స్వాతంత్ర్యసంగ్రామ ≫2

# స్త్రీ శిశు సంక్షేమం మా లక్ష్యం



### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు వైఎస్సార్ చేయూత

### అగ్రవర్ణ మహిళలకు ఏడాది రూ.15వేల ప్రయోజనం

### పిల్లలకు పౌష్టికాహారానికి రూ.1863కోట్లు వ్యయం : సిఎం జగన్

**విజయవాడ. జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు రక్షణ,భద్రతను కల్పించేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా స్త్రీ,శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది.నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా పలు ఇతర సామాజిక ప్రయోజిత కార్యక్రమాల్లో మహిళలకు ప్రాధాన్యతను ఇస్తోంది.పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు వీలుగా ఆయా పథకాలను కచ్చితమైన కార్యచరణను అమలు చేస్తున్నారు.పేద కుటుంబాలకు చెందిన మహిళలు అండగా నిలవడం ద్వారా, ఆ కుటుంబాలతో పాటు మొత్తం సామాజిక వ్యవస్థలో మార్పు వస్తోందని సిఎం జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అగ్రవర్ణ సామాజిక వర్గాలకు చెందిన పేద, సామాన్యమధ్యతరగతి కుటుంబాల మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది.ఈబీసీ నేస్తం పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.15వేలు అగ్రవర్ణ మహిళలకు అందుతాయి.వారు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ఈ డబ్బుద్వారా వ్యాపారం,పాడి ఇతర రంగాల్లో ఉపాధిని సమకూర్చుకోవచ్చు.స్త్రీ,శిశుసంక్షేమ పథకాలపై సిఎం జగన్ అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేసుతన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మూడేళ్ల తమ పాలనలో అమ్మ ఒడి,రైతు భరోసా, ఫించను కానుక,సున్నా వడ్డీ పథకం, విద్యాదీవెన, వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465కోట్లు సుమారు నాలుగు కోట్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సిఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500కోట్లు ఇచ్చామన్నారు. 45-60 ఏళ్లలోపు మహిళలకు చేయూతను అందిస్తా మన్నారు. ఎంపికచేసిన మహిళలకు ఏటా రూ.18,750లు ఇస్తామ న్నారు. మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్లలో రూ.75వేలు అందజేస్తామన్నారు. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.ఆ మేరకు అమూల్ సంస్థతో సహా పలు ప్రఖ్యాత సంస్థలతో ఒప్పందాన్ని కొనసాగిస్తు న్నారు. దాదాపు కోటి మందికిపైగా మహిళలకు చేయూత, ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.

తొమ్మిది లక్షల మంది మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు. ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు. ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.తద్వారా కోటి మంది మహిళలకు చేతికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు,మహిళలు ఆర్థికంగా కుటుంబాలను స్థిరం చేస్తారన్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను,మహిళల జీవితాలను మారుస్తుందన్నారు.సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుందన్నారు.వారి కాళ్ళమీద వాళ్లు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన మహిళలకు ఈ వైఎస్సార్ చేయూతద్వారా పూర్తి ప్రయోజనం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, సంతృప్త స్థాయిలో తాము ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఈ వర్గాల మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారన్నారు. వీరు సుదీర్ఘ కాలం ≫2

## ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండా



### ప్రజలకు ప్రధాని పిలుపు

**న్యూఢిల్లీ, జులై31:** భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవాల నేపథ్యంలో దేశ ప్రజలంతా తమ సోషల్ మీడియా ఖాతాల్లో జాతీయ జెండాను ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. 'హర్ ఘర్ తిరం గా' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15న దేశంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవే యాలని ప్రధాని మోడీ కోరారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి పలు వివరాలను వెల్లడించారు. భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన ≫2

# తెలుగు రాష్ట్రాల్లో శిశు విక్రయ ముఠా

### ఏలూరులో 10 మంది అరెస్ట్

### సూత్రధారి గుంటూరు గౌసియా బేగం

### వ్యవహారకర్తలు విజయవాడ మహిళలు

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆర్థిక స్తోమత లేకుండా ప్రసవించే మహిళలే వాళ్ల టార్గెట్..వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుంటూ పొత్తిళలో వుండే బిడ్డలను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తూ లక్షలు ఆర్జిస్తున్నారు.. ఒకరి చేతిలో నుండి మరొకరి చేతికి ఎవరికీ తెలియకుండా బిడ్డను అప్పగించుకుంటూ ప్రాంతాలు దాటి ఇతర రాష్ట్రాలకు పిల్లల్ని తరలించి విక్రయించేస్తున్నారు.. సంతానం లేని వారి వివరాలు ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా సేకరించుకుని నెలల బిడ్డలను వారికి ఇచ్చి లక్షలు దండుకుంటున్నారు.. ప్రభుత్వం శిశు రక్షణ కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ డెవలప్‌మెంట్ విభాగాలను ఏర్పాటు చేసినప్పటికీ వారి కళ్ళుగప్పి మరీ బిడ్డలను విక్రయించే స్తున్నారు. ఇటువంటి సంఘటన చోటు చేసుకున్న ముఠా సభ్యుల ఆటకు ఏలూరు పోలీసులు చెక్ పెట్టారు. తీగలాగితే డొంక కదలినట్లు మొత్తం ఈ రాకెట్‌తో సంబంధం వున్న 10 మందిని ఏలూరు టు టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి ఆదివారం రాత్రి ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ డిఎస్పీ పైడేశ్వరరావు, టు టౌన్ సిఐ డివి.రమణలతో కలిసి శిశు విక్రయ ముఠా వివరాలను వెల్లడించారు.

ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలిక ఎనిమిదో తరగతి వరకు విద్యనభ్యసించి ఇంటి వద్దనే వుంటుంది. అయితే ఆ బాలిక తన బావ ప్రమేయంతో గర్భం దాల్చి ఈ ఏడాది జూన్ 4వ తేదీన ఏలూరులోని ప్రభుత్వాసుపత్రిలో ఒక శిశువుకు జన్మనిచ్చింది. ఈవిషయాన్ని తెలుసుకున్న అమ్మపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ హెల్పర్ మేడంకి నాగమణి బాలిక నిస్సహాయతను, ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని శిశువును గుంటూరుకు చెందిన ఒక భార్య, భర్తలకు విక్రయించడానికి బాలికను ఒప్పించింది. అయితే బాలిక ప్రసవించిన సమయంలో ఆమె వివరాలు తెలుసుకున్న స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు శిశువు కోసం ఆరా తీశారు.



ఏలూరులో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో శిశు విక్రయముఠా వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ

అయితే ప్రసవించిన మైనర్ బాలికవద్ద జన్మనిచ్చిన శిశువు లేకపోవడంతో అనుమానం వచ్చి విచారించగా మైనర్ బాలికకు జన్మించిన శిశువును విక్రయించినట్లు తెలుసుకున్నారు. ఆ శిశువును గుంటూరుకుచెందిన ఒక కుటుంబానికి రూ.2.70 లక్షలకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ శిశు విక్రయాలను ముఖ్యంగా గుంటూరు జిల్లా పత్తిపాడు గ్రామానికి చెందిన సయ్యద్ గౌసియా బేగం ద్వారా విజయవాడ నగరంలోని రాజరాజేశ్వరి పేటకు చెందిన తీర్థాల దుర్గ, విజయవాడ నగరంలోని గొల్లపూడి ప్రాంతానికి చెందిన గరికిముక్కు విజయలక్ష్మి, విజయవాడ నగరంలోని పాయకాపురం ప్రాంతానికి చెందిన మూడవర్తి శారద, విజయవాడ నగరంలోని మొగలరాజపురం ప్రాంతానికి చెందిన చిలక దుర్గాభవానిల ఆధ్వర్యంలోనే జరిగింది. అనుకున్నదే తడవుగా నాగమణి ద్వారా శిశువును ఈ ఏడాది జూన్ 14వ తేదీన పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన రేమల్లే అఖిల్, రేమల్లి అనిత, రాచూరి సునితల సహకారంతో ఏలూరు నగరంలోని తంగెళ్ళమూడి ప్రాంతంలో శిశువును సయ్యద్ గౌస్యకు అప్పగించి రూ.2.70 లక్షలు సొమ్ము తీసుకున్నారు. అలా శిశువును విక్రయించగా వచ్చిన సొమ్మును మొత్తం ఈ వ్యవహారంలో వున్న వారందరూ పంచుకున్నారు. దీంతో ఈ విషయం జిల్లా శిశు ≫2

## 'హవాలా' ఏజెంట్లు ఎక్కువ హైదరాబాద్‌లోనే!

### 'కాసినో'తో పెరిగిన ఇడి నజర్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిల క్యాసినో వ్యవహారంలో నగదు లావాదేవీలను హవాలారాయుళ్లు నిర్వహించినట్లు తేలడంతో వీరిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. ప్రవీణ్, మాధవరెడ్డిలు గోవాతో పాటు నేపాల్, శ్రీలంక, ఇండోనేషియాలలో నిర్వహించిన క్యాసినోలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన అనేక మంది పాల్గొనడం, ఈ సందర్భంగా వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఈడీ గుర్తించడం తెలిసిందే. ఈ లావాదేవీల నిర్వహణలో హవాలా ఏజెంట్లు కీలక పాత్ర వహించినట్లు తేలడంతో తెలుగు రాష్ట్రాలలో వున్న హవాలారాయుళ్ల వివరాలను ఈడీ సేకరించసాగింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన వారే ఎక్కువగా వున్నట్లు ఈడీ గుర్తించినట్లు సమాచారం.

దేశంలో గుజరాత్ తరువాత హవాలా ఏజెంట్లు హైదరాబాద్‌లోనే ఎక్కువగా వున్నారని ఈడీ గుర్తించింది. వీరంతా సాధారణ సమయాలకన్నా ఎన్నికల సమయంలోనే బిజీగా వుండడం తెలిసిందే. ఎన్నికల సమయంలో నగదు తరలింపు కష్టంగా మారడంతో రాజకీయ పార్టీలు వీరిని ఆశ్రయించి పనులు పూర్తి చేస్తుండడం విదితమే. ఈక్రమంలో పోలీసులు తనిఖీలు చేబట్టి కోట్లాది రూపాయలను జప్తు చేస్తుంటారు. మిగతా వేళల్లో హవాలా ఏజెంట్లు తమకు అప్పగించిన పనులను పూర్తిచేస్తూ ఇతర పనులను చూస్తుంటారు. అయితే తొలిసారిగా హవాలా ఏజెంట్లు క్యాసినోలకువెళ్లేవారికి సహక ≫2




రాచకొండ విశ్వనాథ శాస్త్రి శతజయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న సుప్రీం సిజెఐ ఎన్‌వి రమణ

## పేదల పక్షపాతి రావిశాస్త్రి

### రాచకొండ విశ్వనాధ శాస్త్రి శత జయంతి వేడుకల్లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ ఎన్‌వి రమణ

**విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త :** విశాఖ ప్రజలకు సముద్రమంత విశాల భావాలుంటాయని, చాలా సుసంపన్నమైన కవితా మూర్తులను కన్నది విశాఖ అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ కొనియాడారు. ఆదివారం జిల్లాపరిషత్ జంక్షన్ సమీపంలో వున్న అంకోసాలో జరిగిన రాచకొండ విశ్వనాధ శాస్త్రి శత జయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ప్రశాంతమైన విశాఖలో నివాసం వుండాలని ఎక్కడెక్కడ నుంచి ప్రజలు వచ్చి ఇక్కడ స్థిరపడుతుంటారన్నారు. రావిశాస్త్రి రచలనకు ప్రభావితమై, నేను జీవన శైలి నేర్చుకున్నానన్నారు. రావిశాస్త్రి పేదల పక్షాన నిలిచిన న్యాయవాది అని వివరించారు. తెలుగువాడు ≫2




### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 58.19కోట్లు
మరణాలు-64.19లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 19,673
మరణాలు - 45

**తెలంగాణలో**
తాజా కేసులు- 705
మృతులు -0

# ఇ-వేలంలో భారీగా ఆదాయం




### బార్ల లైసెన్సులకు రింగ్ అయిన ట్రేడర్లు

### రెండు రోజుల్లో రూ. 500 కోట్ల ఆదాయం

**విజయవాడ,జులై31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బార్ల నిర్వాహణ లైసెన్స్‌లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ-వేలం ద్వారా బార్ల లైసెన్సులపై ప్రభుత్వానికి దండిగా ఆదాయం లభిస్తోంది.ఆదివారం సుమారు 500ల బార్లకు లైసెన్సుల కోసం వేలం జరిగితే అధికారికంగా ధృవీకరించని సమాచారాన్ని అనుసరించి సుమారు 250కోట్లకుపైగా ఆదాయం లభించిందంటున్నారు. బార్ల లైసెన్సుల కోసం జరుగుతున్న వేలంలో అధికారపార్టీలోని నాయకుల అనుచర గణం వర్గాలుగా విడిపోయి పోటీపడుతున్న పరిస్థితులు కొన్ని చోట్ల వున్నాయి.కొన్ని చోట్ల అధికార,విపక్షాల నాయకుల అనుచరుల మధ్య పోటీ సాగుతుంది.కొన్ని చోట్ల అధికార,విపక్షాల నాయకులు రింగయి ఈ-వేలంలో పాల్గొంటున్నారు. మొత్తమ్మీద అనుహ్య స్థాయిలోనే బార్లకు పోటీ జరుగుతుంది. శనివారం 14 జిల్లాల పరిధిలో 344 బార్లకు వేలం నిర్వహించారు. వీటి 323 బార్లకు లైసెన్సుల కేటాయింపు జరుగనున్నట్లు అధికార వర్గాల సమాచారం.ఈ లైసెన్సులను ఖరారు చేయడం ద్వారా ప్రభుత్వానికి రూ.258కోట్లు ఆదాయం లభించింది.

రూ.కోటి కంటే ఎక్కువ మొత్తాలు పెట్టి 41 బార్లను వేలంలో పాటదారులు దక్కించుకున్నారు.వాటిలో 27బార్లుకు రూ.1.50 కోట్ల కంటే ఎక్కువ రేటు పలికింది. కడపలో మొత్తం 12 బార్లుకు వేలం నిర్వహిస్తే సగటున రూ.1.55కోట్లు ధర పెట్టి పాటదారులు దక్కించుకున్నారు.కడప ఒక బార్ కోసం సుమారు రూ.1,84కోట్లు కోట్ చేసారు.అనంతపురంలో ఒక బార్‌ను రూ.1.66కోట్లుకు, తిరుపతిలో రూ.1.59కోట్లుకు, నాయుడుపేటలో రూ.1.35 కోట్లుకు వేలం పాటదారులు ధరపెట్టి లైసెన్సులు పొందారు.విశాఖ పట్టణం, శ్రీకాకుళం వంటి నగరాల్లో వ్యాపారులు అవగాహనతో వ్యవహరించి బార్ లైసెన్సులు దక్కించుకున్నారు.విశాఖపట్టణంలో బార్ లైసెన్స్ ≫2



శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్న తక్కువ బరువైన రాకెట్ ఎస్ఎస్ఎల్వి

## అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త రాకెట్

### ఆగస్టు 7న షార్ నుంచి ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జూలై 31 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనలో ఆగస్టు 7న సరికొత్త రాకెట్‌ను రోదశిలోకి ప్రయోగిస్తున్నారు. తక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను తక్కువ అంతరిక్ష కక్ష్యలోకి చేర్చే క్రమంలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ పేరుతో ఈ సరికొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ కానుకలో భాగంగా దేశంలోని 75 పాఠశాలల నుంచి 75 పేలోడ్స్‌ను రూపొందించి ఆజాది శాట్‌గా ఈ చిన్న రాకెట్ ద్వారా ప్రయోగిస్తుండటం విశేషం. భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు ఆజాద్‌కీ అమృత్ మహోత్సవం సెలబ్రేషన్స్‌లో భాగంగా పూర్తిగా మహిళల చేతనే ఒక ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగిస్తుండటం మరో విశేషం. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. వాతావరణం అనుకూలిస్తే ఆగస్టు 7న ఉదయం 8.30 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్వి రాకెట్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారు. ఇందులో ప్రధానంగా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ మైక్రోశాట్ 2ఏను కక్ష్యకు చేర్చనున్నారు. భూపరిశీలనకోసం తక్కువ బరువుతో ఈ ఉపగ్ర ≫2

01-08Pg2exHMNWJQE:Layout 1  8/1/22  12:37 AM  Page 1





ఆదివారం విశాఖలో జరిగిన రావిశాస్త్రి శతజయంతి సభలో నివాళులర్పిస్తున్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ

# పేదల పక్షపాతి రావిశాస్త్రి

కావడం వల్లే రావిశాస్త్రికి ప్రపంచ స్థాయి గుర్తింపు రాలేదన్న బాధ వుందన్నారు. నా ఉద్యోగం గొప్పది కావచ్చు, కానీ రావిశాస్త్రి కంటే తక్కువేనని వివరించారు. విశాఖలో కొన్ని ప్రధాన ప్రాంతాల్లో రావిశాస్త్రి సూక్తాలు ఏర్పాటు అవసరమన్నారు. ఉత్తరాంధ్ర మాండలికంలో రావిశాస్త్రి రచనలు ఈ ప్రాంతం విశిష్టత పెంచిందన్నారు. మంచి, చెడు, మోసకారితనం, పీడితతనం రావిశాస్త్రి రచనల్లో కనిపించిందని వివరించారు. లోకంలో పాపం పుణ్యాలు లేవు, వ్యాపారం మాత్రమే అని రావిశాస్త్రి చెప్పిన మాటల్లో ఇప్పటికీ నిజం వుందన్నారు. ఒక సాహితీ వేత్తగా కాదు.. సాహిత్యాన్ని అభిమానించే వ్యక్తిగా విశాఖ వచ్చానన్నారు. వచ్చే దారిలో తన ఫ్లెక్సీ హోర్డింగులు పెట్టడం చూసి బాధ అనిపించిందని, ఆ స్థానంలో రావిశాస్త్రి కవితలో వారి ఫోటోలు పెట్టి వుంటే బాగుండేదని ఆయన అభిప్రాయ పడ్డారు. సమాజంలో గిరీశంలు పెరిగిపోయారని రావిశాస్త్రి వారి కవితల్లోనే చెప్పారన్నారు. తెలుగు భాషను కాపాడుకోవాలంటే మాండలికాలను కాపాడుకోవాలన్నారు. రావిశాస్త్రి రచనల్లో వస్తువులు సమాజంలో ప్రజలు ఇబ్బందులు, న్యాయవ్యవస్థ కోసం చక్కగా రావిశా స్త్రి కవితలో చెప్పారన్నారు. రత్తలు రాంబాబు కోసం ఎదురుచూసే వాళ్ళమని, వారం వారం వచ్చే ఆ సంపుటి కోసం ఎదురుచూశామన్నారు. విశ్వవిద్యాలయం ఒక సామాజిక ప్రయోగశాల అని వివరించారు.

విశ్వవిద్యాలయం నేర్పుకున్నదే ఎన్ని అటుపోటులొచ్చినా ఎదురు నిలిచేలా చేసిందన్నారు. న్యాయ వ్యవస్థ కోసం ఆరు సారా కథలను చదివితే అర్థం చేసుకోవచ్చునని, అందుకే ఆరు సారా కథల పుస్తకాలు అన్ని చోట్ల వుంచాలన్నారు. రావిశాస్త్రి పార్లమెంట్ కోసం, శాసన సభ కోసం కథలలో చక్కగా చెప్పారన్నారు. మన రాజ్యాంగం కోసం అందరికీ అర్థమయ్యేలా తన కథల్లో, రచనల్లో చెప్పారన్నారు. సమాజంలో వ్యవస్థలపై ప్రజలకు నమ్మకంపోతే ఏమవుతుందో రచనలో తెలిపారన్నారు. సరిగ్గా రాయని చట్టాలు, అమలు కాని చట్టాల కోసం చెప్పారన్నారు. ఈ మధ్యనే 124(ఏ) చట్టాన్ని కూడా రద్దు చేశామన్నారు. దశాబ్దాల క్రితం ఒక రావి గౌతముడని ప్రభావితం చేసిందని, ఈ శతాబ్దంలో ఒక రావి సమాజాన్ని ప్రభావితం చేసిందన్నారు. రావిశాస్త్రి రచనలు ఇంగ్లీషులో తర్జుమా చేయా లనే కోరిక వుందన్నారు. ఎవరైనా ముందుకు వస్తే, తాను ఆ పనిచేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. విశాఖపై ఉన్న ప్రేమను యారాడ కొండపై రచనలోనే రావి శాస్త్రి ఆ ప్రేమను చాటుకున్నా న్నారు. తాను పదవీవిరమణ చేశాక రావిశాస్త్రి, శ్రీశ్రీ వారి సాహిత్య కార్యక్రమాలు చేస్తానన్నారు. భాష లేనిదే బ్రతుకులేదు, కనుక తెలుగు భాషను కాపాడండి, తెలుగులో మాట్లాడండి అని, పిల్లలకు తెలుగు పుస్తకాలు ఇచ్చి చదివించాలి అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జీలు ఎవి శేషసాయి, దుర్గా ప్రసాద్, మానవేంద్ర నాదరాయ్, హైకోర్టు రిజిస్ట్రార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శిశు సంక్షేమం మా లక్ష్యం

నుంచి నిరాదరణకు గురయ్యారన్నారు.వీరంతా స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారన్నారు.చేయూత కింద ఎంపిక అయిన మహిళలకు ఆయన నిలదొక్కుకునేలా సహాయం వారి జీవితాలను మార్చేందుకు ఉపయోగపడాలన్నారు. స్థిరమైన ఆదాయాలను కల్పించే దిశగా వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు.మహిళలకు సున్నా వడ్డీ రుణాలతో ఇప్పటికే ప్రయోజనం కలిగించామన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్లలో రూ.45వేలు నగదు ప్రోత్సాహం అందజేస్తున్నామని తెలిపారు.వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్లలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు.ఈ ఏడాది రూ.600కోట్లు కేటాయించామన్నారు.ఈ పథకంవల్ల అగ్రవర్ణ మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత లబ్దిదారులైన మహిళలు తాము ఆర్థికం నిలదొక్కుకునేందుకు తీసుకునే కార్యక్రమాలకు పకడ్బందీగా అమలు చేస్తామన్నారు.ఆసరా,చేయూతల కింద 66,702 రిటైల్ దుకాణాలు పెట్టుకునేందుకు ఆప్షన్ ఇచ్చామని,ఇప్పటికే 98శాతం మంది దుకాణాలు ఏర్పాటుకు ముందుకు వచ్చారన్నారు.వైఎస్సార్ చేయూత..వైఎస్సార్ ఆసరా కార్యక్రమాలు,జగనన్న జీవన క్రాంతి, జగనన్న పాలవెల్లువ,జగనన్నతోడుపై సీఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను ఇచ్చారు. సందర్భంగా వారి పలు అంశాలపై సీఎం జగన్ మార్గదర్శకాలను జారీ చేస్తూ వైఎస్సార్ చేయూత.ఆసరా కింద వ్యాపారాలు నడుపుకుంటున్న వారికి ఏదైనా సమస్య వచ్చిన పక్షంలో వెంటనే తీర్చడానికి రిటైల్‌కాల్ సెంటర్ కూడా పెట్టాలని అధికారులను సీఎం జగన్ వివరించారు. రిటైల్ దుకాణాలు కాకుండా చిరువ్యాపారాలు,టెక్స్‌టైల్స్,హాండీ క్రాఫ్ట్స్, ఫుడ్ ప్రొడక్ట్స్, జ్యూయలరీ కెమికల్ తదితర వ్యాపారాలను ఆప్షన్ పెట్టుకున్న వారు 16.25లక్షల మంది ఉన్నారని తెలిపారు.వారికి కూడా వారి,వారి వ్యాపారాలను చేసుకోవడం ద్వారా స్థిర ఉపాధి ప్రజలకు చేసేందుకు వెల్లడించారు.ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో ఈ ఉపాధి మార్గాలను కల్పిస్తామన్నారు.పిల్లలకు తగ్గరగా వీరికి తోడుగా అండగా నిలవాలని ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ విషయంలో బ్యాంకర్లు,అధికారులు సమన్వయంతో చేసేలా ముందుకు కదలాలని సీఎం జగన్ ఆదేశించారు. చేయూత,ఆసరా కింద ఆప్షన్ ఎంచుకున్న వారికి ఉపాధి కార్యక్రమాలు సక్రమంగా జరిగే విధంగా ఏజెన్సీని నియమించాలన్నారు.జీవన క్రాంతి పథకంలో భాగంగా డిసెంబరు నాటికి యూర్ 70,719 మేకలు,గొర్రెలు అందజేయాలన్నారు. ప్రతి నెల 5వేల మందికి మేకలు గొర్రెలు అందజేయాలన్నారు. జగనన్నతోడు కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు వెంటనే రుణాలు మంజూరయ్యే విధంగా చూడాలన్నారు.ఇందుకు బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలన్నారు.దేశంలో మిగిలిన రాష్ట్రాలతో పోల్చితే సంక్షేమ పథకాల అమలులో ఏపీ చాలా ముందుకు పోతుందని సమావేశంలో బ్యాంకర్లు వ్యాఖ్యానించారు.వాస్తవానికి ఈ పథకాల్లో రికవరీ పూర్తిశాతం ఉంటుందని నమ్మకం కలిగిందన్నారు.ప్రభుత్వం లబ్దిదారులకు కీలక గ్యారంటరుగా ఉంటుందన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు.ఈ పథకం కింద మన మహిళలు,పిల్లలకు పౌష్టికాహారం అందజేసేందుకు కోసం గతంలో ఎన్నడు లేని రీతిలో రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు..రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఆ దిశలో మనం చర్యలను చేపడుతున్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లక్షాధికారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.

# ఏజెంట్లు ఎక్కువ హైదరాబాద్‌లోనే!

రించడం ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకు ముందు ఎక్కడా హవాలా ఏజెంట్లు క్యాసినోలకు వెళ్లే వారికి నగదును సర్దుబాటు చేసిన ఉదంతాలు వెలుగు చూడలేదు. దేశ వ్యాప్తంగా ఏటా పదుల సంఖ్యలో హవాలా ఏజెంట్లు పట్టుబడుతుండడం, ఈ సందర్భంగా కోట్లాది రూపాయలు జప్తు అవుతున్నా ఎక్కడా క్యాసినోల వ్యవహారం బయట పడలేదు. అయితే చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిల క్యాసినోల వ్యవహారం రట్టయిన తరువాత వీరు నిర్వహించిన క్యాసినోలకు హాజరైన ప్రముఖుల తరపున నగదు తరలింపును హవాలా ఏజెంట్లు చక్కబెట్టారనేది తేలింది. దీంతో హవాలా ఏజెంట్ల భరతం పట్టేందుకు ఈడీ అధికారు లు రెడీ అవుతున్నారు. సోమవారంనుంచి ప్రవీణ్, మాధవరెడ్డితో పాటు సంపత్ అనే మరో వ్యాపా రిని ఇంకొందరిని ఈడీ విచారించనుంది. ఈ విచారణ తరువాత హవాలా ఏజెంట్లను విచారించే వీలుంది.



ఆదివారం చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

# శిశు విక్రయ ముఠా

సంక్షేమ శాఖాధికారులకు తెలియడంతో విచారణ చేపట్టి శిశువును స్వాధీన పరుచుకుని జిల్లా శిశు సంరక్షణ గృహానికి తరలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లా శిశు సంరక్షణ సాధికారత అధికారి పద్మావతి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ నెల 28వ తేదీన సిఐ వెంకట రమణ ఆధ్వర్యంలో ఎస్ఐ జ్యోతిబసు కేసు నమోదు చేసి దర్యాప్తు ఆరంభించారు. దర్యాప్తులో భాగంగా మూడవతి శారద, గరికిముక్కు విజయలక్ష్మి, చిలక దుర్గాభవాని అనే మహిళలు గతంలో అద్దె గర్భం దాల్చడం, అండం ఇవ్వడం వంటివి చేసేవారు. అంతేకాకుండా పేద మహిళలను గుర్తించి ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా సమాచారం తెలుసుకుని వారి ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని పిల్లలు లేని కుటుంబాలకు శిశువులను లక్షల రూపాయలకు విక్రయించేవారు. ఈ విధంగా చేరవేసే కాలంలో గతంలో వీరిపై విజయవాడ, మంగళగిరి, వరంగల్ నగరాల్లో కేసులు నమోదయ్యాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఇలా శిశువుల విక్రయాలు చేస్తున్నారనే సమాచారంతో ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు ఏలూరు ఇన్‌ఛార్జి డిఎస్పీ పైడేశ్వరరావు పర్యవేక్షణలో సిఐ రమణ ఆధ్వర్యంలో జ్యోతిబసు, సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేసి శిశు విక్రయ ముఠాకు చెందిన గుంటూరు నగరంలోని ఆశ్విక్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు తాడిగిరి రూస్సీరాణి, అమ్మపాలెంకు చెందిన అనిత, సునీత, అఖిల్, నాగమణి, గుంటూరుకు చెందిన గౌసియా బేగం, విజయవాడకు చెందిన దుర్గాభవాని, విజయలక్ష్మి, శారద, దుర్గలను అరెస్ట్ చేశారు. అతి తక్కువ సమయంలోనే తెలుగు రాష్ట్రాల్లో శిశువులను విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసినందుకు టు టౌన్ సిఐ రమణ, ఎస్ఐ జ్యోతిబసులను ఎస్పీ శర్మ అభినందించారు.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ భారీ వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై31:** రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే కురిసన భారీ వర్షాలకు రాష్ట్రంలోని జలాశయాలు నిండు కుండల్లా మారాయి. రెండు రోజులుగా కాస్త విరామం ఇచ్చిన వరుణుడు మరోసారి ప్రతాపం చూపే అవకాశం ఉందని వాతా వరణ శాఖ తెలిపింది. ఉత్తర, దక్షిణ ద్రోణి ఆదివారంనాడు దక్షిణ చత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడుల మీదుగా కొమరం ప్రదేశం వరకు సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తు వద్ద స్థిరంగా కొనసా గుతున్నది. దీని ప్రభావంతో సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని హైదరా బాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే ఆగస్టు 3,4 తేదీల్లో కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక దక్షిణ తెలంగాణలో వర్షాల తీవ్రత కాస్త తగ్గింది.

పలు ప్రాంతాల్లో పొడివాతావరణం ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో వర్షాలు కురియడం లేదు. సూర్యపేట జిల్లా నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నది. ఉక్కపోత కూడా తీవ్రంగా ఉంది. ఇదే సమయంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# స్వరాజ్య సంగ్రామంలో.. రైల్వేలదీ కీలకపాత్ర

ఉద్యమంతో దేశంలోని అనేక రైల్వేస్టేషన్ల పాత్ర కూడా కీలకంగా ఉందన్నారు. తూత్తుకుడి జిల్లాలోని వంచి మనియాచి జంక్షన్‌కు అత్యంతప్రాధాన్యత ఉందన్నారు. వంచినాథన్ అనే సమరయోధుడిపేరును ఈస్టేషన్‌కు పెట్టారన్నారు. దేశంలో ఇలాంటి రైల్వేస్టేషన్లు 75వరకూ ఉన్నాయని వాటన్నింటినీ సుందరీకరించి నాటి ప్రాముఖ్యతను వివరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భారత్‌లోని తేనెకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని, భారతీయ యువత తేనె ఉత్పత్తివైపు దృష్టిసారించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ తేనెరుచులకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. దేశంలో బొమ్మలతయారీ పెరుగుతున్నందున విదేశాలనుంచి బొమ్మల దిగుమతులు కూడా తగ్గాయన్నారు. అంతకుముందు మూడువేల కోట్లు విలువైన దిగుమతులు ఉండేవని, ఇపుడు 70శాతానికిపైగా తగ్గాయని అన్నారు. తిరిగి భారత్‌నుంచే సుమారు 2600 కోట్ల బొమ్మలు విదేశాలకు ఎగుమతులు అవుతున్నాయన్నారు. అంతకుముందు కేవలం మూడు నాలగొందలకు మించి ఎగుమతులు లేవన్నారు. కరోనా మహమ్మారి కాలంలోకూడా బొమ్మల ఎగుమతులు గణనీయంగాజరిగినట్లు మోడీ గుర్తుచేసారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా భారతీయ ఉత్పత్తిదారులు ఈరంగంలో మంచి మార్పులు తెచ్చారన్నారు. దేశంలో ఇపుడు ప్రతిచోటా బొమ్మల తయారీ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ప్రపంచస్థాయి బొమ్మల బ్రాండ్లతో కలిసి భారతీయ బొమ్మల తయారీదారులు పనిచేస్తున్నారని గుర్తుచేసారు.

# ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండా

పింగళి వెంకయ్య జయంతి రోజైన ఆగస్టు 2వ తేదీ నుంచి స్వాతంత్ర్యదినోత్సవమైన ఆగస్టు 15వ తేదీ వరకు ప్రొఫైల్ పిక్‌గా జాతీయ జెండాను పెట్టుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. భారతదేశం 75 యేళ్ల స్వాతంత్ర్యాన్ని పూర్తి చేసుకుంటోంది. ఈ చరిత్రాత్మక ఘట్టానికి మనందరం సాక్షులు కాబోతున్నాం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వర్గాల ప్రకారం హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 13,14, 15 తేదీల్లో దేశవ్యాప్తంగా సుమారు 20 కోట్ల నివాసాలపై జాతీయ జెండాను ఎగురవేయనున్నట్లు అంచనా. ఈ కార్యక్రమం కోసమని జాతీయ జెండాల తయారికి సంబంధించిన కోడ్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం సడలించింది. పాలిస్టర్, కాటన్, ఉన్ని, సిల్క్, ఖాదీ వస్త్రాలన్నింటినీ జాతీయ జెండా తయారీకి వినియోగించవచ్చని పేర్కొంది. జెండా పరిమాణంపైగానీ, ఎగరవేసే సమయంపైగానీ ఉన్న ఆంక్షలను కొద్దిరోజుల పాటు సడలిస్తున్నట్లు ప్రకటించింది.

# ఇ-వేలంలో భారీగా ఆదాయం

కోసం వ్యాపారం గరిష్టంగా రూ.60లక్షలు ధర పెట్టారు.ఆదివారం నాటి ఈ -వేలం పాటల్లో ప్రభుత్వం ఊహించిన దానికి భిన్నంగా ఆదాయం లభించినప్పటికి,నిన్నటి మీద తక్కువంటున్నారు. వ్యాపారులు ముందుగానే అవగాహనకు వచ్చి బార్‌కు ఒకరికి మించకుండా వేలంకు దరఖాస్తు చేయడంతో అనుకున్నంత బార్‌లైసెన్సులకు ధర పలకలేదంటున్నారు.విజయవాడ, ఎన్టీఆర్‌జిల్లా ,కృష్ణా కోస్తా జిల్లాల్లో ఇప్పటికే వ్యాపారులు ఒక అవగాహనతో రింగయినట్లు సమాచారం.లభించిన సమాచారాన్ని అనుసరించి గత రెండు రోజులుగా జరుగుతున్న బార్‌లైసెన్స్‌ల వేలంపాటలో ప్రభుత్వానికి సుమారు రూ.500 కోట్లు ఆదాయం లభించినట్లు అంచనా వేస్తున్నారు.

# సరికొత్త రాకెట్

హాన్ని తయారు చేశారు. 500 కిలోల కన్నా తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో రూపొందించే రాకెట్ల ద్వారా ప్రయోగించడం వల్ల ఇస్రోకు ఖర్చు బాగా తగ్గుతుందని నమ్ముతున్నారు. సూక్ష్మ, మినీ శాటిలైట్లను ప్రయోగించడానికి ఈ రాకెట్లు అనుకూలంగా ఉంటాయి. రిమోట్ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వంటి సౌలభ్యాల కోసం కూడా తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టబడే ఉపగ్రహాలు సేవలు అందించే అవకాశం ఉంది.

**విద్యార్థినులే శాస్త్రవేత్తలు**

ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ తొలి ప్రయోగంలో రోదసిలోకి పంపుతున్న రెండవ ఉపగ్రహం పేరు ఆజాది శాట్. కేవలం 8 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహంలో ఏకంగా 75 పేలోడ్‌లను పొందుపరిచారు. ఇందులో సెల్ఫీ కెమెరాలతో పాటు సోలార్ ప్యానల్స్ ట్రాన్స్‌పాండర్లు ఉంటాయి. 75 ఏళ్ల స్వాతంత్ర్య కానుకగా 75 పేలోడ్‌లను అమర్చడంతో పాటు దేశంలోని 75 పాఠశాలల నుంచి విద్యార్థినులు వీటిని తయారు చేయడం విశేషం. ఒక్కో పాఠశాల నుంచి పదిమంది చొప్పున 750 మంది విద్యార్థినులు ఈ ఆజాది శాట్ రూపకల్పనలో భాగస్వాములయ్యారు. ఇస్రో చరిత్రలో మొత్తం మహిళలే ఒక శాటిలైట్‌ను రూపొందించడం నూతన పరిణామం. ఈ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మూడు, తెలంగాణకు చెందిన ఐదు ఉన్నాయి. ఏపీలోని నారాయణవనం, వీరలంకపల్లి, కురుగుంటలతో పాటు తెలంగాణకు చెందిన హైదరాబాద్, ఆర్మూర్, సికింద్రాబాద్, గుజకుంట, ఎరుపాలెంలకు చెందిన విద్యార్థినులు కూడా ఆజాదికి శాట్ రూపకల్పనలో భాగం పంచుకున్నారు. మొత్తంమీద 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ ఫలితాలను అంతరిక్షంలోకి మన శాస్త్రవేత్తలు ఎగురవేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**1-8-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
చవితి రా.2-20; పుబ్బ మ.2-38
వర్జ్యం రా.10-08 ల 11-48
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** పెట్టుబడులు లాభిస్తాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంయమనం పాటించండి. ధన యోగం.

**కన్య:** వ్యవసాయదారులకు సామాన్యం. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. చర్చలు వాయిదా పడతాయి.

**వృశ్చికం:** సాహితీ చర్చల్లో పాల్గొం టారు. ముఖ్య నిర్ణయాలు అమలు.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణం చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహి స్తారు. స్థిరాస్తులు సమకూర్చుకుంటారు.

**కుంభం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. సంయమనం కోల్పోకండి.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వివా దాలకు జోలికి వెళ్లకపోవడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:31/07/22

DAY - SINGAM SERIES Dr No:145
1st Prize Rs.100000/- 543865
2nd Prize Rs.7000/- 65934
3rd Prize Rs.3500/-
08818 09772 11763 16705 25632
35059 37155 61272 63798 91294
4th Prize Rs.200/-
1071 1402 2681 2826 4016 5334 6669
7059 8227 9692
5th Prize Rs.100/-
1359 3157 3434 3879 5587 5747 6209
8991 9213 9635
6th Prize Rs.50/-
0050 1999 3539 4842 5833 7894 9583
0086 2043 3601 4928 6029 8145 9643
0190 2366 3638 4984 6087 8183 9716
0319 2392 3713 5040 6291 8307 9791
0598 2426 3774 5086 6420 8474 9821
0692 2517 3835 5131 6469 8680 9837
0853 2582 3949 5152 6569 8702 9877
0862 2633 4234 5197 6707 8763 9892
1083 2770 4479 5333 6846 8803 9915
1127 2771 4516 5402 6861 9015 9994
1284 2920 4556 5424 6997 9097
1450 2942 4592 5652 7189 9298
1530 3022 4637 5682 7220 9476
1658 3288 4666 5717 7843 9543
1829 3470 4671 5721 7875 9580

DAY - KUIL SERIES Dr No:145
1st Prize Rs.100000/- 158184
2nd Prize Rs.7000/- 53907
3rd Prize Rs.3500/-
02888 16921 19619 37678 50403
52113 53060 79955 82652 89408
4th Prize Rs.200/-
0225 2607 3488 4082 4404 4447 5136
6476 6684 6996
5th Prize Rs.100/-
0972 2021 3780 3971 5199 5233 5306
5898 8156 9124
6th Prize Rs.50/-
0019 1395 3208 4446 5487 7301 8861
0026 1443 3372 4452 5504 7510 9033
0042 1582 3414 4479 5705 7570 9102
0163 1933 3416 4645 6100 7608 9217
0291 2324 3425 4664 6204 7919 9238
0393 2330 3582 4768 6238 7970 9368
0558 2835 3607 4805 6363 7973 9544
0832 2886 3627 4906 6389 7974 9739
0857 3028 3664 4919 6502 8229 9856
0982 3037 3675 5126 6616 8363 9918
1030 3112 3735 5214 6793 8493
1036 3147 3777 5249 6975 8505
1075 3175 3952 5285 6984 8679
1239 3176 3962 5354 7192 8684
1272 3197 4279 5423 7204 8788

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:31/07/22

DAY - ROSA SERIES Dr No:145
1st Prize Rs.100000/- 394327
2nd Prize Rs.7000/- 33119
3rd Prize Rs.3500/-
13419 41668 43002 50526 65476
74062 84204 86960 92384 97307
4th Prize Rs.200/-
0244 0342 0782 1470 1690 2054 3355
5651 8351 9061
5th Prize Rs.100/-
0474 1070 3225 6098 6466 6712 7948
8675 9481 9730
6th Prize Rs.50/-
0085 1605 2793 4755 6354 7892 8984
0115 1745 2860 4838 6390 7907 8996
0177 1840 2903 4965 6743 7930 9091
0246 2059 2952 5060 6779 7938 9131
0336 2114 3052 5181 6907 8066 9339
0570 2194 3122 5296 7033 8116 9345
0586 2229 3302 5370 7191 8124 9425
0634 2248 3333 5442 7300 8426 9508
0756 2302 3565 5829 7465 8493 9536
0768 2414 3706 5862 7628 8573 9932
0774 2482 3733 5897 7682 8636
0858 2542 3784 6221 7768 8653
1189 2706 3972 6295 7794 8730
1318 2728 3989 6300 7840 8816
1495 2790 4472 6321 7854 8941

DAY - DEER SERIES Dr No:145
1st Prize Rs.100000/- 945463
2nd Prize Rs.7000/- 47055
3rd Prize Rs.3500/-
05398 18317 21426 25323 31169
36317 58583 75955 87610 98757
4th Prize Rs.200/-
0454 1078 3935 4010 4883 4925 5395
6103 6924 7011
5th Prize Rs.100/-
1584 1725 2583 3020 6318 6531 7053
7473 9527 9986
6th Prize Rs.50/-
0110 1277 3060 4331 6323 7845 9266
0154 1513 3083 4461 6387 7944 9284
0186 1578 3116 4484 6390 8131 9295
0243 1777 3211 4708 6530 8256 9478
0251 1823 3365 4768 6556 8302 9479
0290 1905 3442 4815 6747 8330 9591
0410 2064 3578 4957 6776 8338 9685
0594 2177 3614 5128 6891 8347 9710
0612 2247 3707 5263 6905 8616 9738
0639 2268 3854 5304 6937 8699 9839
0687 2567 3911 5321 7242 8923
0853 2715 3978 5347 7392 8941
0872 2798 4038 5422 7490 9100
0936 2973 4068 5553 7588 9195
1207 3003 4132 6022 7620 9222

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:31/07/22

DAY - THANGAM SERIES Dr No:145
1st Prize Rs.100000/- 986139
2nd Prize Rs.7000/- 08713
3rd Prize Rs.3500/-
22367 33052 35804 39027 56642
62645 66049 67524 95494 95698
4th Prize Rs.200/-
0234 1841 4593 4658 5153 5326 7012
7045 8478 8876
5th Prize Rs.100/-
0162 3180 4209 4856 4972 5108 5879
5921 7495 7829
6th Prize Rs.50/-
0122 2284 3571 5130 5882 7486 8927
0465 2327 3652 5183 6095 7542 9075
1017 2396 3825 5214 6105 7570 9165
1116 2430 3916 5215 6252 7582 9273
1197 2561 4090 5246 6329 7688 9518
1225 2727 4178 5311 6354 7869 9599
1317 2737 4326 5374 6417 7945 9636
1501 2774 4483 5376 6551 8113 9668
1569 2780 4573 5498 6765 8153 9774
1691 2799 4623 5541 6862 8229 9986
1921 2803 4758 5567 7287 8514
1998 3065 4790 5679 7416 8560
2010 3120 4878 5721 7460 8753
2121 3268 4909 5795 7473 8761
2262 3428 4952 5826 7476 8788

DAY - VAIRAM SERIES Dr No:4
1st Prize Rs.50000/- 234976
2nd Prize Rs.7000/- 76083
3rd Prize Rs.3500/-
07816 12417 20504 26270 45378
53196 54054 57170 58732 76698
4th Prize Rs.200/-
0466 1011 1683 2357 3772 6073 6109
9277 9450 9768
5th Prize Rs.100/-
0532 0976 1922 2106 3075 4068 4373
5086 5204 7832
6th Prize Rs.50/-
0015 1730 3239 4603 6740 7524 9049
0079 1809 3249 4604 6816 7542 9077
0121 1819 3331 4743 6876 7734 9377
0332 1938 3491 4753 6964 7805 9428
0351 1968 3860 5230 6982 8053 9511
0544 2240 3872 5304 7049 8066 9623
0749 2408 3922 5447 7067 8183 9677
0858 2806 4029 5516 7076 8199 9771
0914 2895 4039 5560 7104 8362 9878
1219 2897 4162 5843 7245 8384 9883
1301 3037 4351 5894 7260 8489
1347 3111 4405 6086 7273 8564
1565 3112 4446 6096 7359 8724
1630 3178 4506 6457 7362 8895
1705 3236 4540 6638 7370 8954

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:31/07/22

DAY - NALLANERAM SERIES Dr No:145
1st Prize Rs.50000/- 741625
2nd Prize Rs.7000/- 26238
3rd Prize Rs.3500/-
03294 03666 06852 11324 14129
20782 30950 33192 36381 93256
4th Prize Rs.200/-
0068 1972 2268 3577 4345 5401 8180
8677 9467 9472
5th Prize Rs.100/-
0152 1586 2494 3163 4495 4824 6412
6527 7556 8658
6th Prize Rs.50/-
0002 1239 2344 4079 6052 7510 9183
0037 1315 2463 4193 6071 7528 9280
0184 1360 2470 4381 6080 7529 9526
0452 1477 2616 4515 6169 7838 9721
0614 1707 2628 4530 6522 8225 9731
0625 1710 2666 4570 6760 8351 9764
0657 1713 2844 4591 6882 8359 9806
0679 1723 2909 4873 6925 8591 9860
0854 1740 3034 4917 6993 8736 9947
0954 1815 3150 5294 7092 8781 9966
0974 1862 3292 5372 7096 8902
1098 2107 3693 5453 7165 8910
1100 2117 3791 5541 7310 8977
1103 2151 3865 5915 7488 8989
1105 2206 4067 6011 7506 9040

DAY - MANI SERIES Dr No:4
1st Prize Rs.50000/- 987988
2nd Prize Rs.7000/- 15356
3rd Prize Rs.3500/-
12689 16300 18404 21545 24637
32090 34403 40290 90777 98911
4th Prize Rs.200/-
0880 2756 3332 4096 4773 4786 9584
9630 9665 9822
5th Prize Rs.100/-
0164 0607 2749 4085 6420 6722 6752
7972 8346 9590
6th Prize Rs.50/-
0057 1681 3290 4826 6113 7637 9275
0151 1711 3594 4853 6162 7931 9339
0216 1802 3607 4955 6176 7964 9382
0223 1854 3612 5235 6193 8101 9533
0397 1995 3641 5358 6223 8121 9541
0404 2269 3649 5388 6341 8448 9546
0411 2402 3671 5423 6447 8550 9608
0519 2414 3733 5541 6575 8612 9839
0693 2421 3936 5624 6614 8640 9906
0910 2448 4097 5689 6658 8653 9922
1042 2549 4167 5701 6858 8722
1055 2559 4283 5723 6911 8770
1088 2872 4295 5791 7286 8873
1101 3159 4640 6049 7582 8920
1238 3221 4748 6080 7610 9042

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:31/07/22

DAY - KUMARAN SERIES Dr No:145
1st Prize Rs.50000/- 529407
2nd Prize Rs.7000/- 22506
3rd Prize Rs.3500/-
07096 17238 33445 38096 45681
58882 60774 63069 75674 85617
4th Prize Rs.200/-
1286 2154 2763 5051 5163 5303 6833
7540 8820 9058
5th Prize Rs.100/-
0033 0823 0956 1748 1979 3612 5126
7235 8127 9591
6th Prize Rs.50/-
0037 1567 2624 4377 5967 7768 8788
0392 1575 2785 4392 6006 7847 8792
0400 1713 2810 4425 6212 7859 8902
0430 1731 2988 4622 6214 7883 8923
0516 1734 2997 4636 6336 8082 8989
0580 1751 3246 5029 6501 8328 9510
0672 1761 3533 5115 6528 8359 9680
0769 1807 3567 5122 6736 8391 9715
0899 2008 3574 5414 6834 8442 9824
0932 2134 3762 5490 6944 8521 9988
1069 2181 3917 5518 7049 8552
1094 2206 4188 5679 7083 8553
1174 2288 4194 5748 7544 8619
1274 2410 4243 5953 7621 8670
1525 2448 4245 5965 7651 8742

DAY - VISHNU SERIES Dr No:145
1st Prize Rs.50000/- 836947
2nd Prize Rs.7000/- 53817
3rd Prize Rs.3500/-
11925 13272 19831 28786 36353
63753 68130 77396 90367 93843
4th Prize Rs.200/-
0525 0581 1444 2565 4355 6045 7605
8878 9176 9552
5th Prize Rs.100/-
2087 2125 4146 4578 4645 5695 6014
7652 7873 8829
6th Prize Rs.50/-
0237 1704 3284 4483 5650 6841 9101
0309 1762 3447 4499 5659 6931 9218
0396 1853 3459 4623 5698 7013 9271
0404 1875 3520 4706 5808 7179 9354
0606 1942 3635 4835 5966 7218 9355
0616 2152 3667 4849 6019 7267 9432
0948 2162 3758 4887 6160 7800 9564
0996 2288 3800 4912 6164 8049 9575
1079 2364 3839 5070 6370 8248 9577
1103 2481 3846 5127 6417 8290 9619
1120 2572 3959 5297 6484 8408
1301 2672 4037 5436 6561 8453
1405 2675 4112 5477 6662 8601
1579 2808 4264 5490 6670 8639
1585 3235 4301 5589 6741 8820

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:31/07/22

SWARNALAXMI SERIES Dr No:145
1st Prize Rs.50000/- 169230
2nd Prize Rs.7000/- 93703
3rd Prize Rs.3500/-
14252 25340 36928 47543 58509
69433 69729 71110 82442 93332
4th Prize Rs.200/-
3189 3768 4021 5034 5629 5955 6684
6970 9124 9561
5th Prize Rs.100/-
1763 2856 3951 4425 5118 5324 6013
6188 9409 9431
6th Prize Rs.50/-
0020 1861 3125 4457 5904 7337 8607
0156 2026 3359 4563 5908 7344 8876
0274 2110 3405 4626 6055 7419 8889
0336 2129 3411 4715 6241 7433 9016
0520 2140 3683 4720 6404 7473 9030
0633 2336 3715 4942 6445 7619 9047
0810 2450 3739 4986 6501 7758 9083
0920 2760 3767 5111 6594 7764 9413
1054 2790 3890 5462 6713 7851 9421
1164 2793 3949 5554 6851 8017 9645
1228 2889 4008 5596 6991 8168
1508 2899 4024 5617 7020 8247
1530 2911 4043 5757 7063 8338
1550 2970 4285 5779 7158 8398
1761 3020 4338 5822 7298 8602

DAY - LION SERIES Dr No:4
1st Prize Rs.50000/- 479145
2nd Prize Rs.7000/- 79587
3rd Prize Rs.3500/-
13308 24531 35704 46148 46619
57424 68529 79915 81897 92426
4th Prize Rs.200/-
0144 0976 1503 1636 2331 2469 2642
4344 6561 6733
5th Prize Rs.100/-
1941 4256 4265 4333 5922 6394 6399
7765 8027 9812
6th Prize Rs.50/-
0025 1419 3633 4624 5906 7116 8305
0235 1434 3664 4711 5939 7178 8467
0281 1437 3838 4751 5997 7203 8513
0358 1664 3850 4755 6265 7285 8580
0572 1895 4056 4964 6283 7298 8625
0578 2257 4136 5007 6364 7543 8894
0652 2277 4195 5024 6509 7629 9106
0654 2303 4255 5050 6511 7643 9278
0823 2326 4258 5140 6563 7705 9356
0895 3089 4279 5195 6831 7751 9542
0936 3213 4296 5477 6901 7931
0966 3271 4345 5580 6907 8046
0993 3381 4367 5610 6949 8066
1194 3457 4495 5791 7031 8069
1346 3501 4588 5843 7093 8169

01-08Pg3exHMNWJQE:Layout 1 8/1/22 12:11 AM Page 1



# ఆగస్టు15న ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగరేయాలి

**• ఆగస్టు2న ఢిల్లీలో పింగళి వెంకయ్య శతజయంతి ఉత్సవాలు, పోస్టల్‌స్టాంప్ విడుదల • ఢిల్లీలో తిరంగా యాత్ర, 9 నుంచి 13వరకు ప్రభాతబేరీలు • అమరగాయకుడు ఘంటసాల శతాబ్ది ఉత్సవాలు కేంద్రం నిర్వహిస్తోంది: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**విజయవాడ,జూలై31,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయుల సంఘటిత,జాతీయ స్ఫూర్తికి చిహ్నంగా ఆగస్టు15న ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగరవేయాలని కేంద్ర సాంస్కృతిక ,పర్యాట అభివృద్ధిశాఖా మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపును ఇచ్చారు. 75వ భారత స్వాతంత్ర్య దినో త్సవాల సందర్భంగా ఆజాది కా అమృత్ మహో త్సవాల్లో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.భారతీయుల్లో బలీ యంగా ఉన్న జాతీయ స్ఫూర్తిని ఈ కార్యక్రమం సందర్భంగా విశ్వవ్యాప్తం చేయాలన్నారు.

విజయవాడతో పాటుగా, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం కృష్ణాజిల్లా భట్లపెన మర్రు తదితర ప్రాంతాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య శతజయంతి సందర్భంగా ఆగస్టు2న ఢిల్లీ వేదికగా పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన స్మారకార్థం పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరిస్తామన్నారు. పింగళి రూపొందించిన జాతీయ జెండా ప్రదర్శన, ఆయన కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ బేటీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిధిగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఆగస్టు2న ఢిల్లీలో తిరంగా యాత్ర, 9 నుంచి 13వరకు ప్రభాతబేరీల పేరిట ప్రతి పల్లె.పట్టణం, నగరాల్లో ప్రదర్శనలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలను కోరామన్నారు.

దేశ విభజన సందర్భంగా ఆగస్టు14వ తేదిన పెద్ద ఎత్తున మారణ హోమం జరిగిందన్నారు. ఆ రోజు ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు కొవ్వోత్తుల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. జెండా రూపశిల్పి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలనే డిమాండ్ ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ప్రతిపాదన వచ్చి నట్లు తనకు అవగాహనలేదన్నారు.ఈ అంశాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

తెలుగువారు గర్వించతగిన అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్యసంగ్రామంలో జాతీయ స్ఫూర్తిని కలిగించేందుకు ఆయన పాడిన పాటలు మరువలేని వన్నారు. స్వయంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుశిక్షను అనుభవించిన ఘనత ఆయన దన్నారు. త్వరలో ఆ నేపథ్య గాయకుడు ఘంట సాల శతాబ్ది ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వమే నిర్వహించనుందన్నారు. దేశ సమగ్రత,సమైక్యత కోసం ప్రజలంతా సమిష్టిగా శ్రమించాలన్నారు.



## భక్తులతో స్నేహాపూర్వకభావం

### టిటిడి సేవలపై కొనియాడిన మహారాష్ట్ర ఎంపి సంజయ్‌జాదవ్

**తిరుమల,జులై 31 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులతో ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం స్నేహ పూర్వక వాతావరణంలో సేవలందిస్తోందని మహా రాష్ట్ర పర్బని ఎంపి సంజయ్‌జాదవ్ పేర్కొన్నారు. ప్రపంచంలోని హిందువుల దర్శనీయ స్థలంగా తిరుమల వర్ధిల్లుతోందన్నారు. ఆదివారం తిరుమల లోని నాదనీరాజనం వేదికపై టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి ఛత్రపతి శివాజీ ప్రతిమను బహుకరించారు. ఇటీవలకాలంలో తిరుమలకు మహారాష్ట్ర భక్తులు వస్తుంటే ఛత్రపతి శివాజీప్రతిమ వాహనాన్ని అడ్డుకున్నారనే ఆరోపణలపై మహారాష్ట్ర ఎంపి జాదవ్ తిరుమలకు వచ్చారు. ఇక్కడ మీడియాప్రతినిధులతో మాట్లాడుతూ ఎవరైనా యాత్రికులు, భక్తులు తమతమ వాహనాలపై పార్టీ జెండాలు,రాజకీయనేతల ఫోటోలతో వస్తే వాహనాలకు ఉన్నవాటిని తొలగించడం సబబేఅని, అయితే అలిపిరి వద్ద భద్రత సిబ్బంది ఛత్రపతిశివాజీ ప్రతిమను తొలగించలేదన్నారు. యాత్రికులు సంతోషంగా తిరమలను సందర్శించాలని, శ్రీవారి సేవలో తరించాలని ఎంపి జాదవ్ కోరారు. మహారాష్ట్రకు చెందిన రమాకాంత్‌జీవ్యాస్‌మహరాజ్ మాట్లాడుతూ తిరుమలలో మూడురోజులు బసచేశామని, ఇక్కడ ఎలాంటి అసమానతలు లేవని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులను సమానంగా చూస్తున్నట్లు వివరించారు. హిందూ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మనమందరం చేతులు కలపాలని కోరారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి మహారాష్ట్ర భక్తుడు చేసిన తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న టిటిడి పాలకమండలి సభ్యులు మిలింద్ నర్వేకర్ ఇఓ ఏవి ధర్మారెడ్డికి ఛత్రపతి శివాజీ ప్రతిమను బహుకరించారు.



## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జులై 31 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న అనేక ట్రస్టలలో ఎస్వీబిసి ట్రస్ట్ ప్రధానం, సాక్షాత్తు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా జరిపించే నిత్యకైంకర్యాలు, నిత్య సేవలు, దేశంలోని ఇతర ఆలయాల్లో చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న ఎస్వీబిసి మరింత ప్రతిష్టాత్మకంగా నడిపేందుకు దాతలు విరాళాలందిస్తున్నారు. ఆదివారం ఉదయం మహారాష్ట్ర ఔరంగాబాద్‌కు చెందిన సురేష్‌అజ్మీర్, సాగర్ అజ్మీర్ కలసి 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కును అందజేశారు. ఆదివారం ఉదయం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి ఈ విరాళాలను తిరుమలలోని నాదనీరాజనం వేదికపై మహారాష్ట్ర ఎంపి సంజయ్‌జాదవ్, రమాకాంత్‌జీవ్యాస్ మహారాజ్ సమక్షంలో అందించారు. ఈకార్యక్ర మంలో టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్ పాల్గొన్నారు.

## అరుదైన రికార్డును సొంతం చేసుకున్న విజయవాడ ఛాయాగ్రాహకులు



వన్ క్లిక్ ఆన్ సేమ్ టైం కార్యక్రమంలో మంత్రి రోజా

**విజయవాడ,జులై31,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరం కేంద్రంగా ఛాయాగ్రహకులు అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. వందల సంఖ్యలో "వన్ క్లిక్ ఆన్ సేమ్ టైం" పేరిట ఫోటోగ్రాఫర్లు జాతీయ జెండా చేత పట్టిన రాష్ట్ర సాంస్కృతికశాఖా మంత్రి ఆర్కే రోజా సెల్వమణిని ఏక కాలంలో తమ కెమెరాల్లో బంధించారు. ఇండియాస్ యూనిక్ బుక్ ఆఫ్ రికార్డ్సు ఇంటర్నేషనల్ రికార్డును నమోదు చేసారు.ఈ ఘటాన్ని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కోసం కుడా పంపించారు.విజయవాడ ప్రొపెషనల్ ఫోటో గ్రాఫర్స్,ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నివాల్‌లో మంత్రి రోజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే ఒక్కఫోటో తన జీవితంలో అనుహ్య మార్పు తీసుకుని వచ్చిందన్నారు. ఓ ఫోటోగ్రాఫర్ తీసిన ఫోటోవల్లే తనకు సినిమాల్లో అవకాశం లభించిందన్నారు. ఫోటో గ్రాఫరులు సామాజిక వ్యవస్థలో అనేకమార్పులకు దోహదంచేస్తారన్నారు. ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం వంటి సమస్యలను వారు కళ్లకు కట్టినట్లుగా తమ కెమెరాల్లో బందించి,ప్రపంచం దృష్టికి తీసుకుని వస్తారన్నారు.ఫోటో జర్నలిస్టులు విపత్కర పరిస్థితుల్లో చూపించే తెగువ మరువలేనిదన్నారు. యుద్దాల్లో భయానక పరిస్దితులను ప్రపంచానికి తెలియచేసేది వారేనన్నారు.వారి సంక్షేమం కోసం సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ఆయా సంఘాల నాయకులు రమేష్ మాదల,మెట్ట నాగరాజు, కృష్ణప్రసాద్, మెహన్‌రాజ్,చిలంకుర్తి శేషు,గెల్లారాజు,కె.కృష్ణలుఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇప్పుడు ఎన్నికలొచ్చినా వైఎస్సార్సీ భారీ విజయం

### జగన్ వైపే జనం మొగ్గు, వెల్లడించిన జాతీయ సర్వే

**పోలవరం టూర్లంటూ కోట్ల ధనం దుర్వినియోగం చేసిన చంద్రబాబు**

**ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**

**విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త :** ఇండియా టీవీ దేశ్‌కి ఆవాజ్ పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సా ర్‌సీపీకి 19 లోక్‌సభ స్థానాలను, 133 అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని ప్రకటించిందని వైఎస్సా ర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. రానున్న 20 నెలల్లో వైఎస్సా ర్‌సీపీ చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం ప్రచారంతో 150కి పైగా అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని ఆయన అన్నారు. ఆదివారం ఆయన పలు అంశాలపై ట్వీట్టర్ వేదికగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు మరో ఛాన్సిస్తే పోలవరం పూర్తి చేస్తానని ప్రకటించడం విడ్డూరంగా వుందని, 14 ఏళ్లు సీఎంగా ఉండి పోలవరం గట్లపై గడ్డి కూడా పీకలేకపోయాడని ఆయన మండిపడ్డారు. అధికారంలో వుండగా ప్రతి సోమవారం పోలవరం టూర్లు వేసి కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**టిడిపి విమర్శలు హాస్యాస్పదం**



అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో 95శాతం హామీలు నెరవేర్చిన వైఎసార్సి పైనా... అసలు మేనిఫెస్టోను అమలుచేయకుండా, పార్టీ వెబ్‌సైట్ నుంచి తొలగించిన తెలుగుదేశం పార్టీ విమర్శలు చేయడం హాస్యాస్పందమని వైఎస్సా ర్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. కృష్ణానది ముంపు నుంచి రక్షణకు జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తలపెట్టిన రిటైనింగ్‌వాల్ నిర్మాణం పూర్తయిందని వైఎస్సా ర్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనుకున్న దానికంటే ఆరు నెలలముందే రిటైనింగ్‌వాల్ నిర్మాణాన్నిపూర్తిచేసి తమదిమాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వంఅని మరోసారి సిఎం జగన్ నిరూపించారని చెప్పారు.

## పవిత్రోత్సవాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో

### నేడు విడుదల చేయనున్న టిటిడి

**తిరుమల, జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** కరోనా తగ్గముఖం పట్టిన తరువాత ఏడుకొండల స్వామి ఆలయంలో ఎంతో పవిత్రంగా, భక్తితో గృహస్థ భక్తుల మధ్య నిర్వహించనున్న పవిత్రోత్సవాలకు సంబంధించి టిక్కెట్లను ఆన్‌లైన్‌లో నేటి ఉదయం (సోమవారం) 10గంటలకు టిటిడి విడుదల చేస్తోంది. ఆగస్టు 8నుంచి 10వతేదీ వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు ఆగమోక్తంగా ఆలయంలో జరిపించనున్నారు.

ఆలయంలోపల సంపంగి ప్రాకారంలోని కల్యాణ మండపంలో మూడురోజులు పవిత్రోత్సవాలు జరుగుతాయి. మూడురోజులకు సంబంధించి 600 టిక్కెట్లు విడుదల చేస్తోంది, 2,500 రూపాయలు చెల్లించి భక్తులు టిక్కెట్ బుక్ చేసుకోవాలి. టిక్కెట్లు పొందిన భక్తులు పవిత్రోత్సవాలు జరిగే మూడు రోజులు స్నపనతిరు మంజనంలో, చివరిరోజు పూర్ణాహుతిలో పాల్గొనవచ్చు. పవిత్రోత్సవాల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, ఉదయం 7గంటలకు వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ వద్దకు చేరుకోవాలి. టిక్కెట్‌తోబాటు ఒరిజనల్



ఫోటోగుర్తింపు కార్డు తీసుకురావాలి. భక్తులు పవిత్రోత్సవాల టిక్కెట్లకు ఆన్‌లైన్‌లో "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుపతిబాలాజి. ఎపి. జివోవి.ఇన్" వెబ్‌సైట్‌ను సందర్శించాలి. కాగా ఆగస్టు 8వతేదీ నుంచి 10వరకు మూడురోజులు జరిగే పవిత్రోత్సవాల్లో ఆర్జితసేవలైన ఆగస్టు 9న అష్టదళపాదపద్మారాధన, ఇక 8నుంచి 10వతేదీ వరకు మూడురోజులు వరుసగా స్వామివారికి జరిగే కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేశారు.

## మంచికథ దొరికితే బింబిసారుడు-2లో ఎన్టీఆర్!

### తిరుమలలో నటుడు కళ్యాణ్‌రామ్



**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** మంచికథ దొరికితే సోదురుడు జూనియర్ ఎన్టీఆర్‌తో కలసి నటించే అవకాశం వుందని, అంతేగాక బింబిసార-2లో ఎన్టీఆర్ నటిస్తారని సినీనటుడు కల్యాణ్‌రామ్ తెలిపారు. తాను నటుడుగా నటించిన సోషియో ఫాంటసీ చిత్రం "బింబిసార"ఈనెల 5న విడుదల అవుతోందని అన్నారు. ఈ చిత్రం థియేటర్లలో చూడవలసిందనేనని, చిన్నప్పుడు చందమామ కథలు వింటూ, చదువుతూ పెరిగానని అన్నారు. ఇలాంటి నేపధ్యంలో వచ్చిన సినిమాలు చూసి ఆనందించేవాడినని, సోషియా ఫాంటసీ చిత్రాల్లో నటించే అవకాశం నాకూ వస్తే బాగుంటుందనుకునేవాడిననిఅన్నారు. అలా నాకలను నిజం చేసుకునేలా దర్శకుడు వశిష్టకు కృతజ్ఞతలు తెలిపాడు కల్యాణ్‌రామ్. కేథరిన్, సంయుక్త మేనన్ కథానాయికలుగా చిత్రం ఆగస్టు 5న విడుదలవుతోందన్నారు.

సోషియాఫాంటసీ చిత్రం కావడంతో ప్రేక్షకులు కూడా ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కల్యాణరామ్ అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఆలయంలో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. చిత్రం విడుదలకు ముందు శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా వుందన్నారు.

## భారత్‌లో పెరుగుతున్న వైరస్ ఉధృతి

### 24 గంటల్లో 19,673 మందికి వైరస్, 45 మందిమృతి



**న్యూఢిల్లీ,జులై 31:** ప్రపంచదేశాలకు ధీటుగా భారత్‌లోనూ కరోనా కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 19,673 మందికి వైరస్‌సోకి 45 మంది మృతిచెందారు. క్రియాశీలకేసులు కూడా 292 తగ్గాయి. మొత్తం క్రియాశీలకేసులు 1,43,676కి చేరాయి. గత 24 గంటల్లో 19,336 మందివైరస్‌నుంచి కోలుకున్నారు. మొత్తం రికవరీలు 4,33,49,778కి చేరుకున్నాయి. అలాగే కొత్తగా సంభవించిన 45 మరణాలతో కలిపి 5,26,357కిమరణాలుపెరిగాయి. ఇక మహారాష్ట్రలో 2087 మందికిసోకి నలుగురుచనిపోయారు. కేరళలో 1595 మందికిసోకి 8 మంది చనిపోయారు. కర్ణాటకలో 1886 మందికిసోకి ఒకరుచనిపోగా తమిళనాడులో 1548మందికిసోకింది. ఆంధ్రప్రదేశ్‌లో 341, ఉత్తరప్రదేశ్‌లో 630,పశ్చిమబెంగాల్‌లో 1113, ఢిల్లీలో 1333, ఒడిశాలో 981, రాజస్థాన్‌లో 309, గుజరాత్‌లో 1012, ఛత్తీస్‌ఘర్‌లో 658,మధ్యప్రదేశ్‌లో 228, హర్యానాలో 687, బీహార్‌లో 266,తెలంగాణలో 851, పంజాబ్‌లో 437, అస్సాంలో 520,జమ్ముకాశ్మీర్‌లో 703, ఉత్తరాఖండ్‌లో 288, జార్ఖండ్‌లో 199, హిమాచల్‌ప్రదేశ్‌లో 873, గోవాలో 125, మిజోరమ్‌లో 136,పుదుచ్చేరిలో 143, త్రిపురలో 214, చండీఘర్‌లో 157, మేఘాలయలో 101, సిక్కింలో 113 మందికి కొత్తగా కరోనాసోకినట్లు తేలింది. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.33శాతం కాగా జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.48 శాతంగా ఉంది. అలాగే మొత్తంబాధితుల్లో మరణాలరేటు 1.20శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక రోజువారి పాజిటివిటీరేటు 4.96శాతం కాగా వారం ప్రాతిపదికనచూస్తే 4.88శాతంగా ఉంది. ఇక ఇప్పటివరకూ దేశంలో మొత్తం 203 కోట్ల కరోనాటీకాడోసులు వేసినట్లు వెల్లడి అయింది.



## పోలవరం ప్రాజెక్టులో కేంద్ర బృందం పర్యటన

**పోలవరం, జులై 31, ప్రభాతవార్త:** కేంద్ర సిడబ్ల్యూసీ బృందం ఆదివారం పోలవరం ప్రాజెక్టుని పరిశీలించింది. వరదలు వచ్చి వెళ్లిన నేపథ్యంలో కేంద్ర బృందం పరిశీలనకు రావడం విశేషత సంతరించుకుంది. గత నెల రోజులుగా వచ్చిన వరదలకు దిగువ కాపర్ డ్యాం,ఎగువ కాపర్ డ్యాంలకు గాని ఎలాంటి నష్టమైన జరిగిందా,స్పిల్ వే ద్వారా వరద జలాల విడుదల సక్రమంగా జరిగిందా లేదా అనేవిషయాలపై కేద్ర బృందం పరిశీలనకు వచ్చినట్లు భావిస్తున్నారు.కేంద్ర సిడబ్ల్యూసీ ఉత్తర దక్షణ, పశ్చిమ స్ట్రక్చర్ డిజైనింగ్, ఎంబాంక్మెంట్ వింగ్ డైరెక్టర్ ఖయ్యూం మహమ్మద్ నేతృత్వంలో ఈ పరిశీలన కార్యక్రమం జరిగింది. అదే శాఖకు చెందిన డైరెక్టర్ దీపక్ చంద్రబట్ డిప్యూటి డైరెక్టర్ గౌరవ్ తివారిలతో కూడిన ముగ్గురు సభ్యులు పోలవరం ప్రాజెక్టు ఎగువ దిగువ కాపర్ డ్యాం ,గైడ్ బండ్ పనులను గ్యాప్ వన్ 1,2,3ప్రాంతాలను స్పిల్ వేను పరిశీలించారు. గ్యాప్ 2 ప్రాంతంలో వివరాలను ఎస్ ఈ నరసింహామూర్తిని అడిగి తెలుసుకున్నారు.ఈఈ ఆదిరెడ్డి సిబ్బంది ఉన్నారు.



సోలార్‌ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి కారుమూరి

## జెడ్పీ హైస్కూలుకు సోలార్ ప్లాంట్ వితరణ

**తణుకు (నరసాపురం), జులై 31, ప్రభాతవార్త :** చదువుకున్న బడికి అభివృద్ధి ఒడికి చేర్చిన చదువుల కొలువుకు ఏదైనా మేలుచేయాలనే తలంపుతో తణుకు జిల్లా పరిషత్ హైస్కూలుకు సోలార్ ప్లాంట్‌ను మంజూరుచేసారు. పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ డి. గోపాలాచారి డాక్టర్ అరుణాచారి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సురేష్ నలుగురు కలసి సొంత నిధులతో పాఠశాలకు సోలార్ ప్లాంట్‌ను వితరణగా ఇచ్చారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి కారుమూరి నాగేశ్వర రావు ముఖ్య అతిధిగా విచ్చేసి దాతలను అభినందించారు. జన్మభూమిని భవితనిచ్చిన బడిని మరిచి పోకుండా వీరుచూపిన దాతృత్వం పదిమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సోలార్ ప్లాంట్ ద్వారా పాఠశాలకు విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని మరిన్ని మౌలిక వసతులు పెంచుకోవడానికి అవకాశం వుంటుందన్నారు. ఈ సందర్భంగా దాతలను ఆయన సత్కరించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతి విద్యార్థికి చదువునే ఆస్థిగా ఇచ్చే లక్ష్యంతో ఒకటో తరగతి నుండి పి.జి వరకు కూడా వివిధ సంక్షేమ పధకాల ద్వారా వారికి నిధులను మంజూరు చేయడమే కాకుండా నాడునేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్చి రాష్ట్ర చరిత్రలో విద్యారంగానికి ఓ నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించారన్నారు. ఈ సందర్భంగా విద్యకు సంబంధించిన పథకాలను ఆయన పునరుద్ఘాటించారు. జెడ్పీటిసిసభ్యురాలు అన్నపూర్ణాదేవి, ఎంపిపి రుద్రరాజు ధనరాజు తదితరులు పాల్గొన్నారు. మంత్రిని స్కౌట్స్ విద్యార్థులు స్కౌట్‌బ్యాండ్‌తో ఘనంగా స్వాగతించారు.

## తెలంగాణలో కొత్తగా 705 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై31:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 705 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,19,846పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 32,834మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,04,299మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,10,192మంది కోలుకోగా (98.82శాతం)ఆదివారం 531మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5543కు చేరింది.ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 355 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో10,భద్రాద్రి కొత్తగూడెంలో0,జగిత్యాలలో12,జనగామ్‌లో0,జయశంకర్ భూపాలపల్లిలో0, జోగులాంబ గద్వాలలో0, కామారెడ్డిలో2, కరీంనగర్‌లో42, ఖమ్మంలో21,కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో3, మహబూబ్‌నగర్‌లో16, పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

1-8Pg4 :Layout 1 8/1/22 12:08 AM Page 1



వార్త


*గతం చూసి గర్వించడం తప్పు, ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.*

*-కుందుర్తి*

# సుస్థిర ప్రభుత్వంకోసం సవాళ్లతో సవారీ

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గడచిన 70ఏళ్లలో ఎన్నడూలేని సంక్షోభం ఎదుర్కొంటున్న శ్రీలంక ఆ పరిస్థితుల నుంచి బైటపడేందుకు సతమతమవుతున్నది. అంతర్జాతీయంగా ఆర్థిక సహకారం అందకపోవడం, ప్రపంచ బ్యాంకు,ఐఎంఎఫ్‌ల వంటి సంస్థల బెయిలౌట్ ప్యాకేజిపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు దేశంలోని ఆర్థిక అస్థిరతను మరింత పెంచుతున్నాయి. దిగుమతులపైనే ఆధారపడిన దేశం కావడంతో చెల్లింపులకు విదేశీ కరెన్సీ ఖజానా పూర్తిగా అడుగంటిపోవడం వల్లనే ఇపుడు నిత్యావసరాల కోసం సైతం ద్వీపకల్ప దేశంలో కొట్టుకునే సంఘటనలు తలెత్తుతున్నాయి. రెండునెలలుగా సుదీర్ఘ నిరసనల మధ్య ఎట్టకేలకు కొత్త అధ్యక్షుడుగా మాజీ ప్రధాని సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి రణిల్ విక్రమ్ సింఘేను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఇపుడు దేశంలో అస్థిరతను రూపుమాపి అన్ని వర్గాలకు సంబంధించిన ప్రభుత్వం కొనసాగించడమే శ్రీలంక అధ్యక్షుడి గురుతర బాధ్యతగా ఉంది. ఆదిశగా ఆయన చర్యలు చేపట్టినా నిరసనలు మాత్రం ఎక్కడా తగ్గడంలేదు. అన్నిపార్టీలతో కలిపిన జాతీయ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే పరిస్థితులు కొంత సద్దుమణగడంతోపాటు రాజకీయాలు తగ్గి దేశ ఆర్థిక సుస్థిరతను చక్కదిద్దేందుకు ఆస్కారం కలుగుతుందన్నది ఆయన భావన. ఇందులోభాగంగానే అన్ని విపక్ష పార్టీలతోనూ ఆయన సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్నారు. తాత్కాలిక కేబినెట్‌లో వివిధ పార్టీలకు చెందిన సభ్యులతో మొత్తం 30మందివరకూ ఏర్పాటు చేయాల్సి ఉంది. దివాలా పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే ముందుసుస్థిర ప్రభుత్వం ఏర్పాటయిందన్న సంకేతాలు అంతర్జాతీయ సమాజానికి వెళ్లాలి. ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘే ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. వారం రోజుల్లోపు చర్చలన్నింటినీ పూర్తిచేసి అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్న ఏకైక లక్ష్యంతో విక్రమ్‌సింఘే ఉన్నారు. ఆయన లక్ష్యానికి ఇప్పటికీ కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయి. శ్రీలంక పార్లమెంటులో మెజార్టీ సభ్యులు ఇపుడు రాజపక్స పార్టీకి సంబంధించినవారే. అయినప్పటికీ విక్రమ్‌సింఘే వెనకడుగు వేయకుండా రాజ్యాంగసంస్కరణలతోపాటు కొత్త ప్రభుత్వం ఏర్పాటుదిశగా వెళుతున్నారు. గత అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనకు చెందిన శ్రీలంక ఫ్రీడమ్‌పార్టీతోను, ప్రధాన విపక్షం సమాగి జన బలవేగయ(ఎస్‌జెబి)తోను జరిపిన చర్చలు కొంతవరకూ ఫలించాయి. అయితే ప్రభుత్వంలో చేరేందుకు ఎస్‌జెబి సంసిద్ధంగా లేదు. అయితే ఆపార్టీకి చెందిన కొందరు ఎంపిలు మాత్రం దేశ శ్రేయస్సు కోసం సిద్ధాంతాలు వేరయినా ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతివ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఇక మరోపార్టీ నేషనల్‌ఫ్రీడమ్‌ఫ్రంట్ పూర్తిగా రణిల్‌కు మద్దతిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం హైతీలో నెలకొంటున్న అరాచక తరహా సమస్యలనుంచి బైటపడాలంటే అఖిలపక్ష జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకావాల్సిందేనని ఎన్‌ఎఫ్‌ఎఫ్ పార్టీ చెపుతోంది. వాస్తవానికి అధ్యక్ష ఎన్నికల్లో ఎన్‌ఎఫ్‌ఎఫ్ దుల్లా అలహాప్పెరుమకు మద్దతిచ్చినా అధ్యక్షుడుగా రణిల్ ఎన్నిక కావడంతో దేశ ఆర్థిక సర్వతోముఖాభివృద్ధికోసం జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతివ్వక తప్పదన్న భావనతోనే ఉంది. ముందు దేశప్రజల్లో ప్రజాసామ్యంపై విశ్వాసాన్ని పెంపొందించాల్సి ఉంది. ఇందుకు ఇపుడున్న సామాజిక రాజకీయ పరిస్థితులను చక్కదిద్ది అన్ని పార్టీలను ఏకతాటిపైకితెచ్చి అన్ని పార్టీల ప్రతినిధులతోకూడిన ప్రభుత్వం ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతోఉంది. ఇప్పటికీ శ్రీలంక పోదుజనపెరుమన ఎస్‌ఎల్‌పిపి పార్టీకి సంఖ్యాపరంగా మెజార్టీ ఉన్నా కొత్త ప్రభుత్వం ఏర్పాటులో ఆపార్టీకి సైతం ప్రాతినిధ్యం ఉంటుంది. అయితే ఎంపిల నిష్పత్తి ఆధారంగా ప్రభుత్వం ఏర్పాటవుతుందా లేక కేబినెట్ కూర్పు, జాతీయ ప్రభుత్వంలో పార్టీల ప్రాతినిధ్యంపై ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది.ఆదిశగానే ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘేముందుకువెళుతున్నారు. మొత్తం 30 మందితో కూడిన కేబినెట్ ఏర్పాటు కావాలంటే ముందు అన్ని పార్టీల సంసిద్ధత ముఖ్యం అవుతున్నందున ఆ దిశగా సఫలీకృతులు కావడానికి రణిల్ సవాళ్లతో ఎదురీదక తప్పడంలేదని స్పష్టం అవుతోంది. 50 బిలియన్ డాలర్ల విదేశీ రుణచెల్లింపులు పూర్తికావాలంటే మరో రెండు దశాబ్దాలైనా పడుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడాలన్నా కనీసం రెండు ప్రభుత్వాల కాలం పడుతుందన్నది నిర్వివాదాంశం. ఈలోపు అంతర్జాతీయ సంస్థలనుంచి బెయిలౌట్ ప్యాకేజి అందుకోవాలన్నా ముందు దేశంలో అన్నిపార్టీలతో కలిపిన సుస్థిర ప్రభుత్వం ఏర్పాటైందన్న భావన అగ్రరాజ్యాలకు ఏర్పడాలి.అలాగే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకుసైతం ఏర్పడాలి. ఇపుడు రణిల్ విక్రమ్ సింఘే అన్నిపార్టీల ప్రతినిధులతో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే ఆసంకేతాలు ఖచ్చితంగా వెళతాయని చెప్పవచ్చు. ఈ లక్ష్యసాధనలో ఎంత సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్ననేతఅయినా రణిల్ విక్రమ్‌సింఘే సవాళ్లతో ఎదురీదుతున్నారు.సుస్థిర అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పడితే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకునే సత్తా విక్రమ్‌సింఘే భవిష్యత్తులో చూపించగలరనే నమ్మకం ఆదేశ ప్రజల్లో ముందు ఏర్పడాలి. అన్నిపార్టీల నాయకుల నుంచి ఏకాభిప్రాయం సాధించాలి. ఆర్థికసుస్థిరత ఏకైక అజెండాగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతోఉంది. దేశ ప్రజలకు నిత్యావసరాలైన ఇంధనం ఇతర అన్ని వనరులను అందుబాటులోకి తీసుకురావాలి. అంతర్జాతీయ సంస్థల నుంచి బెయిలౌట్ ప్యాకేజిలు సాధించుకోగలిగిననాడే శ్రీలంక ఆర్థిక పరిస్థితులు చక్కబడగలవని నిస్సందేహంగా చెప్పగలం.

> నిన్నటి తప్పుల గురించి కానీ, రేపు రాబోయే కష్టం గురించి కానీ దిగులుపడడమే అతి గొప్ప కాలహరణ.



మహాత్మాగాంధీ

> నువ్వీకార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వాల్టర్ బగెహట్

## ప్రజావాక్కు



### ఎవరిని నిందించాలి!

రాష్ట్ర విభజనతో ఎంతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయడానికి కేంద్ర మంత్రిగా వెంకయ్యనాయుడు గారు ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం వారు రాష్ట్రంలో అమలు జరుగుతున్న అనేక కేంద్ర ప్రాజెక్టుల వేగవంతానికి ఆయా శాఖల మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే కేంద్ర నిధులతో అమలు అయ్యే ప్రాజెక్టులకు రాష్ట్రం తన వాటా సొమ్ము చెల్లించకపోవడంతో పలు ప్రాజెక్టులు పురుడు పోసుకోవడం లేదు. భూసేకరణ,డిపిఆర్ నివేదికలు అందచేయకపోవడం కూడా కారణాలుగా చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రరాజధాని అమరావతిలో నెలకొల్పవలసిన అనేక కేంద్ర సంస్థ కార్యాలయాలకు భూకేటాయింపులు జరిగినా మూడు సంవత్సరాలుగా ఎటువంటి నిర్మాణాలు జరగడం లేదు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు వీటిపై కూడా దృష్టిసారించి పనులు మొదలయ్యేలా చొరవ తీసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బిజెపి ఆత్మవిమర్శ చేసుకోవాలి!

బిజెపి ఆలోచన అభివృద్ధి మాత్రమే అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజుగారు అంటున్నా, వారు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరించారు.బిజెపిపై అమరావతి రైతుల ఆగ్రహానికి ఇదే కారణం. మూడు రాజధానుల ప్రతిపాదన అసంబద్ధ, ఆచరణ సాధ్యంకానిది. ఆపైన ప్రజల మీద మోయలేని భారం పడుతుంది. ఈ విషయం తెలిసి రాష్ట్రాన్ని విడగొట్టిన కేంద్ర పెద్దలు తమకు బాధ్యత లేనట్లు వ్యవహరించారు. అలాగే ప్రత్యేక హోదాతో సహా అనేక విభజన హామీల అమలు విషయంలో బిజెపి సవతి తల్లిపాత్ర పోషించిందనే చెప్పాలి. కల్లబొల్లి మాటలతో ప్రజలను ఎల్లకాలం మభ్యపెట్టలేమని అన్ని రాజకీయ పార్టీల నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రోడ్లను బాగు చేయాలి

ఇటీవల కురిసిన భారీవర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గుంతల మయంగా మారిన ఈ రోడ్లలోప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. అదేవిధంగా నిత్యం విధులకు హాజరయ్యే ఉద్యోగులు, వ్యాపారస్తుల పరిస్థితి దారుణంగా ఉంది. గుంతల మయంగా మారినరోడ్లలో ప్రయాణించడంవల్ల వాహనాలుతీవ్రంగా దెబ్బతినడంతోపాటు, వాహనదారులు ప్రమాదాలకు గురికా వాల్సి వస్తుంది.రోడ్లనుబాగుచేసి వాహనదారులకు మేలు చేయాలి.

-తోట యోగేంధర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ఆయూష్ విధానంలో మార్పు అవసరం

ప్రపంచంలోకెల్లా అతిప్రాచీనమైన, అతిప్రభావంతమైన వైద్యంగా మన ఆయుర్వేదం ఖ్యాతికెక్కింది. కేన్సర్ వంటి ప్రాణాంతకవ్యాధులకు కూడా ఆయుర్వేదంలోచికిత్స ఉన్నట్లు అమెరికా, కెనడా వంటిదేశాలు తమ పరిశోధనల ద్వారా అంగీకరించాయి. భారత ప్రభుత్వం అయిదేళ్ల కిందట ఆయుర్వేదం, యునాని, సిద్ధ, హోమియో, నేచురోపతి, యోగా విధానాలను ఆయుష్ పేరిటఒక గొడుకు కిందకు తీసుకువచ్చింది. అయితే ఈవిధానం అనుకున్న లక్ష్యాలను అందుకోవడంలో విఫలమైంది. మండల స్థాయిలో ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయుష్ క్లినిక్ ఉండాలన్న లక్ష్యం 10శాతం కూడా నెరవేరలేదు. హెర్బల్ ఔషధాలకు ప్రత్యేకరాయితీలు,పన్నులలో మినహాయింపు, ఇన్సూరెన్స్ పథకాలలో ఆయుష్‌ను చేర్చడం వంటి ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రజలు ఎదుర్కొనే ప్రాణాంతక వ్యాధులపై ఆధునిక విధానంలో పరిశోధనలు చేపట్టి ఆయుష్ విధానంలో చికిత్స విధానాలను రూపొందించాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### మంచినీళ్ల పేరిట అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్ వాటర్ పేరిట కోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు,పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్ల పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడంలేదు. ఒక్కోవాటర్ క్యాన్‌కి రూ.20 నుండి 30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్ల తాగడం వల్ల కీళ్లనొప్పులు, అనారోగ్యం బారినపడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడంవల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### కాశ్మీర్ భారత్‌లోనిదే!

జమ్మూకాశ్మీర్ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమే. మన పొరుగు దేశం పాకిస్థాన్ మనదేశంలో వేర్పాటు వాద ధోరణులు రెచ్చగొడుతుంది. స్వాతంత్ర్యం రాకముందు భారత ఉపఖండాన్ని పాకిస్థాన్, భారత్‌గావీడదీసి ఇప్పుడు తిరిగి మనదేశాన్ని ముక్కలు చేయాలనుకోవడం పాకిస్థాన్‌కు మంచిది కాదు. కాశ్మీర్ దేశం భారతీయులదే.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యారంగం పట్ల ఎందుకింత నిర్లక్ష్యం?

**కుటీల రాజకీయ లక్ష్యాలతో కూడిన వైఖరిని విడనాడితేనే మనదేశం పురోగమి స్తుందన్న వాస్తవాన్ని అంగీకరించాలి. జ్ఞానవంతమైన మానవ వనరు లను అభివృద్ధిపరచడం ద్వారా మానవాభివృద్ధిలో ముంద డుగు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయడం ద్వారాపేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా 'విజ్ఞాన తెలంగాణ' ఆవిర్భావానికి బీజం వేయాలి.**

**వరగంటి అశోక్**

ఆరు నుండి పద్నాలుగు సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని చెబుతున్నది భారత రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్. విద్యాహక్కు చట్టం 2009 సంవత్సరంలో ఆమోదం పొంది చట్టమైన అనంతరం ఈ ఆర్టికల్‌కి పరిపుష్టి చేకూరి, దేశంలోని బాలలందరికీ విద్య అనేది హక్కుగా పరిణమించింది. అయితే ఆర్టీఐ వచ్చి పుష్కరకాలం గతించినప్పటికీ ఇప్పటికీ బాలలకు సరైన విద్య అందడం లేదన్నది కాదనలేని వాస్తవం. పాలకుల సంకుచిత విధానాల వల్ల, అనాలోచిత నిర్ణయాల వల్ల అందరికీ విద్య అనేది అందని ద్రాక్ష పండులాగే మిగిలిపోతున్నది. ప్రపంచీకరణ ప్రబలంగా విస్తరించిన 21వ శతాబ్దంలో కార్పొరేట్ శక్తులు విజృంభించి విద్యారంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నాయి. విద్యారంగంలో ప్రభుత్వాలు తీసుకునే పాలసీ నిర్ణయాలను సైతం ప్రభావితం చేసే స్థాయికి ఇవి ఎగబాకాయి అనడంలో అతిశయోక్తి లేదు.గతంలో అనగా 1975 సంవత్సరం వరకు విద్యా విధానాల తయారీ, వాటి అమలు రాష్ట్రాల పరిధిలోనే ఉండింది. అయితే 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1976 సంవత్సరంలో విద్యను ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చర్చిస్తూ, నిర్ణయాలు చేస్తూ విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలనే ఉద్దేశంతోనే ఈ మార్పు చేశారు. కానీ తదనంతర కాలంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే వీలు లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వవిధానాల వల్ల రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యారంగ వినాశకర విధానాలను నియంత్రించలేని కేంద్రప్రభుత్వ అసక్తత వల్ల విద్యార్థులకు ఎనలేని నష్టం వాటిల్లుతున్నది. ' ఏ దేశాన్ని అయినా నాశనం చేయాలంటే ఆ దేశంపై అనుబాంబులు లేదా క్షిపణులు ప్రయోగించాల్సిన అవసరం లేదు.ఆ దేశ విద్యారంగాన్ని నాశనం చేస్తే సరిపోతుంది. విద్యార్థులు పరీక్షల్లో మోసం చేయడానికి అనుమతిస్తే సరిపోతుంది. అప్పుడు ఆ దేశం దానంతట అదే నాశనం అవుతుంది. అటువంటి మోసపు విధానాలచే తయారైన వైద్యుల చేతుల్లో రోగులు మరణిస్తారు. ఇంజినీర్ల చేతుల్లో భవనాలు కూలిపోతాయి. మానవత్వం నశిస్తుంది.న్యాయం అంతరించిపోతుంది. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతుంది అని దక్షిణాఫ్రికాలోని ఓ విశ్వవిద్యాలయం ప్రవేశ ద్వారం వద్ద ఇలా రాయబడి ఉంటుంది. ఇది విద్య ఔన్నత్యాన్ని, ప్రాశస్త్యాన్న వివరించడానికి, అవిద్య వలన కలిగే నష్టాలను అవగాహన చేసుకోవడానికి ఉద్దేశించినది. అయితే ఈమాట భారతదేశంలోని వర్తమాన పరిస్థితులకు అద్దం పడుతున్నట్లుగా అనిపిస్తున్నది. ప్రస్తుతం దేశంలో బడుగు,బలహీనవర్గాలను విద్యకు దూరంచేస్తూ విజ్ఞానపు దీపాలను ఆర్పేసి, అజ్ఞానపు చీకట్లను పాదుకొల్పే కుతంత్రాలు ముమ్మరంగా విస్తరిస్తున్నవి. ప్రజలను చైతన్య స్రవంతిలో చేరనీయకుండా భావోద్వేగాల చట్రంలో బందీలను చేస్తూ, భావితరాల పాలిట మరణశాసనాలు లిఖిస్తున్నారు. మానవాభివృద్ధి సూచీలో ముమ్ముందుకు వెళ్లాల్సిన దేశం క్రమంగా వెనుకబడుతూ ప్రపంచ దేశాలే విస్తుపోతున్న విషయాన్ని మరిచిపోలేం. ఆకలికేకల సూచీలో సింగిల్ మార్కుకు దిగిరావాల్సిన దేశం అందుకు భిన్నంగా సెంచరీ మార్కును దాటి కటిక దారిద్ర్యానికి ఉదాహరణగా నిలిచే ఆఫ్రికా దేశాలకు సైతం సవాలు విసురుతున్నది. నిరుద్యోగం, పేదరికం కరాళనృత్యం చేస్తూ కనీవినీ ఎరుగని రీతిలో పైపైకి దూసుకుపోతున్నది.బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులుతగ్గిస్తూ, విద్య తమకు అప్రాధాన్యమైన రంగం అన్నట్లుగా పాలకులు తమ అంతర్యాన్ని తేటతెల్లం చేస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఏమీలేవు. విద్యా



సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు అందాల్సిన పాఠ్య పుస్తకాలు రెండు నెలలు కావస్తున్నాఇంకా 50శాతంకు అటు ఇటుగా మాత్రమే సరఫరా చేయడం ప్రణాళిక లేని అనాలోచిత నిర్ణయంగా భావించవచ్చు.ఏకరూప దుస్తులు సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా అగుపిస్తున్నది. అర్థాకలితో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించాలన్న సమాజపు డిమాండ్‌ను పట్టించుకున్న దాఖలాలు కనబడడం లేదు. మధ్యాహ్న భోజనానికి అతి దారుణంగా అత్యల్ప నిధులు కేటాయిస్తూ అనివార్యంగా నాణ్యత కొరవడేందుకు ఆస్కారం ఇస్తున్నది. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో కూడా అర్థపుష్కర కాలంనాటి పాత రేట్లనే కొనసాగించడం హేయమైన చర్యగా భావించవచ్చు. కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తూ అరకొర వేతనాలతో కాలంవెళ్లదీస్తూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటించిన గౌరవ వేతనం పెంపు హామీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరం. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించడానికి వెనుకాడుతున్న ప్రభుత్వం పేద పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సంగతి మరువనక్కర్లేదు. స్వచ్ఛ కార్మికులకిచ్చే 2500 రూపాయల గౌరవ వేతనం మాత్రమే ప్రభుత్వానికి భారమవుతోందా? ఈ వేతనం గ్రామంలో ఇచ్చే నెలవారీ సామాజిక పెన్షన్లకు దాదాపు సమానంగా ఉన్నప్పటికీ ఇది కూడా చెల్లించడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోవడం సరికాదని పోషకులు కూడా వాపోవడం వారి దయార్ద్ర హృదయానికి, ప్రభుత్వ కఠినత్వానికి తార్కాణంగా చెప్పుకోవచ్చు. ఇక ఉపాధ్యాయుల కొరత పాఠశాలల్లో తీవ్రంగా వేధిస్తున్న సమస్య. ఖాళీల భర్తీకి చొరవ చూపకుండా ప్రస్తుతం పనిచేస్తున్న వారిలో అదనపు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ సమాజంలో నగుబాటుకు అవకాశం ఇస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినందున రాష్ట్రవ్యాప్తంగా సర్దుబాటు చేద్దామనుకున్న ఉపాధ్యాయుల సంఖ్య ఐదువేలకు మించకపోవడం ఈ ప్రక్రియ అసంబద్ధతను వ్యక్తీకరిస్తున్నది. తమ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలకు పంపడాన్ని వ్యతిరేకిస్తున్న తల్లిదండ్రులు స్వయంగా రంగంలోకి దిగి అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. తమ ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలకు పంపితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. సర్దుబాటు పేరుతో ప్రభుత్వం కావాలనే కాలయాపన చేయడం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం, అప్పటివరకు తాత్కాలిక ఉపాధ్యాయులను లేదా విద్యా వలంటీర్లను నియమించకపోవడం అంటే ప్రభుత్వానికి ఈ విద్యారంగం పట్ల ఉన్న నిర్లక్ష్యవైఖరిని బహిర్గతపరుస్తున్నది. ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన ఆంగ్లమాధ్యమం అమలులో మాత్రం ఎన్నో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత, పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం, ఆంగ్ల మాధ్యమ శిక్షణ సరైనరీతిలో సాగకపోవడం వంటి లోపాల వల్ల ఆంగ్ల మాధ్యమం చతికిలబడింది. పాఠశాలలకు ఘనమైన వైభవం తీసుకొచ్చే పథకంగా పేర్కొనబడిన 'మన ఊరు-మనబడి' కార్యక్రమం నిధుల జాప్యంతో వెనుకపట్టు పట్టింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై వెలువడుతున్న ఊహాగానాల నేపథ్యంలో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్లు పునరాలోచనలో పడ్డారు. ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగవలసిన విద్యాశాఖలో నిర్లిప్తత, నిరాసక్తత నెలకొని ఉన్నది. ఒక దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే అత్యంతప్రాధ్యాత నివ్వాల్సిన రంగం విద్యారంగం. అలాంటి విద్యారంగం పట్ల మన పాలకుల నిర్లక్ష్యపు ధోరణి ఇంకా చెప్పాలంటే వివక్షతా పూరితమైన వైఖరి మారాలి. కుటీల రాజకీయ లక్ష్యాలతో కూడిన వైఖరిని విడనాడితేనే మనదేశం పురోగమిస్తుందన్న వాస్తవాన్ని అంగీకరించాలి. జ్ఞానవంతమైన మానవ వనరు లను అభివృద్ధిపరచడం ద్వారా మానవాభివృద్ధిలో ముందడుగు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాలి. బాలలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడం, ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయడం ద్వారా పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వారా 'విజ్ఞాన తెలంగాణ' ఆవిర్భావానికి బీజం వేయాలి. ●

# ఈ సమాజ పయనం ఎటువైపు!

**రావుశ్రీ**


అనాదిగా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ యావత్ ప్రపంచానికి ఆదర్శం. మనం అంతా ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా గర్వంగా చెప్పుకుని, మురిసిపోతూ, ఆ వారసత్వాన్ని కాపాడుటకు నిరంతరం కృషి చేస్తూ ఉంటాం. ప్రస్తుతం కూడా చాలామంది అదే బాటలోనే పయనిస్తున్నారు.అయితే కొందరు ముఖ్యంగా గత దశాబ్ద కాలంగా సామాజిక మాధ్యమాలు, సీరియల్స్, షోలు వివిధ రకాల వినోద కార్యక్రమాలు, అశ్లీల చిత్రాలు, వెబ్‌సైట్స్‌లు ముఖ్యంగా అరచేతిలో వైకుంఠం మాదిరి ఆరు అంగుళాల 'సెల్' దాదాపు భారతదేశంలో సగం జనాభాను అందులో యువతను తన గుప్పిట్లో పెట్టుకొని, జీవితాలను దుర్భరం చేస్తూ, వివాహ వ్యవస్థను సైతం నాశనంచేస్తూ అక్రమ సంబంధాల వైపు విన్యాసాలు చేసేవిధంగా పలు కుటుంబాలను, పిల్లల జీవితాలను సైతం చిందరవందర చేయడం పట్ల ప్రస్తుత భారత సమాజం నివ్వెరపోయేలా చేస్తుంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సంఘటన, గుడివాడ స్వప్న వ్యవహారం తాజా ఉదాహరణలు. వివాహ బంధం పవిత్రతను, కుటుంబ వ్యవస్థ పునాదులను ప్రశ్నిస్తుంది. ముఖ్యంగా విశాఖపట్నంలో జరిగిన సంఘటనను ఛేదించడంలో ప్రభుత్వ యంత్రాంగం సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసి,అనేక శాఖలు పోలీసు, కోస్ట్‌గార్డ్ వంటి వారు చేసిన ప్రయత్నాలు మరువలేనిది. చివరకు ఈమె చేసిన పనిని ఏకోణంలో చూసినా సహేతుకంగా లేదుఅని పలువురు పేర్కొంటున్నారు. ఏవ్యక్తి అయినా తనకు ఇష్టంలేని అంశాలను రాజ్యాంగం కల్పించిన వివిధ పద్ధతుల్లో పోలీసు, న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. వారి స్వార్థం కోసం ఇటువంటి వ్యవస్థలతో ఆటలు ఆడరాదు. ప్రజా సొమ్మును వృధా చేయరాదు.ప్రజలకు సేవలు అందించే యంత్రాంగాలతో ఆటలు ఆడరాదు. మరికొందరు మగవాళ్లు నిత్యపెళ్లికొడుకులు వలే ప్రవర్తిస్తున్నారు. ఒకపక్క అక్రమ సంబంధాలు,మరోపక్క అక్రమార్జనలతో దేశం ఎటుపోతుంది అనే భావన కలుగుతుంది. కేంద్ర దర్యాప్తు, నిఘాసంస్థలు చేస్తున్న తనిఖీల్లో వివిధ బడా పారిశ్రామికవేత్తలు, సంస్థలు, రాజకీయ నాయకులు ముఖ్యంగా వివిధ రాష్ట్రాల మంత్రులు ఢిల్లీ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర ప్రస్తుతం అవినీతి వేలకోట్ల రూపాయల రూపంలో బయటపడుతుంది. ప్రత్యక్షంగా ఆ కట్టలుచూస్తుంటే కళ్లు బైర్లుకమ్ముతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నారా? ఈ పదవులతో కోట్ల రూపాయలు సంపాదించడానికి వస్తున్నారా? ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలే నడుం బిగించాలి. తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ పాదర్శకంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేయడమే అందరి కర్తవ్యం.ముఖ్యంగా ఇటువంటి అవినీతి,అక్రమ సంబంధాలు మత్తు బానిసలు, అక్రమ దందాలు పెరగకుండా చూసుకోవాలి.రాజకీయ పార్టీలు కూడా తమ సభ్యులు మరింత ప్రజాస్వామ్య బద్ధంగా ఉండేటట్లు చూసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు ప్రవర్తన, స్నేహితుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి.పిల్లలను కేవలం చదువుపేరుతో, మార్కులు గ్రేడుల కోసం, బాగా డబ్బుసంపాదించడం, ప్యాకేజీలకోసం తల్లిదండ్రులు తపన పడుతున్నారు తప్పా వారుమంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను విస్మరిస్తున్నట్లు కనపడుతుంది. ప్రతీ ఒక్కరూ పరిశీలన చేసుకోవాలి. నైతిక, సామాజిక, మానవిత విలువలు పెంపొందించాలి. అలాగే ప్రభుత్వ సంస్థలు, తనిఖీ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి. ●

# జనం..జనం..మహావిలయం



సుంకవల్లి సత్తిరాజు

మన పూర్వకాలంలో ఎంత మంది పిల్లలుంటే కుటుంబానికి అంత సంపదగా భావించేవారు. కాని వర్తమానంలో అలాంటి పరిస్థితులు లేవు. కుటుంబంలో ఒక్కరిని పెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు నేర్పించే సరికి కుటుంబ పెద్దలకు ఆయువు హారతి కర్పూరంలా హరించుకుపోతున్నది. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది పిల్లలను కనడం తలకు మించిన భారంగా మారింది.బాధ్యత గల తల్లిదండ్రులంతా ఈ విషయాన్ని అవగతం చేసుకుని సంతానాన్ని పరిమితం చేసుకున్నారు. ఇక బాధ్యత తెలియని వారే నారు పోసిన వాడే నీరు పోస్తాడనే నమ్మకంతో సంతానాన్ని పెంచుకుంటూపోతున్నారు. కొంతమంది పిల్లలనుకని,గాలికి వదిలేసి తమదారి తాము చూసుకుంటున్నారు. పెద్దల ఆలనా పాలనా లేక, వీధి బాలలుగా, బాలకార్మికుల్లా పెరిగి అసాంఘిక శక్తుల చేతుల్లోపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న అభాగ్యజీవుల యధార్థ గాథలను ఒక్కసారి పరిశీలించాలి. సమాజాన్ని మేల్కొలపాలి. బాధ్యతను గుర్తు చేయాలి. జనాభా పెరిగితే కలిగే నష్టాలను వివరించాలి. కుటుంబంలోని జనసంఖ్యను ఆదాయ వనరుగా భావించే నాటికాలం పోయింది. మంది పెరిగితే మజ్జిగ పలచనౌతుందన్న పాతకాలపు సామెత నిజమైనది. 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు చేరుకుంటుందన్న అంచనా ఉంది. ప్రస్తుత ప్రపంచ జనాభా సుమారు 7.96 బిలియన్లకు చేరింది. అదే భూమి, అవే వనరులు పెరిగిన జనాభాకు సరిపెట్టడం సాధ్యమా? యుద్ధాలవలన వివిధ రకాల మహమ్మారుల వలన గతంలో చాలా దేశాల్లో విపరీతమైన జననష్టం జరిగింది. జనసంఖ్య తగ్గడంతో కొన్ని దేశాలు ఆర్థికంగా ప్రగతి సాధించాయి. కొన్ని దేశాలు జనాభా పెరగడంతో ఆర్థికంగా వెనుకబడ్డాయి. 1987వ ఐక్యరాజ్యసమితి జనాభా పెరుగుదల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ జనాభా పెరుగుదలను అరికట్టాలని పిలుపునిచ్చింది. సందర్భానుసారంగా జరిగే జనాభా ఉత్సవాలు కేవలం ప్రవాసనాలుగా మిగిలిపోతున్నాయి. ఇకనైనా ప్రపంచం మేలుకోవాలి. రాబోయే జనాభా పెరుగుదల ప్రళయాన్ని ఆపాలి. నేటిప్రపంచం అన్నిరంగాల్లో ముందంజలో పయనిస్తున్నది. శాస్త్ర, సాంకేతికరంగాల్లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. ఈ మార్పుల పర్యవసానంగా అనేక దేశాలు అభివృద్ధిచెందాయి. అనేక మందికి ఉపాధి లభిస్తున్నది. అయితే అభివృద్ధి అనేది కొద్ది దేశాలకే పరిమితమైనది. వర్ధమాన దేశాలు దశాబ్దాలు గడిచినా ఇంకా అభివృద్ధి చెందిన దేశాలుగా పరివర్తన చెందకపోవడానికి కారణం జనాభా సమస్య. జనాభా సమస్య కారణంగా వివిధ దేశాలలోని మానవ వనరులు పరాయి దేశాల అభివృద్ధికి సోపానాలుగా వినియోగించబడుతున్నాయి. భారత్ వంటి దేశాల్లో ప్రతిభకు కొదవ లేదు. మేధాసంపత్తికి పుట్టినిల్లు మనదేశం. అయితే ఇలాంటి మేధాసంపత్తి పరాయి దేశాల పాలిట వరంలా పరిణమించింది. అరకొర జీతాలతో నెట్టుకురాలేక విదేశాలకు యువత పయనమై ఆయా దేశాల అభివృద్ధికి సహకరించడం ఆశనిపాతం. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు అధిక జనాభాతో సతమతమవుతు



న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు సరిపడా ఆహారం అందించడం, ఇతర సౌకర్యాలను కల్పించడం కష్టతరంగా మారింది. వివిధ దేశాలు అభివృద్ధికి వల విసిరివేయబడినట్టుగా అగుపించడానికి కారణం ఆయా దేశాల్లో పెరిగిన జనాభా సమస్య అని చెప్పవచ్చు.జనసాంద్రతవలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.జనసంఖ్య సమస్యలకు మూలం కావడం, అభివృద్ధి అడుగంటడం చూస్తున్నాం. జనాభా పెరుగుదల అభివృద్ధిపై వ్యతిరేక ప్రభావం చూపిస్తున్నమాట యథార్థం. ఏదైనా ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసించే ఒకేజాతికి చెందిన జీవుల సమూహమే 'జనాభా' అని నిర్వచించవచ్చు. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో నివసించే జనాభా సంఖ్యను జనసాంద్రత అంటారు. ఈ జనసాంద్రతను బట్టే ఆయా దేశాల అభివృద్ధిని అంచనా వేయవచ్చు. ప్రపంచంలో అధిక జనాభాగల దేశాల్లో చైనా,భారత్‌లు మొదటి,రెండవ స్థానాలను ఆక్రమించాయి. అయితే అధిక జనాభా కలిగినప్పటికీ చైనా ఒక అగ్రరాజ్యంగా, అభివృద్ధి చెందిన దేశంగాఏర్పడడానికి కారణం ఆ దేశంలో జనసాంద్రత మనకంటే తక్కువగా ఉండడమే. సరికొత్త గణాంకాల ప్రకారం 140 కోట్లకు చేరుకున్నట్లు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. ఇండియా జనసాంద్రత 427.9 కాగా 145 కోట్లతో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించిన చైనా జనసాంద్రత 154 మాత్రమే. ఈ తారతమ్యమే ఇరుదేశాల జిడిపిలోని వ్యత్యాసానికి మూలకారణం. అమెరికా జనాభా 33కోట్లు దాటింది కాగా జనసాంద్రత కేవలం 34.పాక్ జనాభా 22 కోట్లు,జనసాంద్రత 287. ఈ కారణంగానే ఆర్థిక అసమానతలు ఏర్పడుతున్నాయి.భూభాగం తక్కువ,జనాభా ఎక్కువగా ఉంటే పెరుగుతున్న జనాభాకు చోటెక్కడ? నిలువ నీడెక్కడ? చైనా, ఇండియాల తర్వాత అమెరికా, ఇండోనేషియాలు,పాక్, బ్రెజిల్ దేశాలు అధిక జనాభాను కలిగి ఉన్నాయి. ఉత్తర అమెరికాలో కెనడా, యు.ఎస్, మెక్సికోలు అధిక జనాభాను కలిగి మొత్తంఖండంలో 90శాతం జనాభాను ఈ దేశాలే ఆక్రమించాయి. దక్షిణ అమెరికాలో బ్రెజిల్,కొలంబియా,అర్జెంటీనాలు అధిక జనాభా గల దేశాలు. ఆసియా ఖండం ప్రపంచ జనాభాలోసుమారు 59 శాతం, ఆఫ్రికా 17శాతం, యూరోప్ 9.5 శాతం, ఉత్తర, దక్షిణ అమెరికాలు ప్రపంచ జనాభాలో 10 శాతంపైగా ఆక్రమించాయి. ప్రపంచ జనాభాలో సగభాగం పైగా ఆసియా ఖండం ఆక్రమించింది. 2025 నాటికి ఆసియాలో మరింతగా జనాభా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అతి త్వరలోనే భారత్ జనాభా చైనాను మించి పెరిగే అవకాశాలున్నాయి.ఏదేశమైనా అభివృద్ధి చెందాలంటే దేశ జనాభాకు సరిపడా వనరులుండాలి. విద్య, వైద్య ఆరోగ్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉండాలి. తక్కువ భూభాగం కలిగి ఎక్కువ జనాభాతో బాధపడే దేశాలు అభివృద్ధిని సాధించలేవు. అధిక జనాభాతో బాధపడే దేశాల్లోని ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించడం కష్టం. ఈకారణంగానే చాలా దేశాలు వెనుకబడే ఉంటున్నాయి. విద్య,వైద్య,వసతి సౌకర్యాలు అరకొరగా ఉంటున్నాయి. సరైన విద్యాసదుపాయాలు లేక నైపుణ్యం కొరవడి ఉపాధి అవకాశాలకు దూరంటా ఉంటున్నాయి. ఉన్నత చదువుల కోసం విదేశాలకు పోవడం, ఉన్నత చదువులు చదివి స్వదేశంలో సరైన ఉపాధిలేక విదేశాలకుపోవడంవలన బ్రెయిన్‌డ్రెయిన్ సమస్య ఏర్పడింది. కుటుంబ నియంత్రణ పాటించడం, జనాభాను తగ్గించి పేదరికాన్ని పారద్రోలడం,లింగవివక్షతను రూపుమాపి, సమానత్వాన్ని, మానవత్వాన్ని మెరుగుపరచి మానవ హక్కులను కాపాడాలి.800కోట్లకు చేరువలోనున్న ప్రపంచజనాభాకు అన్నివసతులు కల్పించడం కష్టం. ఇప్పటికే జనాభా పెరుగుదలతో జనావాసాల కోసం అడవులను,పచ్చని భూములను ధ్వంసంచేసి,పర్యావరణాన్ని పాడుచేయడం జరుగుతుంది. దాని ఫలితాలను ప్రజలు చవి చూస్తున్నారు. పెరిగిన జనాభాకు ఆహార ఉత్పత్తులను పెంచడం కోసం రసాయనాలను విరివిగా వినియోగిస్తున్నాం. జనాభా పెరుగుదల అభివృద్ధికి విఘాతం. జనాభా విస్ఫోటనం ఒక విషమ సమస్య. ఈ విషమ సమస్యకు పరిష్కారం కనుగొనాలి. ●

# నేటి నుండి షూటింగ్‌లు బంద్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** సినీ చిత్ర నిర్మాణ వ్యయం, ఓటీటీ తదితర సమస్యలపై ఆగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లు బంద్ జరగనున్నాయి. దీనిపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందువల్ల కొత్తగా మొదలయ్యే సినిమాలే కాకుండా, ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న సినిమాలు కూడా నిలిపోనున్నాయి. ప్రొడ్యూసర్స్ గిల్డ్ షూటింగ్‌ల బంద్ నిర్ణయాన్ని ఇప్పటికే ప్రకటించింది. షూటింగ్‌ల బంద్ నిర్ణయాన్ని ఇప్పటి వరకూ వ్యతిరేకించిన ఫిల్మ్ ఛాంబర్ తాజాగా ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్ తలపెట్టిన షూటింగ్‌ల బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో చిత్ర నిర్మాణ వ్యయం పెరిగిపోవడం, టెక్నీషియన్ల వేతనాల పెంపు, ఓటీటీలో సినిమాల విడుదల సమయం, టికెట్ ధరల తగ్గింపు తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రస్తుతం చిత్రపరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి షూటింగ్‌లను నిలిపివేయాలని ఇటీవలే నిర్మాతల మండలి నిర్ణయించింది. ఇందులో సినిమా షూటింగ్‌ల నిలుపుదల, టికెట్ ధరలపై కూలంకషంగా చర్చించారు. షూటింగ్‌ల బంద్‌పై ఈ సమావేశంలో అందరూ మద్దతు ఇవ్వాలని తీర్మానించారు. ముఖ్యంగా ఓటీటీల్లో సినిమా విడుదలపై వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఓటీటీల వల్ల థియేటర్లకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమైంది.

## ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయానికి ఫిల్మ్ ఛాంబర్ మద్దతు

**అందరం ఒకే తాటిపై ఉన్నాం: ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడు బసిరెడ్డి:** నిర్మాణ వ్యయం, ఓటీటీ తదితర సమస్యల విషయమై ప్రొడ్యూసర్స్ గిల్డ్ తీసుకున్న సినీ చిత్రీకరణల బంద్ నిర్ణయానికి ఫిల్మ్ ఛాంబర్ మద్దతు ఇస్తున్నట్లు ఛాంబర్ నూతన అధ్యక్షులు బసిరెడ్డి తెలిపారు. దీనిపై పెద్ద నిర్మాతలు, చిన్న నిర్మాతలు అనే బేధం లేకుండా అందరం ఒకే తాటిపై ఉన్నామని చెప్పారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి సినిమా షూటింగ్‌లను బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ బంద్ తాత్కాలికమేనని, చిత్ర పరిశ్రమలోని అందరూ ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత షూటింగ్‌లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందరితో చర్చలు జరిగిన అనంతరం తిరిగి చిత్రీకరణ ఎప్పుడు ప్రారంభించాలనేదానిపై నిర్ణయానికి వస్తామని ఈ విషయాన్ని త్వరలో చెబుతామని వెల్లడించారు. అందరికీ న్యాయం చేయాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. సినీ ప్రేక్షకులు మళ్లీ థియేటర్లకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫిల్మ్ కౌన్సిల్ ఎంత ముఖ్యమో, ప్రొడ్యూసర్స్ గిల్డ్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం నుండి ఫిల్మ్ ఫెడరేషన్ సమస్యలపై చర్చలు జరుపుతామని పేర్కొన్నారు. 24 క్రాఫ్ట్‌లో అందరికీ ఇబ్బందులు ఉన్నాయన్నారు. సమస్యలకు పరిష్కారం దొరికేంత వరకూ ఇదే నిర్ణయంపై ఉంటామని తెలియచేశారు.

**సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ బంద్: ప్రొడ్యూసర్ దిల్‌రాజు:** చిత్ర పరిశ్రమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ షూటింగ్‌లు జరిపేది లేదని నిర్మాత దిల్‌రాజు తేల్చి చెప్పారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న వాటికి కూడా బ్రేక్ ఇస్తామన్నారు. అందరం కూర్చొని మాట్లాడుకుంటామని తెలిపారు. నిర్మాణ వ్యయం తగ్గింపు, ఓటీటీ, రెమ్యునరేషన్, టికెట్ ధరల తగ్గింపు తదితర సమస్యలకు పరిష్కారం దొరికేంత వరకూ షూటింగ్‌లను నిర్వహించబోమని తేల్చి చెప్పారు.

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా బసిరెడ్డి

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నూతన అధ్యక్షునిగా బసిరెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులో నూతన అధ్యక్షునిగా బిసిరెడ్డిని ఎన్నుకున్నారు. ఆయన ప్రస్తుత అధ్యక్షుడు కొల్లి రామకృష్ణపై 22 ఓట్లతో గెలుపొందారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మొత్తం 48మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు ఓటు హక్కు ఉండగా, 42 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జో బైడెన్‌కు మళ్లీ కరోనా



**వాషింగ్టన్, జులై31:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మళ్లీ కరోనా బారినపడ్డారు. ఈ నెల 22న బైడెన్ తొలిసారి పాజిటివ్‌గా తేలారు. అయితే చికిత్స తర్వాత కొవిడ్ నుంచి బైడెన్ పూర్తిగా కోలుకున్నట్లు అధ్యక్ష భవనం వైట్‌హౌస్ మూడురోజుల కిందనే ప్రకటించింది. కానీ తాజాగా నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు మళ్లీ పాజిటివ్ రిపోర్టు వచ్చింది. దీంతో అమెరికా అధ్యక్షుడు మరోసారి ఐసోలేషన్‌కు వెళ్లారు. బైడెన్‌కు స్వల్ప లక్షణాలే ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధ్యక్షుడి వైద్యుడు కెవిన్ ఓకానర్ తెలిపారు. బైడెన్‌కు నిర్వహించిన యాంటిజెన్ పరీక్షల్లో పాజిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. వరుసగా నాలుగు రోజులు నెగెటివ్‌గా తేలిన తర్వాత మళ్లీ పాజిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మళ్లీ ఐసోలేషన్ నిబంధనలు పాటిస్తున్నారని వెల్లడించారు. బైడెన్‌కు అత్యవసర చికిత్స అందించాల్సిన లక్షణాలేమీ కనిపించలేదన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని చెబుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.

## మోడీ దయతోనే మీరు తిరుగుతున్నారు
### బీహార్ మంత్రి రామ్ సూరత్ రాయ్ వ్యాఖ్య



**పాట్నా ,జులై31:** బీహార్ మంత్రి రామ్ సూరత్ రాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతీయులు ఇవాళ ప్రాణాలతో ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీ చలవేనని ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌లో మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారని కొనియాడారు. ముజఫర్‌పూర్‌లో ఓ బహిరంగసభలో మాట్లాడుతూ మీరందరు బతికున్నారంటే అందుకు కారణం ప్రధాని మోడీయే. ఆ ఘనత ఆయనకే దక్కుతుంది. కరోనా సంక్షోభ సమయంలో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, దేశ ప్రజలందరికీ ఉచితంగా పంచిపెట్టారు అని వివరించారు. ఇప్పటికీ అనేక దేశాలు కరోనా సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంటే భారత్‌లో మాత్రం ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి చర్యలు వేగంగా జరుగుతున్నాయని రామ్ సూరత్ రాయ్ పేర్కొన్నారు. ఓసారి పాకిస్థానీలను అడగండి వాళ్ల పరిస్థితి ఏమిటో మనం టీవీల్లో చూస్తుంటాం. భారత్‌లో మాత్రం అలాంటి పరిస్థితులు లేవు. మనం ఎంతో ప్రశాంతంగా ఉన్నాం అని తెలిపారు.

## మన్‌కీబాత్‌లో ప్రధాని నోట పెద్దాపురం మరిడమ్మ, సమ్మక్కసారలక్కల ప్రస్తావన



**న్యూఢిల్లీ,జులై 31:** ప్రధాని నరేంద్రమోడీ తన నెలవారీ మన్‌కీబాత్ రేడియో కార్యక్రమంలో తన మనోభావాలను మరోమారు దేశప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరిజిల్లా లోని పెద్దాపురంలో ఉన్న మరిడమ్మఆలయం గురించి ప్రస్తావించారు. మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో గిరిజన సమాజానికి చెందిన అనేక రకాలైన సంప్రదాయక జాతరలు జరుగుతాయని ఇందులో కొన్ని జాతరలు గిరిజన సంస్కృతితో ముడిపడి ఉన్నాయని తెలిపారు. మరికొన్ని జాతరలు గిరజ నుల చరిత్ర వారసత్వంతో ముడిపడి ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెం దిన మరిడమ్మ జాతర కూడా ఆదివాసీ సమాజానాకి చెందిన ఆచారాలతో ముడిపడిన పెద్ద జాతర అని మోడీ వెల్లడించారు. ఈ జాతర జ్యేష్ఠఅమావాస్యనుంచి ఆషాఢ అమావాస్య వరకూ జరుగుతుందని వివరించారు. ఇక్కడి గిరిజన సమాజం ఈ జాతరను శక్తి ఉపాసనతో ముడిపెడతారని అన్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతర కూడా ఇలాంటిదేనన్నారు. జాతరలకు ఎంతో సాంస్కృతిక మహత్యం ఉందని జాతరలు ప్రజల మనసులను కలుపుతాయని వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ కొత్త పోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా



**న్యూఢిల్లీ,జులై 31:** ఢిల్లీ కొత్తపోలీస్ కమిషనర్‌గా సంజయ్ అరోరా నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఉన్న రాకేష్ ఆస్థానా స్థానంలో ఆయన ఢిల్లీ కమిషనర్‌గా బాధ్యతలుచేపడతారు. ప్రస్తుతం ఇండో టిబెట్ సరిహద్దుభద్రతా దళం చీఫ్‌గా ఆయన బాధ్యతలునిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ఆయన కొత్తగా కమిషనర్ బాధ్యతలు చేపడతారు. 2025 జులై 31వరకూ ఆయన పదవిలో కొనసాగుతారు. లేదా హోంశాఖనుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ ఆయన కమిషనర్‌గా కొనసాగుతారు. సశస్త్రసీమాబల్ డైరెక్టర్ జనరల్ ఎస్ఎల్ తావోసేన్ ఐటిబిపి చీఫ్‌గా అదనపు బాధ్యతలునిర్వహిస్తారు. ఆగ్మట్ కేడర్‌కు బయటినుంచి వచ్చినమూడో అధికారిగా సంజయ్ అరోరా బాధ్యతలునిర్వహిస్తున్నారు. 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి రాకేష్ ఆస్థానాను 2021 జులైలో నియమించారు. అజయ్‌రాజ్‌శర్మ 1966 బ్యాచ్ ఉత్తరప్రదేశ్ కేడర్ ఐపిఎస్ అధికారి 1999 లో కమిషనర్‌గా పనిచేసారు. ఇపుడు సంజయ్ అరోరా కూడా 1988 బ్యాచ్ ఐపిఎస్ తమిళనాడు బ్యాచ్ అధికారి ఢిల్లీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరమ్, యూనియన్‌టెరిటరీ(ఆగ్మట్)కు అరోరాను డిప్యూటేషన్‌పై నియమించారు. జైపూర్‌లోని మాలవీయ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీనుంచి ఇంజనీరింగ్ పట్టభద్రుడయిన అరోరా ఐపిఎస్‌లో చేరిన తర్వాత తమిళనాడులో వివిధ ప్రాంతాల్లో పనిచేసారు. బందిపోటు వీరప్పన్ అతని గ్యాంగ్‌ను తుదముట్టించడంలో కీలకంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి గ్యాలంట్రీ మెడల్‌ను కూడా సాధించారు.

2000 నుంచి 2002 వరకూ ముస్సోరిలోని ఐటిబిపి ఫోర్స్ అకాడమీ శిక్షకులుగాపనిచేసారు. కోయంబత్తూరు కమిషనర్ గాను, చైన్నై అదనపు కమిషనర్‌గా కూడా పని చేసారు. గత ఏడాది ఆగస్టునుంచి ఐటిబిపి చీఫ్‌గా పనిచేస్తున్నారు. యుఎన్ పీస్‌కీపింగ్ మెడల్‌తో పాటు రాష్ట్రపతి పోలీస్‌మెడల్‌ను కూడా సాధిం చారు. వాస్తవానికి ఆస్తానా గత ఏడాదే రిటైర్ కావాల్సి ఉన్నా ఏడాది పాటు ఆయన పదవీకాలాన్ని పొడిగించారు.

## విజయవాడతో సహా మూడు సహకార బ్యాంకుల్లో విత్ డ్రాలపై నిషేధం

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కొరడా ఝుళిపిస్తోంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై భారీ జరిమానాతోపాటు, పలు ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే పలు బ్యాంకులపై చర్యలు తీసుకున్న రిజర్వ్ బ్యాంక్ తాజాగా మరో మూడు సహకార బ్యాంకులపై కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ బ్యాంకుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నందున బ్యాంకు నుండి నగదు విత్ డ్రా చేసుకోవడంపై నిషేధం విధించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన దుర్గ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుతో పాటుగా, సోలాపూర్ ది కర్మలా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్, బాస్మత్‌నగర్ జైప్రకాశ్ నారాయణ్ నగరి కో ఆపరేటివ్ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు తీసుకుంది. ఈ మూడు బ్యాంకుల నుండి విత్ డ్రా చేసుకునేందుకు పరిమితిని నిర్ణయించింది. వివిధ బ్యాంకుల్లో నగదు ఉపసంహారణలు వేర్వేరుగా నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. నిబం ధనలు ఉల్లంఘించినందునే ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొంది. దుర్గ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నుండి 1.5 లక్షల రూపాయలు, కర్మలా అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌లో 10వేల రూపాయలు వరకూ మాత్రమే నగదు ఉపసంహరణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

## భూటాన్ రాజుతో చీఫ్‌ఆఫ్ ఆర్మీ మనోజ్‌పాండే సరిహద్దు చర్చలు



**న్యూఢిల్లీ,జులై 31:** భారత్ భూటాన్‌లమధ్య రక్షణ రంగ పరంగాను, దౌత్యపరంగాను మరింతగా సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు రెండుదేశాలు పరస్పరం ముందుకువచ్చాయి. భారత చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ జనరల్ మనోజ్‌పాండే భూటాన్ పర్యటనలో ఆదేశ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యే వాంగ్‌చుక్ ఇతర మిలిటరీ, సివిల్ అధికారులతో భేటీ అయ్యారు. చైనా నిరంతరాయంగా తన మిలిటరీ స్థావరాలు, మౌలికవనరులను భారత సరిహద్దుల వెంబడి పెంచుకుంటూ పోతుండటంపై ఇటీవల భూటాన్ సరిహద్దులోకూడా చైనా స్థావరాల ఏర్పాటుకు ముందుకు రావడం వంటి అంశాలక్రమంలో చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాఫ్ పర్యటన కీకలంగా మారింది. డోక్లామ్ పీఠభూమి వెంబడి చైనా రోడ్లు, మిలిటరీ స్థావరాలు, ఇతర కీలక మౌలికవనరులను ఏర్పాటుచేయడాన్ని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి భూటాన్ ప్రాంతీయ భద్రత, రక్షణ రంగ సవాళ్లను కూడా అధిగమించేందుకువీలుగా భారత్ చర్చలుజరుపుతోంది. చైనా కార్యకలాపాలు డోక్లాంపరిసరాల్లో మరింతగా పెరగకుండా తమతమ అభ్యంతరాలను తెలియజేసేవిధంగా భూటాన్‌ను సైతం భారత్ ఒప్పించగలిగింది. భూటాన్‌రాజధాని థింపులో భూటాన్‌రాజు వాంగ్‌ఛుక్ ఇతర మిలిటరీ సీనియర్ అధికారులతో కేవలం చైనా దూకుడుపైనే చర్చలు జరిపినట్లు తేలింది. భారత్ ఆహారభద్రతకు ప్రాధాన్యతనిస్తూ రెండు ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు కూడా ప్రకటించింది. థింపు చేరిన ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారిక మర్యాదలతో స్వాగతం పలికారు. జనరల్ పాండే భూటాన్ లెఫ్టినెంట్ జనరల్ బాటూత్షేరింగ్‌తో విస్తృత స్థాయిలో చర్చలు జరిపినట్లు సమాచారం. ప్రత్యేకించి డోక్లామ్ ట్రైజంక్షన్‌పైనే చర్చలు ఎక్కువ ఉన్నాయి. 2017 సంవత్సరంలో భారత్ చైనా సైనికదళాలు 73 రోజులపాటు ఆ ప్రాంతంలోతీవ్రస్థాయి ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా మారాయి. చైనా ఆప్రాంతంలో రోడ్డునిర్మాణం ప్రారంభిస్తే భూటాన్ ఆప్రాంతం తమ భూభాగంలోనిదని స్పష్టం చేసింది. దీనితో భూటాన్‌కు మద్దతుగా భారత్‌సేనలు డోక్లాం జంక్షన్‌వద్ద మొహరించాయి. భూటాన్ మిలిటరీ సామర్థ్యం పెంపుకోసం నియమితులయిన భారతీయ అధికారులతోకూడా పాండే చర్చలుజరిపారు. డోక్లాంకు తూర్పువైపున చైనా గ్రామాలను నిర్మిస్తున్న చిత్రాలు వెలువడటంతో వెంటనే భూటాన్‌ను అప్రమత్తంచేసేందుకు పాండే పర్యటన జరిపినట్లు తెలుస్తోంది. భూటాన్‌తో చైనాకు 400 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. రెండుదేశాలు ఇప్పటివరకూ 24 సార్లు చర్చలు జరిగాయి. అయితే ఇప్పటికీ పరిష్కారం కాలేదు. భారత రక్షణ,భద్రతపరంగా డోక్లామ్ సరిహద్దు ఎంతో కీలకం అవుతుంది.



## ఝార్ఖండ్ ఎమ్మెల్యే కారులో పట్టుబడిన నగదు
### డబ్బును లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లు తెప్పించిన పోలీసులు

**రాంచీ, జులై 31:** ఝార్ఖండ్‌కు చెందిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న కారు నుంచి పోలీసులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని హౌరాలో ఈ ఘటన చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ఎమ్మెల్యేలను ఇర్ఫాన్ అన్సారీ, రాజేశ్ కచప్, మన్ బిక్సల్ కొంగరిగా గుర్తించారు. ఎమ్మెల్యే బేరసారాల కోసమే ఈ సొమ్మును తరలిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నారు. పట్టుబడిన మొత్తాన్ని లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లను తెప్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యేలు ప్రయాణిస్తున్న టొయోటా ఫార్చ్యూనర్ ఎస్‌యువి వాహనంపై జామ్‌తరా ఎమ్మెల్యే' అని స్టిక్కరింగ్ ఉంది. దీనిని బట్టి అది ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీదేనని గుర్తించారు. ‹రిజీ నుంచి కచప్ అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహిస్తుండగా, కొంగరి, కోలెబిరాకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఝార్ఖండ్‌లోని ముక్తి మోర్చా కాంగ్రెస్ సారథ్యంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి ఆ సొమ్ము ఇచ్చిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇది ఖచ్చితంగా బిజెపి పనేనని, బిజెపియేతర ప్రభుత్వాలను పడగొట్టడం ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఝార్ఖండ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంధు టిర్కీ ఆరోపించారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఝార్ఖండ్ బిజెపి నేత ఆదిత్య సాహు మాట్లాడుతూ రాష్ట్రంలోని జెఎంఎం కాంగ్రెస్ అవినీతికి పట్టుబడిన సొమ్మే ఉదాహరణ అని ఆరోపించారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిందన్నారు. ప్రజాధనాన్ని వారు' ఇతర' అవసరాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ కూడా ఈ ఘటనపై స్పందించింది. ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు హార్స్‌ట్రేడింగ్ కోసమే ఈ సొమ్మును తరలిస్తున్నట్లు టిఎంసి ఓ ట్వీట్‌లో ఆరోపించింది. టిఎంసి అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల మాట్లాడుతూ మహారాష్ట్రలానే ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని కూడా కూల్చేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## శివసేన ఎంపి సంజయ్‌రౌత్ ఇంటిపై ఇడి దాడులు



**ముంబయి, జులై 31:** మహారాష్ట్ర ఎంపి, శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పత్రాచల్ భూ కుంభకోణం కేసులో ఇడి తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ కేసులో రౌత్‌ను ఇడి అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని శివసేన మద్దతు దారులు చెబుతున్నారు. రౌత్ మద్దతుదారులు ఆయన నివాసం వెలుపల గుమిగూడారు. ఇడి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. తనపై ఇడి చర్యల నేపథ్యం లో తాను శివసేనను విడిచిపెట్టబోనని, పోరాడుతూనే ఉంటానని రౌత్ ట్వీట్ చేశారు. సంజయ్ రౌత్‌కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇడి ఏప్రిల్‌లో రౌత్ భార్య వర్షా రౌత్, ఆయన సహచరులకు చెందిన సుమారు రూ.11.15 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. పత్రాచల్ భూ కుంభకోణంలో సంజయ్‌రౌత్ ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో ఇది వరకు రెండుసార్లు ఆయనకు సమన్లను జారీ చేశారు. అయితే, ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున, ఆగస్టు 7 తర్వాత మాత్రమే హాజరవుతానని రౌత్ తన లాయర్ల ద్వారా ఇడికి తెలియచేశారు. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు ఈ ఉదయం తెల్లవారుజామున ముంబైలోని రౌత్ ఇంటికి వచ్చి ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన ఇంటి వద్ద భారీ సంఖ్యలో సిఆర్‌పిఎఫ్ బలగాలు మోహరించాయి. సంజయ్‌రౌత్ మాత్రం తాను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 19,673, మృతులు 45
### దేశంలో మొత్తం బాధితులు 4,40,19,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 19,673కేసులు నమోదయ్యాయి. 45 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,19,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,49,778మంది కోలుకోగా 1,43,384మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,357కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.48 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,45,606కి చేరగా, 78,84,495మంది వరకు కోలుకున్నారు. 1,48,101మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,19,451కి చేరింది. అందులో 66,33,610మంది కోలుకున్నారు. 70,459మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,05,671కి చేరింది. అందులో 39,55,018మంది కోలుకున్నారు. 40,144మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,42,779కి చేరింది. అందులో 34,91,653 మంది కోలుకున్నారు. 38,032 మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో ఆగని వైరస్ కల్లోలం
### 58.19 కోట్లమందికి వైరస్
### 64.19 లక్షలమంది మృతి



**జెనీవా,జులై 31:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన ఒక్క రోజు లోనే 4.24 లక్షలకొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 74,651 మందికి కరోనాసోకుతుంటే 824 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 58.19 కోట్లమందికి కరోనాసోకి 64.19 లక్షలమంది చనిపోయారు. మరో 42,334 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.36 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 21.55 కోట్లకుపైబడి 18.77 లక్షలమంది చనిపోయారు. మరో 8084 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 81.91 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.04 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో పదివేలమంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 57.85 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 16.98కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 14.48 లక్షలమంది చనిపోయారు. మరో 12,525 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 16.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.15 లక్షలమంది చనిపోయారు. మరో 10,540 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.93 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 15.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,56,880 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.14 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 16,767 మంది చనిపోయారు. రికవరీలు 1.08 కోట్లకుపైగా నమోదయ్యాయి. ఇప్పటికీ 5.16,814 మంది ఆసుపత్రుల్లోనేకొనసాగుతూ మృత్యువుతో పోరాడుతున్నారు.

## డిహెచ్‌ఎఫ్‌ఎల్ నిందితుడు అవినాష్ బోసాలే నుండి హెలికాప్టర్ స్వాధీనం చేసుకున్న సిబిఐ



**ముంబయి, జులై31:** దేశంలో సంచలనం సృష్టించిన రూ.34 వేల కోట్ల విలువైన దివాన్ హౌసింగ్ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ స్కాంలో సిబిఐ అధికారులు అనేకచోట్ల సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో పుణెలో నిందితుడు, ప్రాపర్టీ బిల్డర్ అవినాష్ భోసాలేకు చెందిన ఓ ప్రాంగణంలో సిబిఐ అధికారులు తనిఖీ చేపట్టారు. అక్కడ హ్యాంగర్ తరహాలో నిర్మితమైన పెద్ద హాలులో నిలిపివున్న ఓ అగస్టా వెస్ట్ లాండ్ హెలికాప్టర్‌ను చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. ఆ హాలులో అన్నీ పాప్ సంగీత సంస్కృతిని ప్రతిబింబించే పోస్టర్లు ఉన్నాయి. కాగా ఈ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సిబిఐ ఇప్పటికే డిహెచ్‌ఎఫ్‌ఎల్ ఉన్నతాధికారులు కపిల్ వాధ్వాన్, దీపక్ వాధ్వాన్ తదితరులపై సిబిఐ చార్జిషీటు నమోదు చేసింది. 17 బ్యాంకులతో కూడిన కన్సార్టియంను వారు మోసగించి రూ.34,614 కోట్ల మేర రుణాలను దారిమళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. అనంతరం వారు పలు షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, సమాంతర ఆడిట్ వ్యవస్థను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడయింది. లేని వ్యక్తులకు నకిలీ లోన్లు ఇవ్వడం ద్వారా డిహెచ్‌ఎఫ్‌ఎల్‌లోని పబ్లిక్ ఫండ్స్‌ను కాజేసేందుకు వీరు పథక రచన చేసినట్లు గుర్తించారు.

## భూవాతావరణంలోకి చేరిన చైనా రాకెట్ శిథిలాలు

**న్యూఢిల్లీ, జులై31:** చైనా లాంగ్‌మార్చ్ 5 బి రాకెట్‌కు చెందిన భారీ శకలాలు భూకక్ష్యలోకి ప్రవేశించాయి. వీటికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రజలు వీటిని ఉల్కాపాతంగా భ్రమించి వీడియోలు తీసుకున్నారు. హిందూ మహాసముద్రంపై ఇవి భూవాతావరణంలోకి ప్రవేశించాయి. అమెరికా స్పేస్ కమాండ్ కూడా ఇదే సమయంలో చైనా రాకెట్ శిథిలాలు భూ వాతావరణంలోకి చేరినట్లు నిర్ధారించింది. తూర్పు, దక్షిణాసియా ప్రాంతాల్లోని చాలా చోట్ల ప్రజలు వీటిని వీక్షించారు. మలేసియా మీదుగా ఈ శకలాలు ప్రయాణిస్తోన్న వీడియోను నాసా ఆస్ట్రోనాట్ క్రిస్ హాడ్‌ఫీల్డ్ కూడా షేర్ చేశారు. వీటిలో ఎన్ని భూమిని తాకి ఉండవచ్చనే సందేహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనా ఏజెన్సీ పనితీరును నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నిల్సన్ తప్పుపట్టారు. చైనా తన రాకెట్ల శిథిలాలు భూవాతావరణంలోకి రాకుండా అడ్డుకోలేకపోతోందని పేర్కొన్నారు. అంతరిక్ష కార్యకలాపాలు నిర్వహించే దేశాలు అత్యుత్తమ విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. లాంగ్‌మార్చ్ 5బి వంటి రాకెట్ల శిథిలాలు ఆస్తి, ప్రాణ నష్టం కలుగచేసే ప్రమాదం ఉందన్నారు. చైనా ఇటీవల లాంగ్‌మార్చ్ 5 బి రాకెట్‌ను ప్రయోగించింది. ఇది అంతరిక్షంలో నిర్మించతలపెట్టిన స్పేస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ల్యాబరేటరీ మాడ్యూల్‌ను తరలించింది.

## సంస్థల్ని బలోపేతం చేస్తేనే భారత్‌కు భవిష్యత్తు
### రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

రాయ్‌పూర్, జులై31: ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని, అందులోని సంస్థల్ని బలోపేతం చేయడంలోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఆర్థిక పురోగతికి ఇది ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఒక విభాగమైన' ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్' రాయ్‌పూర్‌లో నిర్వహించిన అయిదో వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ వాదం బలపడి ఒకదేశ రాజకీయ నాయకులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటే శ్రీలంక తరహా పరిస్థితులు తలెత్తుతాయని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీలను ద్వితీయశ్రేణి పౌరులుగా చూపించే ప్రయత్నం చేస్తే అది దేశాన్నే విభజిస్తుందని వ్యాఖ్యానించారు. ఫలితంగా దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కూడా చోటుచేసుకునే పరిస్థితి వస్తుందన్నారు.' భారత ఆర్థిక వృద్ధికి ఉదారవాద ప్రజాస్వామ్య అవసరమెంత' అనే అంశంపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో పురోగమించడంలేదని రాజన్ అభిప్రాయపడ్డారు. దేశ వృద్ధిరేటు మందగించడానికి కొవిడ్ 19 సంక్షోభం ఒక్కటే కారణం కాదన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత భారత్ వృద్ధి ఆశించిన స్థాయిలో లేదన్నారు.

## ధరల పెరుగుదల, నిరుద్యోగంపై గళమెత్తనున్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, జులై31:** ధరల పెరుగుదల, నిరుద్యోగంపై కాంగ్రెస్ గళమెత్తనుంది. ఆగస్టు 5న దేశవ్యాప్తంగా నిరసనలు తెలపనుంది. పార్లమెంట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ర్యాలీగా వెళ్లిన అనంతరం ప్రధాని మోడీ నివాసాన్ని చుట్టుముట్టనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్‌లోని లోక్‌సభ, రాజ్యసభకు ప్రాతినిథ్యం వహించే కాంగ్రెస్ నేతలు ముందుగా పార్లమెంట్ వద్దకు చేరుకుని రాష్ట్రపతి భవన్‌కు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన తెలపనున్నారు. అక్కడి నుంచి ప్రధాని నివాసాన్ని ముట్టడించనున్నారు. రాష్ట్రాల్లో గవర్నర్ల ఇంటి వద్ద కూడా కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేయనున్నాయి. పార్లమెంట్ ఉభయ సభ ల్లోనూ విపక్షాలు గళమెత్తుతున్నాయి. జిఎస్టీ, నిత్యావసరాలు, గ్యాస్, ఇంధన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ప్లకార్డులు చేతబట్టి, వెల్‌లోకి దూసుకొచ్చి, ప్రభుత్వానికివ్యతిరేకంగానినాదాలు చేస్తూ, ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు.

# డిగ్రీ కళాశాల పోస్టులకు ప్రతిపాదనలు

## - నూతన భవనాలకు రూ.14.50కోట్లు ప్రతిపాదనలు

## - మంత్రి సురేష్ చొరవకు ప్రజల ప్రశంసలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు :** అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దదోర్నాల మండలాన్ని విద్య హబ్‌గా రూపుదిద్దేందుకు రాష్ట్రపురపాలక పట్టణాబివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విశేషంగా కృషిచేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు మోడల్ స్కూళ్లను మంజూరు చేయించడమే కాకుండా విద్య పరంగా జిల్లాలోనే యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఓ ముందడుగు పడింది. ఉన్నత విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు మంత్రి సురేష్ కృషి వారి పాలిట వరంగా మారింది. పెద్దదోర్నాల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించడం పట్ల ప్రలు ప్రశంసిస్తున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఎన్నడు ఎవరు చేపట్టని విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి సురేష్ కొత్త డిగ్రీ కళాశాల మంజూరు కోసం చేసిన కృషి దోర్నాల ప్రజల చిరకాల వాంచ తీరనుంది. మంజూరైన కొత్త డిగ్రీ కళాశాల పోస్టుల మంజూరు కోసం, నూతన భవనాల నిర్మాణాల కోసం రూ.14.50కోట్లు మంజూరు చేయించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారు. కొత్త డిగ్రీ కళాశాల పనులు వేగంగా అడుగులు పడుతున్నాయి. కళాశాల మంజూరు చేయడంతో పాటు భవనాలు, పోస్టుల గురించి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ విద్యా సంవత్సరం నుంచే డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక చొరవ తీసుకోవడం ద్వారా కమీషనర్ పోలా భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రవేశం ప్రకటిస్తూ బీఏలో 40సీట్లు, బీకాం లో 40, బీఎస్సీ (మ్యాథ్స్) 40, బీఎస్సీ సైన్సులో 40 సీట్లు కేటాయించారు. విద్యార్థుల సౌకర్యాల కోసం అధునాతన భవనాల నిర్మాణాల కోసం రూ.14.50కోట్లు మంజూరు చేయాలని అధికారులకు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇందుకు అవసరమైన ఐదెకరాల ప్రభుత్వస్థలాన్ని కూడా గుర్తించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కొత్త భవన నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతన డిగ్రీ కళాశాల కోసం 25 టీచింగ్, 10 నాన్ టీచింగ్ పోస్టులను మంజూరు చేయాలని ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని ప్రతిపాదించారు.

యర్రగొండపాలెం నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించడంపై పాటు తక్షణమే ఆ పనులను చేపట్టేలా మంత్రి సురేష్ అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. డిగ్రీ కళాశాల మంజూరు కోసం ప్రత్యేక కృషి చేసిన మంత్రి సురేష్‌ను నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# సిజెఐ ఎన్‌వి రమణకు ఘనస్వాగతం

**ప్రభాతవార్త, విశాఖపట్నం** :విశాఖ జిల్లా పర్యటన నేపథ్యంలో ఆదివారం నగరానికి చేరుకున్న సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణకు జిల్లా అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. మధ్యాహ్నం 1.30 నిమిషాలకు విశాఖ విమానాశ్రయం చేరుకున్న సీజేఐకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, హైకోర్టు జడ్జీలు ఎ.వి.శేషసాయి, దుర్గాప్రసాద్, మానవేంద్ర నాదరాయ్, హైకోర్టు రిజిస్ట్రార్ డి.వెంకటరమణ, దామోదరం సంజీవయ్య, లా కాలేజీ వీసీ ఎన్ సూర్యప్రకాష్‌రావు, స్థానిక జడ్జీలు తదితరులు పుష్పగుచ్చాలు అందించి ప్రధాన న్యాయమూర్తికి ఘనస్వాగతం పలికారు. అనంతరం సీజేఐ పైడి భీమవరంలో జరిగే కార్యక్రమంలో హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్లారు.

# వైఎస్సార్సీ మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం లేదనే వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా!

### మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు సవాల్ విసిరిన తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత




**విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త:** వైసీపీ మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం లేదని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నిసిగ్గుగా చెప్పడాన్ని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తప్పుపట్టారు. మేనిఫెస్టోలో మద్యపాన నిసేధం లేదని అనకాపల్లిలో ప్రజా సభలో బహిరంగసభలో చెప్పగలరా అంటూ గుడివాడ అమర్‌నాథ్‌కు ఆమె సవాల్ విసిరారు. ఆదివారం రామ్‌నగర్‌లో వున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ మేనిఫెస్టోలో వున్న విషయాలన్నీ అబద్ధాలేనని.. ఇది ఒక చెత్త కాగితమన్నారు. టీడీపీ హయాంలో లిక్కర్ ఆదాయం మీద ఆధారపడలేదన్నారు. లిక్కర్ ఆదాయంపై ఆధారపడి పథకాలు ఇవ్వలేదన్నారు. అప్పుడు ఏడాదికి మద్యం ఆదాయం ఆరు వేలు కోట్లు మాత్రమేనన్నారు. ఇప్పుడు ఏడాదికి మద్యం మూడింతలు పెరిగిందని ఆమె వివరించారు. మద్యానికి టార్గెట్ పెట్టి మరి అమ్ముతున్నారని ఆమె వివరించారు. అనంతరం ఓ హోటల్‌లో మంత్రి అమర్‌నాథ్ వున్నారనే విషయం తెలుసుకున్న అనిత బృందం అక్కడ నుంచి బయల్దేరారు. మద్యపాన నిషేధం అంశంపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి అమర్‌నాథ్‌ను నిలదీసేందుకు, ఆయన ఉన్న హోటల్ వద్దకు బయల్దేరిన తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్, అరేటి మహేష్, రాష్ట్ర మహిళా నాయకురాలు సుజాత బృందాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొంతసేపు పోలీసులకు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వివాదం చేసుకుంది. అనంతరం పోలీసులు ఎదుట వైసీపీ మేనిఫెస్టోను చింపేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సర్వసిద్ది అనంతలక్ష్మి, సత్య, శ్రీదేవి, మంగవేణి, కార్పొరేటర్ ముక్కా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు ఏర్పాటు చేయండి: జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**ఇంద్రకీలాద్రి, జులై 31, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, సెప్టెంబరు 26 నుండి అక్టోబరు 5 వరకు నిర్వహించనున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల శరన్నవరాత్రి (దసరా) మహోత్సవాల నిర్వాహణకు అవసరమైన ఏర్పాట్లను వివిధ విభాగాల అధికారుల సమన్వయంతో చేపట్టాలని, పండుగ రోజుల్లో మూలా నక్షత్రం రోజున ఇతర రాష్ట్రాల నుండి



భక్తులు విరివిగా తరలి వచ్చే అవకాశం వున్నందున త్రాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్లు, ఆన్‌లైన్ టికెట్ల జారీ, భక్తులకు ఉచిత అన్నదానం, ప్రసాదాల కౌంటర్లు, ప్రచార మాధ్యమాలు, సూచనలు, విద్యుత్ దీపాల అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆలయ అధికారులకు ఆదివారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు. త్వరలో దసరా ఉత్సవాల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, ఎల్ రమ, ఏఇవో సుధారాణి పాల్గొన్నారు.

### - నేటి నుండి 3 వరకు ఘాట్ రోడ్డు మూసివేత..

- డయల్ యువర్ ఈవో :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఆదివారం మధ్యాహ్నం 3.30 నుండి 4.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో 9 మంది భక్తులనుండి వచ్చిన పలు ఫోన్ సంభాషణలకు ఈవో దర్భముళ్ల భ్రమరాంబ సమాధానమిచ్చారు. ఇకపై భక్తులు ప్రతి ఆదివారం తమ సలహాలు సూచనలు మరియు ఫిర్యాదుల కొరకు డయల్ యువర్ ఈవో ఫోన్ నెం.94407 64000 నందు సంప్రదించగలరని తదుపరి డయల్ యువర్ ఈవో కార్యక్రమం రెండు వారముల అనంతరం నిర్వహించబడుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం ఏపి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ డా.సమీర్‌శర్మ, ఐఏఎస్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.రంగారావు'లు కుటుంబ సమేతంగా ఆలయానికి రాగా ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు వారిని స్వాగతించి, దర్శనం తదుపరి, వేదాశీర్వచన అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదములు, శేష వస్త్రములు అందచేశారు.

- నిత్యాన్నదానానికి విరాళం :

దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ, గాంధీనగర్‌కు చెందిన తూనుగుంట్ల రామకృష్ణ దంపతులు రు.1,00,116/-ల విరాళాన్ని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు అందచేశారు.

- నేటి నుండి 3 వరకు ఘాట్ రోడ్డు మూసివేత..

దేవాలయ అభివృద్ధి పనులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానమునకు మంజూరు చేసిన రూ.70కోట్ల రూపాయల ఆలయ అభివృద్ధి పనులలో భాగముగా ఘాట్‌రోడ్డు ద్వారా దర్శనమునకు వచ్చు భక్తుల భద్రత దృష్ట్యా కొండచరియలు విరిగిపడే ప్రమాద నివారణ చర్యల తీవ్రతను తగ్గించుటకు జరుగుచున్న రాక్ మిటిగేషన్ పనులలో భాగంగా మెటీరియల్ కారణంగా పనులకు ఆటంక ఏర్పడి, ప్రస్తుతం పనులు నిర్వహించుచున్నందున ఆగష్టు 1 నుండి 3 వరకు ఘాట్ రోడ్డు నందు వాహనముల రాకపోకలు కూడా నిలుపుదల చేయడమైనది.

# శ్రీశైలం మల్లన్న సన్నిధిలో ప్రముఖులు



**శ్రీశైలంప్రాజెక్టు, జులై31, ప్రభాతవార్త** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో ఆదివారంనాడు ఏపి లెబర్, ఎంప్లాంయివెంటు, శిక్షణ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం,మరియు ఏపి కమీషనర్,ఫిషారిష్ డిపార్టుమెంటు కన్నబాబు ఐఎఎస్ కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్ధం వారు శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఈఓ ఎస్.లవన్న సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు.తదుపరి ఇరువురు ప్రముఖులు విడివిడిగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి అలయ ప్రాకరమండపలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్ధప్రసాదాలును అందించారు.తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.



# ఆర్కేబీచ్‌లో నలుగురు ఇంటర్ విద్యార్థులు గల్లంతు

**రక్షించి ఒడ్డుకు చేర్చిన సందర్శకులు**

**ఒకరి పరిస్థితి విషమం.. ఆస్పత్రికి తరలింపు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**అనకాపల్లి జిల్లా పూడిమడక బీచ్‌లో విద్యార్థులు గల్లంతైన ఘటన మరువక ముందే విశాఖ ఆర్కే బీచ్‌లో యువకుల గల్లంతు కలకలం రేపింది. నలుగురు యువకులు ఆర్కే బీచ్‌లో గల్లంతయ్యారు. మారికవలస ప్రాంతానికి చెందిన ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న నలుగురు విద్యార్థులు ఆదివారం సెలవు కావడంతో మధ్యాహ్నం 3 గంటలకు సరదాగా ఆర్కే బీచ్‌కు వచ్చారు. కొంత సేపటికి సముద్ర స్నానానికి దిగారు. తర్వాత పెద్ద కెరటం ఎగిసిపడటంతో యువకులు గల్లంతయ్యారు. ఆ సమయంలో వారు కేకలు వేయడంతో స్పందించిన స్థానికులు వారిని కాపాడారు. నలుగురిలో వజ్జ తరుణ్ (17) పరిస్థితి విషమంలో ఉండడంతో స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మిగిలిన ముగ్గురు సేఫ్‌గా ఉన్నారు. ఇదిలా వుండగా ప్రస్తుతానికి తరుణ్ పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. సిఐ కొరడా రామారావు నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేరళలో మంకీపాక్స్ బాధితుడి మృతి భారత్‌లో తొలి మరణం!

**తిరువనంతపురం, జులై31:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మంకీపాక్స్ అనుమానిత కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ సమయంలో కేరళలో మంకీపాక్స్ మరణం కలకలం రేపుతోంది. ఇటీవల యుఎఇ నుంచి వచ్చిన యువకుడు (22) శనివారం మృతి చెందగా అతనికి పది రోజుల క్రితమే అక్కడ మంకీపాక్స్‌గా నిర్ధారణ అయిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో అతడి నమూనాలను మరోసారి పరీక్షకు పంపించిన కేరళ ఆరోగ్యశాఖ అధికారులు అతడి మృతికిగల కారణాలను విశ్లేషిస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై కేంద్ర ఆరోగ్యశాఖ అధికారిక ప్రకటన చేయనప్పటికీ దీన్ని దేశంలో తొలి మంకీపాక్స్ మరణంగా భావిస్తున్నారు. కేరళలోని త్రిసూర్‌కి చెందిన ఓ యువకుడు జులై 21న యుఎఇ నుంచి భారత్‌కు చేరుకున్నాడు. అనంతరం జ్వరం, తలనొప్పి ఎక్కువ కావడంతో జులై 27న ఆసుపత్రిలో చేరాడు. అతని శరీరంపై మంకీపాక్స్ లక్షణాలు లేకపోవడంతో ఆ దిశగా చికిత్స అందించలేదు. అయితే శనివారం ఆ యువకుడు మృతి చెందాడు. అనంతరం అతడికి యుఎఇలో జులై 19నే మంకీపాక్స్ సోకిన విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులు అధికారులకు వెల్లడించారు. యుఎఇ నుంచి భారత్‌కు బయలుదేరే ముందు వచ్చిన మంకీపాక్స్ పరీక్ష ఫలితాన్ని వైద్యులకు అందించారు. దానిని మరోసారి నిర్ధారించుకునేందుకు కేరళ ఆరోగ్యశాఖ అధికారులు మృతుడి నమూనాలను స్థానిక వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. యువకుడి మృతదేహాన్ని మంకీపాక్స్ ప్రొటోకాల్‌కు అనుగుణంగానే ఖననం చేసిన అధికారులు అతడి ప్రైమరీ కాంటాక్టులను పర్యవేక్షణలో ఉంచారు. ఇదే విషయంపై మాట్లాడిన కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ యువకుడిలో మంకీపాక్స్ లక్షణాలేవీ కనిపించలేదన్నారు. ఇది కొవిడ్ మాదిరి ప్రాణాంతకమైన వైరస్ కాదు. కానీ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. మరణాల రేటు తక్కువే. అయినప్పటికీ ఆ యువకుడు మృతి చెందడానికి గల కారణాలను విశ్లేషిస్తున్నాం అని వెల్లడించారు.

దీంతోపాటు అతడికి మంకీపాక్స్ పాజిటివ్ వచ్చిన విషయాన్ని యుఎఇ అధికారులు తెలియజేయకపోవడంపై ఉన్నతస్థాయి విచారణ జరుపుతామని వీణా జార్జ్ అన్నారు. ఇదిలా ఉంటే భారత్‌లో ఇప్పటివరకు నాలుగు మంకీపాక్స్ కేసులు నమోదుకాగా అందులో మూడు కేరళలోనే ఉన్నాయి. మరోవైపు దేశంలో మంకీపాక్స్ బారినపడిన తొలివ్యక్తి పూర్తిగా కోలుకున్నట్లు కేరళ ఆరోగ్యశాఖ ప్రకటించింది.

తిరువనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న అతడికి జులై 14న మంకీపాక్స్ పాజిటివ్‌గా నిర్ధారణ కాగా తాజాగా అతడు పూర్తిగా కోలుకున్నాడు. ఆఫ్రికాలో ఇప్పటికే మూడు మరణాలు చోటుచేసుకోగా తాజాగా భారత్‌లో మంకీపాక్స్ తొలి మరణం సంభవించింది. స్పెయిన్‌లో రెండు, బ్రెజిల్‌లో ఒక మంకీపాక్స్ మరణం నమోదైన విషయం తెలిసిందే.



# కేసులు పరిష్కారంలో ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ ఎంతో ఉపయోగం

**రాష్ట్ర హోంశాఖామంత్రి తానేటి వనిత -అనంతపురం పోలీసుట్రైనింగ్ సెంటర్‌లో ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ ప్రారంభోత్సవం - హాజరైన రాష్ట్ర డిజిపి, ఇతర ముఖ్యులు**

**అనంతపురం, జూలై 31 ప్రభాతవార్త బ్యూరో** ఏదైనా ఘటన జరిగినప్పుడు త్వరితగతిన పూర్తి చేయాలంటే రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్) ఎంతో ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖామంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. అనంతపురం పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర హోంశాఖామంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోంశాఖామంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం మేరకు పోలీసుశాఖలో ప్రతి ఒక్కరూ నిబద్ధ, అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ప్రజలకు సత్వర న్యాయం చేసే దిశగా జీరో ఎఫ్ఐఆర్ తీసుకొచ్చామన్నారు. పరిధుల్లేకుండా బాధితులకు న్యాయం చేస్తున్నామన్నారు. కరోనా, వరదలు, తదితర విపత్కర పరిస్థితుల్లో పోలీసులు ఎన్నో త్యాగాలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడం అభినందనీయమన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ తీసుకొచ్చామన్నారు. ప్రతి పోలీసుస్టేషన్‌లో రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నామన్నారు. దిశ చట్టం అమలులో రాకపోయినప్పటికి ఈ చట్టంలో రూపొందించిన ప్రకారంగా దిశ పోలీసుస్టేషన్లు, తదితర వాటిని ఏర్పాటు చేసి మహిళలకు సత్వర న్యాయం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కేసుల్లో సత్వర ఇన్వెస్టిగేషన్ జరగాలన్న ఉద్దేశ్యంతో ఇక్కడి పిటిసిలో ఈ ల్యాబోరేటరీని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 13 వేల శ్యాంపిల్స్‌ను విశ్లేషించి ఆ నివేదికలు సంబంధిత పోలీసుస్టేషన్లకు పంపే విధంగా ఫోరెన్సిక్ ల్యాబ్‌లు వున్నాలన్నారు. కేసుల పరిష్కారంలో ఈ ల్యాబ్‌లు కీలకపాత్ర పోషించనున్నాయన్నారు. మరో పెద్ద ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ నూతనంగా నిర్మితం కానుందన్నారు. మరింత మెరుగైన ఫలితాలు అందిస్తామన్నారు. 12 మంది సైంటిఫిక్ సిబ్బందితో ఇక్కడ సేవలు అందించనున్నామన్నారు. రాజమండ్రిలో కూడా త్వరలో ల్యాబ్‌ను ప్రారంభించబోతున్నామని డిజిపి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ ఇక్కడ ల్యాబోరేటరీ ప్రారంభించడం గర్వకారణమన్నారు.

పోలీసులు మరింత మెరుగైన సేవలు అందించనున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జెడ్‌పిచైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహమ్మద్‌సలీం, స్థానిక కార్పోరేటర్ చింతకుంట సుశీలమ్మ, పిటిసి ప్రిన్సిపాల్ మరియు ఐజిపి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్, జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌సింగ్, రాష్ట్ర పాఠశాల విద్య నియంత్రణ అండ్ పర్యవేక్షణ కమీషన్ సిఇఒ ఆలూరు సాంబశివారెడ్డి, పలువురు అదనపు ఎస్‌పిలు, డిఎస్‌పిలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు, సిఐలు, ఎస్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కుడి కాలువకు నీటి విడుదల



**స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ప్రక్కన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి తదితరులు**

**విజయపురిసౌత్ (పల్నాడుజిల్లా), జూలై 31 ప్రభాతవార్త :** మాచర్ల మండలం నాగార్జునసాగర్ కుడి కాలువ కి నీటిని జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు విడుదల చేశారు. సాగు అవసరాల నిమిత్తం కుడి కాలువకి 1000 క్యూసెక్కులు, పవర్ జనరేషన్ ద్వారా 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎగువన ఉన్న కృష్ణానది డ్యామ్‌లు అన్ని నిండు కుండలా తలపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో నాగార్జునసాగర్ డ్యామ్ కూడా నిండే అవకాశం ఉందని, ముందుగానే సాగు, త్రాగు నీటి కోసం నీటిని విడుదల చేస్తున్నామని మంత్రి అంబటి అన్నారు. భగవంతుని దయ రాష్ట్రంలోని డ్యామ్‌లన్ని జల కలని సంతరించుకున్నాయి. రైతులు గమనించి పంటలు సాగు చేసుకోవాలన్నారు. వెల్దుర్తి మండలంలోని వరికపూడిశాల ప్రాజెక్ట్ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని, సాధ్యమైనంత త్వరగా అనుమతులు పొంది నిర్మాణ పనులు మొదలు పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, సిఈ మురళి నాగిరెడ్డి, ఎస్.ఇ.వరలక్ష్మి, ఈఈ మురళీధర్, డ్యామ్ డిఈ మురళీధర్, విశ్రాంత డి.ఇ.నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, డిఎస్పీ మెహర్ జయరాం ప్రసాద్, టౌన్ సి.ఐ. బాలకృష్ణ, సిబ్బంది, డిఇఇ వెంకటసుబ్బయ్య, జేఇలు శివరాంరెడ్డి, బాబూమియా, భారతీ, సుధ, శ్రీనివాసరావు, వైకాపా నాయకులు తోటకూర పరమేశ్వరరావు, బూడిద శ్రీను, కోటిరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల్లో అర్ధరాత్రి భారీవర్షం

# వర్షం వస్తే సముద్రంలా మురుగునీరు

**నంద్యాల క్రైం, జూలై 31, ప్రభాతవార్త:** నంద్యాల్లో గత అర్ధరాత్రి భారీవర్షం పడింది దాదాపు రెండున్నర గంటల పాటు వరుణదేవుడు తన ప్రతాపం చూపించారు. ప్రధాన రోడ్లలో మురుగునీరు చేరడం వల్ల సముద్రాన్ని తలపించాయి. 125 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన నంద్యాల్లో వర్షం వస్తే కుంటలు కుంటలుగా మారుతుంది. రోడ్లపై మోకాలిలోతు నీరు ఉంటుంది. ప్రధానంగా నంద్యాల పట్టణంలో ఆర్టీసి బస్టాండ్, హరిజనపేట, మున్సిపల్ ఆఫీసురోడ్డు, చామకాల్వ, శ్రీనివాసనగర్, పద్మావతినగర్‌లో ఉన్న రోడ్లలో వర్షపునీరు ఏరులై పారింది. అర్ధరాత్రి రాకపోకలకు అంతరాయం కలిగింది. దీనికి తోడుగా పవర్‌కట్ అయింది. చెట్లు, చామలు విరగడంతో కరెంటు స్థంబాలు పలుచోట్ల కూలిపోయాయి. రాత్రి పడిన వర్షానికి డ్రైనేజి కాల్వలోని నీరు రోడ్లపైకి వచ్చి పారాయి. చెడుకంపు, చెడువాసన




పట్టణమంతా వ్యాపించి ఉంది. రాత్రి పడిన వర్షం వల్ల ఉదయం 12 గంటల వరకు రహదారులన్ని జలమయం అయింది. టిటిడి కళ్యాణమండపం అవరణలో నీళ్లు వచ్చాయి. వివాహానికి వచ్చిన బంధువులను ట్రాక్టర్‌పై మెయిన్‌రోడ్డు కళ్యాణమండపానికి తరలించిన దృశ్యాలున్నాయి. రోడ్లు ఎత్తు లేకపోవడంతో వర్షం వస్తే కాల్వలో నీరు రోడ్లపైకి చేరుతుంది. ప్రధానరోడ్లు గుంతమయం అయ్యాయి. రోడ్లు ఎత్తులేకపోవడంతో వర్షప్రభావానికి రోడ్లవైపు వస్తున్నాయి. తరాలు మారిన ప్రభుత్వాలు మారిన నంద్యాల అభివృద్ధి చెందలేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. సుమారు 2.50 లక్షల జనాభా ఉన్న పట్టణంలో రోడ్లు సరిగాలేక ఈ ప్రభావం చూపుతున్నాయి. ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# రుషికొండ శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వై.వి.సుబ్బారెడ్డి



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

రుషికొండ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం ఉదయం విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర మిగతా 11లో



# పేదల పక్షాన్న నిలిచిన గొప్ప వ్యక్తి రావిశాస్త్రి




**ఆయన రచనలు ఎందర్నో ప్రభావితం చేసింది**

**-లోకంలో పాపపుణ్యాలు లేవు, వ్యాపారం మాత్రమే అని రావిశాస్త్రి చెప్పిన మాటల్లో ఇప్పటికీ నిజం వుంది**

**-రాచకొండ శత జయంతి వేడుకల్లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ**

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

విశాఖ ప్రజలకు సముద్రమంత విశాల భావాలుంటాయని, చాలా సుసంపన్నమైన కవితా మూర్తులను కన్నది విశాఖ అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ కొనియాడారు. ఆదివారం జిల్లాపరిషత్ జంక్షన్





సమీపంలో వున్న అంకోసాలో జరిగిన రాచకొండ విశ్వనాథ శాస్త్రి శత జయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ప్రశాంతమైన విశాఖలో నివాసం వుండాలని ఎక్కడెక్కడ నుంచి ప్రజలు వచ్చి ఇక్కడ స్థిరపడుతుంటారన్నారు. రావిశాస్త్రి రచలనకు ప్రభావితమై, నేను జీవన శైలి నేర్చుకున్నానన్నారు. రావిశాస్త్రి పేదల పక్షాన నిలిచిన న్యాయవాది అని వివరించారు. తెలుగువాడు కావడం వల్లే రావిశాస్త్రికి ప్రపంచ స్థాయి గుర్తింపు రాలేదన్న మిగతా 9లో

## వైసీపీలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**




ప్రభాతవార్త, విశాఖపట్నం/మాధవధార

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముస్లింలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యన కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. నగరంలోని ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పంజాబ్ హోటల్ కూడలి జీవీఎంసీ 53వ వార్డు వైసీపీ కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం ఉదయం ఆత్మీయ సత్కార సభ జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొన్నారు. వీరికి ఇస్లాం పద్ధతిలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్‌ఆర్ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలన్న తండ్రి ఆశయసాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముస్లింలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కార్యక్రమాన్ని జీవీఎంసీ 53వ వార్డు కార్పొరేషన్ బర్కత్‌అలీ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌లు కట్టుమూర్తి సతీష్, జియాని శ్రీధర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఫారూఖీ, మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ వైపే జనం మొగ్గు

**ఇప్పుడు ఎన్నికలొచ్చినా .. వైఎస్సార్‌సీపీ భారీ విజయం**

**-వెల్లడించిన జాతీయ సర్వే -పోలవరం టూర్లంటూ కోట్ల ధనం దుర్వినియోగం చేసిన చంద్రబాబు : ట్వీట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడి**



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

ఇండియా టీవీ దేశ్‌కి ఆవాజ్ పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీకి 19 లోక్‌సభ స్థానాలను, 133 నుంచి 175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని ప్రకటించిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన పలు అంశాలపై ట్వీట్టర్ వేదికగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు మరో ఛాన్సిస్తే పోలవరం పూర్తి చేస్తానని ప్రకటించడం విడ్డూరంగా వుందని, 14 ఏళ్లు సీఎంగా ఉండి పోలవరం గట్లపై గడ్డి కూడా పీకలేకపోయాడని ఆయన మండిపడ్డారు. అధికారంలో వుండగా మిగతా 11లో

## రావిశాస్త్రి రచనల ద్వారా

# భావి కవులకు బాట వేశారు

**రావిశాస్త్రి రచనలు యువతకు అవసరం**

**శత జయంతి వేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాదరావు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

రాచకొండ రావిశాస్త్రి తన రచనల ద్వారా భావి కవులకు బాట వేశారని, తన కవిత్వంలో రచనలో శిల్పం, భాష, భావం బావుకథ కనిపిస్తుందని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గా ప్రసాదరావు అన్నారు. రాచకొండ విశ్వనాథ శాస్త్రి శతజయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం జిల్లాపరిషత్ సమీపంలోని అంకోసా హాల్లో జరిగిన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావి రచనలు నేటి యువతకు ఎంతో అవసరమని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి రచయితలు, మేధావులు, మీడియా కృషిచేయాలని పిలుపునిచ్చారు. నేటి ఆధునిక యుగంలో యువత ఫేస్‌బుక్ తప్ప, బుక్ వైపు తమ ఫేస్‌ను తిప్పడం లేదని, రావి రచనలను తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఏ శాస్త్రంలో ఏముంది ప్రస్థానం అన్నారు శ్రీశ్రీ అని, అయితే సాహిత్యానికి ప్రయోజనం చేకూర్చింది రావిశాస్త్రి అని తెలిపారు. సినిమా, టీవీ ఇతర మాధ్యమాలు వచ్చిన మిగతా 11లో



## వైసీపీ మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం లేదనే వ్యాఖ్యలపై

# బహిరంగ చర్చకు సిద్ధమా!

**మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు సవాల్ విసిరిన తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత**




విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

వైసీపీ మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం లేదని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నిసిగ్గుగా చెప్పడాన్ని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తప్పుపట్టారు. మేనిఫెస్టోలో మద్యపాన నిసేధం లేదని అనకాపల్లిలో ప్రజా సభలో బహిరంగసభలో చెప్పగలరా అంటూ గుడివాడ అమర్‌నాథ్‌కు ఆమె సవాల్ విసిరారు. ఆదివారం రామ్‌నగర్‌లో వున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ మేనిఫెస్టోలో వున్న విషయాలన్నీ అబద్ధాలేనని.. ఇది ఒక చెత్త కాగితమన్నారు. టీడీపీ హయాంలో లిక్కర్ ఆదాయం మీద ఆధారపడలేదన్నారు. లిక్కర్ ఆదాయంపై ఆధారపడి పథకాలు ఇవ్వలేదన్నారు. అప్పుడు ఏడాదికి మద్యం ఆదాయం ఆరు వేలు కోట్లు మాత్రమేనన్నారు. ఇప్పుడు ఏడాదికి మద్యం మూడింతలు పెరిగిందని ఆమె వివరించారు. మద్యానికి టార్గెట్ పెట్టి మరి అమ్ముతున్నారని ఆమె వివరించారు. అనంతరం ఓ హోటల్‌లో మంత్రి అమర్‌నాథ్ వున్నారనే విషయం తెలుసుకున్న అనిత బృందం అక్కడ నుంచి బయల్దేరారు.

### అడ్డుకున్న పోలీసులు

మద్యపాన నిషేధం అంశంపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి అమర్‌నాథ్‌ను నిలదీసేందుకు, ఆయన ఉన్న హోటల్ వద్దకు బయల్దేరిన తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్, అరేటి మహేష్, రాష్ట్ర మిగతా 11లో

## సీజేఐ ఎన్‌వీ రమణకు ఘనస్వాగతం



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ జిల్లా పర్యటన నేపధ్యంలో ఆదివారం నగరానికి చేరుకున్న సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణకు జిల్లా అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. మధ్యాహ్నం 1.30 నిమిషాలకు విశాఖ విమానాశ్రయం చేరుకున్న సీజేఐకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, హైకోర్టు జడ్జీలు ఎ.వి.శేషసాయి, దుర్గాప్రసాద్, మాన వేంద్ర నాదరాయ్, హైకోర్టు రిజిస్ట్రార్ డి.వెంకటరమణ, దామోదరం సంజీవయ్య, లా కాలేజీ వీసీ ఎన్ సూర్యప్రకాష్‌రావు, స్థానిక జడ్జీలు తదితరులు పుష్పగుచ్చాలు అందించి ప్రధాన న్యాయమూర్తికి ఘనస్వాగతం పలికారు. అనంతరం సీజేఐ పైడి భీమవరంలో జరిగే కార్యక్రమంలో హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్ళారు.

# వంజంగి కొండలు..హిమ శిఖరాలు

**పర్యాటకులను తన్మయం చేస్తున్న మంచు అందాలు.. సూరీడు అందాలు**

పాడేరు, జూలై 31, ప్రభాతవార్త:

పాడేరు మండలం వంజంగి హిల్స్ కశ్మీర్‌లోయలో కనిపించే హిమ శిఖరాలను తలపిస్తూ పర్యాటకులను తన్మయానికి గురిచేస్తూ ఉన్నాయి. వంజంగి కొండలు పైకి ఎక్కి చూస్తే విమానంలో విహరిస్తూ మంచు అందాలను తిలకించే అనుభూతిని ఇస్తున్నాయి. ఆదివారం తెల్లవారు జాము నుంచే హిమ శిఖరాలు మాదిరిగా మంచు కొండల మధ్య నుంచి వెళుతూ ఉన్న దృశ్యాలు చూసిన వారికి వింత అనుభూతి ఇచ్చాయి. హిమ శిఖరాలు మధ్యలో మనం ఉన్నట్టు అనుభూతిని ఇవ్వడమే కాకుండా అదేసమయంలో మేఘాలను చీలు ఁచ కుంటూ వచ్చే సూర్యుడు కాంతులు, వెలుగులు వస్తున్న ప్రకృతి రమణీయ దృశ్యాలు ఎంతగానో చూపరులకు ఆకట్టు కున్నాయి. మన్యంలో చలికాలం సమీపస్తున్న కొలదీ



ఎన్నో అందమైన దృశ్యాలు కనిపిస్తూ పర్యాటకులను స్థానికులను ఈ వంజంగి హిల్స్ కట్టిపడేస్తూ ఉంటాయి. ప్రకృతి ప్రసాదించే ఇటువంటి దృశ్యాలను తిలకించడానికి వేలాది మంది పర్యాటకులు తరలి రానున్నారు. ఏదిఏమైనా ఆదివారం వంజంగి హిల్స్ హిమ శిఖరాలను తలపిస్తూ అందరినీ ఆకట్టు కుంది.



## ఆర్కేబీచ్‌లో నలుగురు ఇంటర్ విద్యార్థుల గల్లంతు



**- అందరిని రక్షించి ఒడ్డుకు చేర్చిన సందర్శకులు**

**- ఒకరి పరిస్థితి విషమం... ఆస్పత్రికి తరలింపు**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా పూడిమడక బీచ్‌లో విద్యార్థులు గల్లంతైన ఘటన మరువక ముందే విశాఖ ఆర్కే బీచ్‌లో యువకుల గల్లంతు కలకలం రేపింది. నలుగురు యువకులుమిగతా 11లో

## తహాశీల్ధార్‌కు వినతిపత్రం ఇద్దాం,, రండి టిడిపి నాయకులు కొప్పిశెట్టి పిలుపు

నక్కపల్లి, జూలై 31 ప్రభాతవార్త

రేషన్ వ్యవస్థను నిర్వీర్యంచేస్తున్న రాష్ట్రప్రభుత్వవైఖరిని నిరశిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోఅన్నితహసిల్ధార్ కార్యాలయాలలో వినతిపత్రాలు అందచేయనున్నట్లు ఆపార్టీ నాయకులు కొప్పిశెట్టివెంకటేష్ తెలియచేసారు. తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు రేషన్‌బియ్యం ప ంపిణీలో మోసం రేషన్‌కార్డులు తొలగింపు నాణ్యతలేని వస్తువుల పంపిణీ రేషన్‌కోటాలో కోత, రేషన్‌షాపులో ఇచ్చే కందిపప్పు, పంచదారల ధరలు పెంపు, రేషన్‌బియ్యం అక్రమరవాణా ఉచిత బియ్యాన్ని అందరికీ పంపిణీచేయాలని డిమాండ్‌చేస్తూ టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహశీల్ధార్ కార్యాలయాలలో వినతిపత్రాలు అందించడంలో భాగంగా నక్కపల్లి తహసిల్ధార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసేందుకు టిడిపి కుటుంభసభ్యులంతా ఉదయం 9 గంటల సమయానికల్లారావలసిందిగా ఆ పార్టీ నాయకులు కొప్పిశెట్టివెంకటేష్ ఈ సంధర్భంగా తెలియజేశారు.

## శ్రీగోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర మహోత్సవాలకు సంబందించిన ఏర్పాట్లు పూర్తి

నక్కపల్లి, జూలై 31 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రిపర్వతంపై స్వయంవక్తగవె ంచేసిఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం శ్రీగోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర మహోత్స వములకు సంభందించి ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయప్రధాన అర్చకులు గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం ఆలయంలో నిత్యఆరాధనలు పూర్తిచేసిన తరువాత ఉదయం 8గంటలకు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ఉత్స వమూర్తులకు ముందుగా పంచామృత అభిషేకం నూతనవస్త్ర అలంకరణలు తదుపరి శ్రీగోదాసహస్రనామ కుంకుమార్చన అష్టోత్తరశతనామార్చనలు తిరుప్పల్లాండు తిరుపళ్ళెన్ని తిరుప్పావై పాశురాలతోనూ ఉపదేశరత్నమాలై కోయిల్ తిరువాయిమెంజి నాలాయిర సేవాకాలములు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం విశేషప్రసాద నివేదనలు, తీర్ధగోష్టిప్రసాదవినియోగాలతో కార్యక్రమాలు పూర్తవుతాయని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలోఅర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు పీసపాటి వెంకటశేషాచార్యులు భాగవతంగోపాలాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలం ఎస్‌ఎఫ్‌ఐ నూతనకమిటీ ఎన్నిక

నక్కపల్లి, జూలై 31 ప్రభాతవార్త



నక్కపల్లిలో ఆదివారం సీఐటియూ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మాజీనాయకులు ఎంరాజేష్‌ఆధ్వ ర్యంలో విద్యార్థుల సమస్యలు మీద నక్కపల్లి బిసిహాస్టల్‌కు నూతన భవనం ఏర్పాట్లుచెయ్యాలని డిగ్రీ కళాశాలకు నూతనభవనం భోదన, భోద నేతర సిబ్బందిని నియమించాలని కెవీ బీవీ హాస్టల్‌నందు మౌళిక సదుపాయాలు కల్పించాలని సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా నక్కపల్లి మండలం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని ఎన్నుకోవడంజరిగింది. అధ్యక్షులుగా వాసుపల్లి ప్రకాష్, కార్యదర్శిగా గదులరాజు అలాగే 11మందికమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. వీళ్ళకు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులుఎంరాజేష్ విశాఖసిటీకమిటీ సభ్యులు గరికినసాయికుమార్ అభినందనలు తెలియచేసారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో విద్యార్థుల సమస్యలకోసం కృషిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైలపల్లిజగదీష్, జయదేవా, చోడిపల్లికార్తీక్ ,కొవిరిదుర్గాప్రసాద్, వాసుపల్లివెంకటేష్, కొవిరిప్రసాద్, వంకాశ్రీరామ్, యజ్జలచక్రి, కారేదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘం పటిష్టంతో ఐకమత్యంగా ఉండాలి



పాయకరావుపేట, జూలై 31 ప్రభాతవార్త

ఎపియుడ్లజె పాయకరావుపేట ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఆదివారం స్థానిక కార్తికేయ విద్యాసంస్థ వద్ద ఆసంఘం అధ్యక్షులు కుందూరురాణా ఆధ్వర్యంలో జరిగింది. కుందూరు రాణానూతన ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా నియమితులైన తరుణంలో నిర్వహించిన తొలిసమావేశంలో రాష్ట్రకార్యదర్శి చింతకాయల కిషోర్, జిల్లా మాజీ ఎక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు ముద్దారాజు, పేట ప్రెస్‌క్లబ్ గౌరవఅధ్యక్షులు బిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి దాసరి శ్రీనివాస్‌కుమార్ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సంఘం పటిష్టంగా ఐకమత్యంతో ఉంటే ఎటువంటి సమస్యలనైనాసునాయాసంగా సాధించ గలమన్నారు. తరతమ భేదాలు లేకుండా కలిసికట్టుగా మెలగాలన్నారు. ఎపియుడ్లజె సంఘం ఎంతో బలమైనదన్నారు. విధి నిర్వహణలో కన్నుమూసిన విలేకరులనుసంఘం మాత్రమే ఆదుకుందన్నారు. కష్టకాలంలో ఉన్న సభ్యులకు సంఘం చేదోడు వాదోడుగానిలుస్తుందన్నారు. తలెత్తిన అనేక సమస్యలపై పలువురు మీడియాప్రతినిధులు సంఘం నాయకుల దృష్టికి తీసుకురావడంతో ఆ విషయాలపై నాయకులు స్పష్టమైన సమాధానాలతో సందేహాలను నివృత్తిచేశారు. విలేకరుల బాధ్యతలు విలువలు నడవడిక తదితర అంశాలపై సమావేశంలో మాట్లాడారు. అనంతరం సంఘం నాయకులను శాలువాలతో సత్కరించారు.

## సమరసత పౌండేషన్ జిల్లా సమావేశం

పాయకరావుపేట రూరల్ జూలై 31 ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా సమరసతపౌండేషన్ జిల్లా సమావేశం ఆదివారం పాయక రావుపేట మండలంలో జరిగింది. జూలై మాసంలో జరిగిన ఇంటింటా ధర్మ ప్రచారం సామూహిక హారతి కార్యక్రమం ప్రత్యేకపూజలు వాటిపై చర్చించారు. ఆగష్టు నెలలో చేయవలసిన గ్రామసం దర్శన కార్యక్రమంపట్ల మాట్లాడుకు న్నారు. ప్రతిగ్రామంలోనూ గ్రామధార్మిక జట్టును చూడటం లేకపోతే నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ధర్మప్రచారక్ ఆడారిగంగాధర్, విహెచ్‌పిప్రాంతనేతలు శ్రీహరిరాజు, జిల్లాకమిటీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట మండలకన్వీనర్ జగతా శ్రీనువాస్ ఆధ్వర్యంలో జిల్లాకమిటీ సబ్ డివిజన్ కమిటీ సభ్యులకు శ్రీసత్యనారాయణస్వామి మెమొంటో, జైశ్రీరామ్ కాషాయి కండువాలతో సత్కరించారు.

## 3న స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఇండిస్ట్రియల్ కస్టమైజ్ట్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఇంస్టా కర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫ్లిప్కార్ట్) కంపెనీతో ఈనెల 3వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణత నుంచి ఏదైనా డిగ్రీ లేక డిప్లమా లేక ఐటీ, ఏదైనా ఇంటర్ క్వాలిఫికేషన్ వున్నవారు అర్హులన్నారు. 18-45 సంతవ్సరాల వయసు మధ్యగల వారిని మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగి వున్న యువకులు ద్విచక్ర వాహనం కలిగి వుండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు విశాఖ దొండపర్తిలో వెంకటరాజు నగర్‌లో వున్న కార్యాలయానికి ఉదయం 9 గంటలకు వారి సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. అభ యర్ధులకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఎల్ఎల్ఆర్ వున్న యువకులకు వారి స్కిల్‌ను బట్టి వేతనం నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువత అప్‌డేటెడ్ రిస్యూమ్, సర్టిఫికెట్ స్ తో హాజరు కాగలరని మరిన్ని వివరాలకు 9292553352 రమేష్‌నాయుడు నెంబరును సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలియజేశారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ ధర్మశ్రీ జన్మదిన వేడుకలు

చోడవరం, జూలై 31, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకలు చోడవరం నియోజకవర్గంలో ఘంనగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ కుటుంబ సమేతంగా తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వెళ్లారు. ద్వితీయ శ్రేణి కార్యకర్తల ఆధ్వర్యంలో చోడవరం పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. భారీస్థాయిలో మందుగుండు సామాగ్రి కాల్చారు. అనంతరం పేదలకు బట్టలు పంపిణీ చేశారు. చోడవరం పంచాయతీ కార్యాలయంలో సర ్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి ధర్మశ్రీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. అలాగే రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. నియోజకవర్గ స్థాయిలో బుచ్చియ్యపేట, రావికమతం, రోలుగుంటలలో ఘనంగా ధర శ్రీ జన్మదిన వేడుకలు జరిపి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏడువాక సత్యారావు, జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ, బొడ్డేడ సూర్యనారాయణ, వైస్‌ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు, సర్పంచ్ మూడెడ్ల శంకరరావు, పతివాడ అప్పారావు, వార్డుమెంబరు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూబాబు, దొడ్డి వెంకటరమణ, పుల్లేటి వెంకటేష్, చందు రాంబాబు, అన్నపూర్ణ, వార్డుమెంబర్ గునూరు రాజు, హారిక రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, గునూరు రామకృష్ణ, బొడ్డు శ్రీరామ్మూర్తి, బండి శ్రీను అధిక

## గాజువాకలో ప్రారంభమయిన పావనీస్ బెస్ట్ విజన్ కంటి ఆసుపత్రి





గాజువాక, జులై 31, ప్రభాతవార్త.

గాజువాక కూడలిలో డా.పావనీస్ బెస్ట్ విజన్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మం త్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, హీరో సుమన్, గవర్నర్ ఉప కార్యదర్శి డా.వీఎస్ రావు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, జబర్దస్త్ సత్తిపండు విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆపరేషన్ ధియేటర్, వార్డు స్, డాక్టర్ చాంబర్లు, ఏపీడీ, ఆప్టికల్స్ ఇతర డిపార్టుమెంటులు ప్రారంభించారు. ఈ సందర్బంగా అతిథులు మాట్లాడుతూ ఆసుపత్రి అంటే దేవాలయంతో సమానమని అందరికి అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలని కోరారు. డాక్టర్ పావనీ, డాక్టర్ చిన్నలను అభినందించారు. సంస్ధ ప్రతినిధులు నూకరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రముఖ మొబైల్ రిటైల్ సంస్థ హల్లో మొబైల్ గాజువాకలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం

గాజువాక, జులై 31, ప్రభాతవార్త.



అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రముఖ మొబైల్ రిటైల్ సంస్ధ హల్లో మొబైల్స్ ఇప్పుడు గాజువాకలో భారీ ఆఫర్లతో సరికొత్త హంగులతో ఎస్‌బీఐ ఎదురుగా గాజువాకలో ఆదివారం ఘనంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమయింది. ఈ సందర్బంగా నిర్వాహాకులు మాట్లాడుతూ ఫోన్ కొంటే 5వేల రుపాయలకే ఎల్ఈడీ టీవీ, కొన్ని మొబైల్స్ పై 50శాతం వరుకు డిస్కౌంట్‌లు ఇస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా అభయం అనే పేరుతో కస్టమర్స్‌కు మరింత దాని పూర్తి బాధ్యత ఒక ఏడాది పాటూ తమ సంస్ధ చూసుకుంటుందని వికాస్, సంతోష్, సంగీతలు తెలిపారు. షోరుంకు వచ్చిన ప్రతీ ఒక్కరికి స్క్రాచ్ కార్డులో వచ్చే బహుమతులు కూడా తమ సొంతం చేసుకోవచ్చని అన్నారు

## పేద మహిళలకు చీరల పంపిణీ



లంకెలపాలెం, జులై 31, ప్రభాతవార్త.

జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ జన్మదినం సందర్బంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం గొల్లపేట గ్రామంలో పేద మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు, ఇల్లపు వరలక్ష్మీ, మొల్లి ముత్యాలనాయుడు, దల్లి గోవింద్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు వార్డు ప్రజలు రౌతు శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ కాలనీగా అవార్డు దిక్కించుకున్న వెంకటేశ్వరకాలనీ

గాజువాక, జులై 31, ప్రభాతవార్త.



గాజువాక ప్రాంతంలో ఉత్తమ కాలనీ అవార్డును షీలానగర్ దగ్గర వెంకటేశ్వరకాలనీ దక్కించుకుంది. ఈ అవార్డును కాలనీ ప్రెసిడెంట్ వీర్రాజు, కాలనీ సెక్రటరీ పార్వ తీశంలు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలం, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఏఎంహెచ్ఓ కిరణ్‌కుమార్‌లు చేతుల మీదుగా అందుకున్నారు. వాయిస్ ఆఫ్ గాజువాకలో కార్యక్రమంలో కాలనీవాసులు రామకృష్ణ, శ్రీనివాసు, ఎర్రాజీ, టీవీఎస్ఎన్ ప్రసాదు, అప్పన్నబాబు, చంద్రినాయుడు, నరసింహం, జనార్దన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్‌కు అభినందనలు




గాజువాక, జులై 31, ప్రభాతవార్త.

పశ్చిమనియోజకవర్గంలో 60వ వార్డు కార్పొరేటర్ అయిన డాక్టర్ పీవీ సురేష్ స్టాండిగర్ కమిటీ చైర్ పర్స న్‌గా మొదలైన సందర్బంగా హనుమాన్ సంజీవ్‌కాలనీ గ్రామ పెద్దలతో శాలువాతో పూలమాలలతో సత్కరించి అభినందించి మరెన్నో ఉన్నత శిఖరాలకు మరెన్నో ఉన్నత శిఖరాలకు మరెన్నో పదవులు ఆశించి చేయాలని మనస్పూర్తిగా తెలియజేస్తూ హనుమాన్ సంజీవ్‌కాలనీ గ్రామంలో పలు సమస్యలు తెలియజేస్తూ కమ్యూనిటీ హాలు కాలువలు రోడ్లు మరమ్మత్తులు చేయించాలని వినతిపత్రం అందజేస్తూ గ్రామ ప్రెసిడెంట్ పుల్లేటి కుర్తి సూర్యారావు, వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ యూనస్, హానర్‌బల్ ప్రెసిడెంట్ కొం ద్ర రమణ, ట్రెజరర్ మతం మంగరాజు, పీఎంఆర్ రాంబాబు కమిటీ మెంబర్ రీస్ రాంబాబు వినతిపత్రం అందజేయడం జరిగింది.

## బిఎల్‌సి ముసుగేసి అక్రమ భవన నిర్మాణాలు

### - జివియంసి పరిధిలో భారీ అక్రమాలు- చోద్యం చూస్తున్న అధికారులు

పరవాడ, జూలై 31, ప్రభాతవార్త



జివియంసి పరిధిలో గల 79వ వార్డులో అక్రమ నిర్మాణాలు పేరిగిపోతున్నాయి. వీటిపై చర్యలు తీసుకోవల్సిన అధికారులు పక్కదారులు చూస్తు ఉండడంతో నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. 79వ వార్డులో ప్రధానంగా దేశపాత్రునిపాలెం, జాజులవానిపాలెంలలో అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు. జివియంసి పరిధిలో ఇళ్లు నిర్మించాలంటే ముందుగా టౌన్ ప్లానింగ్ నుంచి అన్ని అనుమతులు పొంది ఇంటి నిర్మాణం ప్రారంభించాలి. నిర్మాణానికి జివియంసి రేట్లును బట్టి బిల్డింగ్ ఫీజు చెల్లించాలి. అటువంటివి లేకుండా అనధికారికంగా భవనాలు నిర్మాణం ఇక్కడ సాగిస్తున్నారు. అనధికారకంగా సాగిస్తున్న భవనాలకు బిఎల్‌సి తీసుకుంటామని అంటు కాలయాపన చేస్తు భవన నిర్మాణాలు సాగిస్తున్న సంఘటనలు ఇక్కడ ఉన్నాయి. బిఎల్‌సి కేవలం ధారిద్ర రేఖకు దిగువున ఉన్న వారు 60 గజాల లోపు ఉన్న ఇంటి నిర్మాణాలకే టౌన్ ప్లానింగ్ అధికారులు మంజూరు చేస్తారు. ఇక్కడ మాత్రం నిబంధనలు గాలికి ఓదిలివేయడంతో జివియంసి రావల్సిన లక్షలాది రూపాయల బిల్డింగ్ ఫీజులు రాకుండా పోతున్నాయి. జివియంసి పరిధిలో టౌన్ ప్లానింగ్‌లో సిబ్బంది కూడా పెరిగారు. అక్రమ నిర్మాణాలపై నిరంతరం నిఘా కూడా ఉంటున్న సమయంలో అక్రమ నిర్మాణాలు మాత్రం అగడం లేదు. వార్డు సచివాలయ సిబ్బంది మొక్కుబడిగా ఆక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయడం ఆనక మరళా తిరిగి ఇక్కడ అక్రమ భవనాల నిర్మాణం కొనసాగించడం పరిపాటిగా మారింది. ఇప్పటికైన సరే జివియంసి అధికారులు 79వ వార్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడితే జివియంసికి ఆదాయం రానుంది. టౌన్ ప్లానింగ్ రూల్సుకు విరుద్దంగా భవనాల నిర్మాణం సాగకుండా కూడా ఉంటుందని ఇక్కడి స్ధానికులు చెబుతున్నారు. ఏదిమైనప్పటికి అక్రమ నిర్మాణాలు జరగకుండా మొదటే వాటిని నిలుపుదల చేయాలని పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులను కోరుతున్నారు.

### అనధికార నిర్మాణాలపై ప్లానింగ్ సెక్రటరీ కృష్ణ వివరణ:

79వ వార్డులో అనధికార నిర్మాణాలపై ప్లానింగ్ సెక్రటరీ కృష్ణను వివరణ కోరగా అనధికార భవన నిర్మాణాలను నిలుపుదల చేశామని అన్నారు. బిఎల్‌సి అనుమతులు కూడా లేవని నిబంధనలకు విరుద్దంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు కోసం తమపై అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని అన్నారు.

## పరవాడకు తహశీల్దార్‌ను నియమించరూ




పరవాడ, జూలై 31, ప్రభాతవార్త

మండలంలో పర్మినెంటు తహశీల్దార్ లేక పరిపాలన కుంటుపడుతోంది. మండల వ్యాప్తంగా గత నెల రోజులుగా ఇన్‌చార్జి తహశీల్దార్ విధులు నిర్వహించడంతో పలు ప్రజా సమస్యలు పెండింగ్‌లో పడిపోగా ప్రభుత్వ భూములు, వాగులు, గెడ్డల ఆక్రమణ కూడా పెరిగిపోయాయి.మండల వ్యాప్తంగా గత నెలరోజులుగా అనేక గ్రామాల్లో గెడ్డ వాగులు,ప్రభుత్వ భూముల ఆక్రమణలుకు అంతే లేకుండ పోయింది. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ బివి రాణి సాధారణ బధిలీల్లో భాగంగా చీడికాడ మండలానికి బదిలీపై వెళ్లిపోగా పాడేరు తహశీల్దార్ ప్రకాశరావును పరవాడ తహశీల్దార్‌గా నియమించారు. ఎయస్ఆర్ జిల్లా కలెక్టర్ పాడేరు తహశీల్దార్‌ను విధుల నుండి రిలీవ్ చేయకపోవడంతో అయన ఇక్కడకు రాలేకపోయారు. దీంతో అచ్యుతాపురం తహశీల్దార్‌కు పరవాడ మండల తహశీల్దార్‌గా అదనపు భాద్యతలు అప్పగించారు. ఇటీవల అచ్యుతాపురం మండలంలో కూడా పని భారం ఎక్కువ అవడంతో అయన పరవాడ మండలంపై దృష్టిపెట్టలేకపోతున్నారని ఇక్కడి సిబ్బంది అంటున్నారు. పారిశ్రామికంగా అతి ప్రాధాన్యత ఉన్న పరవాడ మండలంలో శాస్విత తహశీల్దార్ విధులు చేపట్టవల్సి ఉంది. పారిశ్రామిక ప్రాంతం కావడం తరుచు ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతు ఉండడంతో ప్రమాదం జరిగిన పరిశ్రమల్లో సహాయక చర్యలు చేపట్టడానికి, ప్రమాదాలకు గల కారణాలు ఉన్నతాధికారులకు చేరవేతకు ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్‌లు కీలకంగా వ్యవహరించేవారు. మండలంలో కోట్లాది రూపాయాల విలువైన భూముల రక్షణకు కూడా గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్‌లు చర్యలు కూడా చేపట్టారు. గత తహశీల్దార్ బివి రాణి కూడా ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలను అరికట్టేవారు. ఆక్రమణదారులపై ఖటిన చర్యలు తీసుకుని వాటిని రక్షించే వారు. అయితే ఇప్పుడు పరవాడ తహశీల్దార్ సమీపంలోనే కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు, గెడ్డ వాగులు ఆక్రమణలు మండలంలో పలు గ్రామాల్లో కూడా ఆక్రమణలు పెరిగిపోయాయని వీటి తొలగింపు అనివార్యమని అక్కడి సిబ్బంది అంటున్నారు. రెవెన్యు సిబ్బంది భూ ఆక్రమణలు అడ్డుకుంటున్న ఆక్రమణదారులు వారి పనివారు చేసుకుంటున్నారు. పరవాడ నూతన తహశీల్దార్ నియామకంపై అనకాపల్లి డివిజినల్ రెవెన్యు అధికారిని ఫోన్ ద్వారా వివరణ కోరడానికి ప్రయత్నించగా అయన అందుబాటులోకి రాలేదు

## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా శివాజి

పరవాడ, జూలై 31, ప్రభాతవార్త



స్థానిక ఎపియుడబ్ల్యుజె ప్రస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా అద్యక్షునిగా రాజ్ న్యూస్ రిపోర్టర్ శివాజి ఎన్నిక అయ్యారు. ఆదివారం ఎపియుడబ్ల్యుజె మండల కార్యాల యంలో జరిగిన ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అందరు ఏకగ్రీవంగా అద్యక్షునిగా శివాజిని, కార్యదర్శిగా భారత్ న్యూస్ రిపోర్టర్ చందును ఎన్నుకు న్నారు. ఈసందర్భంగా నూతన అద్యక్షునిగా ఎన్నికైన శివాజి మాట్లాడుతు పరవాడ ప్రస్ క్లబ్‌కు అను భందంగా ఉంటున్న తాము యూనియన్ నిభందనలు మేరకు పనిచేస్తానని అన్నారు. సభ్యుల అభ్యు న్నతికి పనిచేస్తానని అన్నారు. ఈ ఎన్నికలు జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు రవి, స్థానిక ప్రస్ క్లబ్ అద్యక్షులు చిరికి లోకేష్ ల ఆద్వర్యంలో నిర వ్వహించగా ప్రింట్ మీడియా రిపోర్టర్లు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు నాని,నాగరాజు,రమేష్, తదితరులుతోపాటు ప్రింట్ మీడియా రిపోర్టర్లు సన్యాసి రావు, పివిరమణ, అనీల్ కుమార్ చౌదరి , విశ్వనాథ్,తదితరులు పాల్గొన్నారు


## పందుల పెంపకందారులంటే అధికారులకు భయమా

### లేక లాలూచీపడుతున్నారా.... ప్రజల్లో పలు సందేహాలు



పాయకరావుపేట, జూలై 31 ప్రభాతవార్త

గత దశాబ్ధన్నరకాలం నుంచి పాయకరావుపేటలో పందులు వీరవిహారం చేస్తున్నాయి. ఈ పందులదాడులవల్ల కొంతమంది మనుష్యులు చనిపోయారు. మరికొంతమంది గాయాలు తగిలినసంఘటనలు ఉన్నాయి. ఇంకొంతమందికి రోగాలు అంటుకుంటున్నాయి. ఇంతటి హానికరమైనఈ పందులు పాయకరావు పేటలో స్వెరవిహారం చేస్తుంటే అధికారులకు ఏమాత్రం పట్టడంలేదు.ఎందుకు ఇలా జరుగుతుంది. అధికారులకు పందులపెంపకందారులంటే భయమా! లేక వాళ్ళుఇచ్చే డబ్బులకు అధికారులు పందులపెంపకందారులకు సలాం కొడుతున్నారా... అన్నఅనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. ఎమ్మెల్యే ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాలను సైతంపందులపెంపకందారులు లెక్కచేయడం లేదంటే ఈపందులపెంపకందారులు ఆర్ధికంగా ఎంతస్థిరపడిపోయారో ఇట్టేఅర్ధంచేసుకోవచ్చు. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట శ్రీలక్ష్మీధియేటర్‌వెనుక పందులపెంపకందారులు స్థలాలు కొనుగోలు చేసుకుని అక్కడే ఇల్లుకట్టుకుని పందులపెంపకంకూడా ఆప్రాంతంలోనే పబ్లిక్‌గా చేస్తున్నారు. సుమారు 2వేలకు పైగా పందులస్థావరాల్లో ఉంటున్నాయి. వీటి ఆహారంకొరకు పందుల పెంపకందారులు ఊరుమీదకు వదిలేస్తున్నారు. ఈ పందులు రోడ్లమీద వెళ్ళే వాహనదారులకు సడన్‌గా అడ్డంగా వస్తుండటంతో దీంతో వాహనదారులు పల్టీలు కొట్టి గాయాలబారిన పడి ఆసుపత్రుల్లోచేరుతున్నారు. కొంతమందికి కాళ్ళుచేతులు విరిగిపోయిన సంధర్భాలు కూడా ఉన్నాయి. పిల్లలను పెట్టిన పందులు ఆప్రక్కగా మనుష్యులు ఎవరైనా వెళితే వాళ్ళను తరిమితరిమివెంటాడి మరీకరుస్తున్నాయి. ఈపందులు చేసిన గాయాలవల్ల కొంతమంది చనిపోయిన సంధర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో ఆపదవచ్చినప్పుడల్లా ప్రజలు పంచాయితీ వద్దకు వెళ్ళి మొరపెట్టుకోవడం అధికారులు పందులపెంపకందారులనుపిలిచి వార్నింగ్‌లు ఇవ్వడం రెండుమూడురోజులు పందులను బైటకు వదలకుండా పందులపెంపకందారులు జాగ్రత్తలు తీసుకోవడం మళ్ళీయధావిదిగా పందులను వదిలెయ్యడంపరిపాటిగా జరుగుతుంది. ఇక్కడ అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాస్థాయిఅధికారులు సైతం ప్రజల పిర్యాదులు చేయడం పలుమార్లు జరిగింది. ఈపిర్యాదులపై జిల్లాపంచాయితీఅధికారి కొద్దిరోజుల క్రితం స్పందించి విచ్చలవిడిగా తిరుగుతున్న పందులనుపట్టుకునే కార్యక్రమం పంచాయితీ సిబ్బంది చేపట్టారు. అయితే పందులపెంపకందారులు పందులను పట్టుకుంటున్న పంచాయితీ సిబ్బందిపై దాడులుచేసి గాయపరిచారు. ఈవిధంగాఅనేకసార్లు అధికారుల ఆదేశాలు జారీచేయడం సిబ్బంది పందులు పట్టుకోవడం పందులనుపట్టకుంటున్న సిబ్బందిపై పందుల పెంపకందారులు దాడులుచేయడం చాలాసార్లు ఇక్కడజరుగుతుంది. పందులపెంపకందారులు కేసులు పెట్టడంతో భయపడిన ఉన్నతస్థాయి అధికారులు చేతులెత్తేసి పందులపెంపకందారులను పట్టించుకోవడం మానేసారు.దీంతో పందుల పెంపకందారులకు అడ్డూఅదుపూ లేకుండా ఇటీవల కాలంలో విచ్చలవిడిగా పందులను వీదుల్లోనికి వదిలేస్తున్నారు. చిన్నపిల్లలను పందులు అడ్డగిస్తుండటంతో తల్లిదండ్రులు భయాందోళనలు వక్తంచేస్తున్నారు. ఈనేపధ్యంలో అధికారులు పందులపెంపకందారులకు భయపడుతున్నారా... లేక వాళ్ళు ఇచ్చేమామూళ్ళకు అలవాటుపడివారిని మరింతగా ప్రోత్స హిస్తున్నారో అన్న అనుమానాలు తొంగిచూస్తున్నాయి. పందులపెంపకందారులు బైట కూలీలమాదిరిగా కనిపించినా పందుల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంతో దర్జాలు చేస్తూ ఇతరుల జీవితాలతో ఆడుకుంటూ వారుమాత్రం దర్జాగా జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కొత్తగా పాయకరావుపేట వచ్చిన ఈవోచంద్రశేఖర్ కూడా పందుల ఆగడాలపైదృష్టిసారించలేదు. అసలే వర్షాకాల ం ఈ పందుల వల్ల గాయాలే కాదు జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉంది. అందువల్ల అధికారులు విచ్చలవిడిగా తిరుగుతున్న ఈ పందులకు కళ్ళెం వేయాలనిప్రజలు కోరుతున్నారు.



# మద్యం నిషేధంపై అమర్‌నాథ్ పిల్లి మొగ్గలు

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

వైసీపీ అధికారంలోకి రావడానికి మద్య నిషేధాన్ని చేస్తానని వాగ్దానం చేసిన జగన్‌రెడ్డి ఇప్పుడు దాన్ని తుంగలో తొక్కి వేసి కోట్లాది రూపాయలను ఆదాయ వనరులుగా చేసుకుని ఆడబిడ్డల పుస్తుల తాడును కూడా తంపేసే విధంగా ప్రవర్తిస్తున్నాడు అని మాజీ శాసన మండలి సభ్యులు, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. మంత్రి అమర్‌నాథ్ మద్యనిషేధం మా మేనిఫెస్టో లేదని చెప్పడం దయ్యాలు వేదాలు వర్ణించడం విధంగా ఉందని నాగజగదీష్ అన్నారు. ఓట్ల కోసం మద్యనిషేధాన్ని దశలవారీగా రద్దు చేసి ప్రజలకు ముఖ్యంగా మహిళలకు న్యాయం చేసి తీరుతానని కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతుందని మానవ సంబంధాలు ధ్వంసమై పోతున్నాయని అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో రద్దు చేసి మద్యాన్ని ఫైవ్ స్టార్ హోటల్‌కి పరిమితం చేస్తామనని చెప్పిన పెద్దమనిషి ఇప్పుడు ఎని ్నకల మేనిఫెస్టో లేదని చెప్పడం అమ్మకు అన్నం పట్టలేని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేస్తాను అన్న తీరులో అమర్‌నాథ్ పలుకులు ఉన్నాయని అన్నారు. ముందు నుంచి అబద్దాల దగా, మోసం వీరి నిత్యం జీవితంలో భాగమైపోయాయి అని వర్గాల వారిని ఎలా మోసం చేయాలని పేద ప్రజలను ఎలా దోచుకోవాలి అని ఇసుక, గ్రావెల్, మట్టిని దొంగ మార్గంలో ఎలా దోపిడి చేయాలని భూకబ్జా చేయడం కొండల పిండిని చేయడం అమర్‌నాథ్ వైసీపీ నాయకులు దురాగతాలు అన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెత్తపై పన్ను వెయ్యమని విలువ ఆధారిత ఇంటి పన్ను వెయ్యమని 200 యూనిట్లు పైగానే కరెంటు పేద ప్రజలకు ఉచితంగా ఇస్తానన్న మాట, ఆర్టీసీ బస్సు రేట్లు పెంచమని అన్నారు. కానీ ప్రజా వ్యతిరేక విధానాలు మేనిఫెస్టోలో ఉన్నాయా అమర్నాధ్ ఇప్పటికైనా మీ స్థాయికి తగ్గ మాట్లాడితే బాగుంటుందని అన్నారు. మసిపూసి మారేడుకాయ చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే భవిష్యత్తులో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడి మురళి, మల్ల గణేష్, దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో కృష్ణారావు సేవలు ప్రశంసనీయం

## నాలుగు దశాబ్దాల పాటు విధి నిర్వహణలో అంకితభావం

## ఘనంగా సత్కరించిన డాక్‌యార్డ్ ఉద్యోగుల సంఘం



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

రోణ రంగంలో లావేటి కృష్ణారావు అందించిన సేవలు ప్రశంసనీయమని నేవల్ డాక్‌యార్డ్ కేటీబీ సంఘం గౌరవ అధ్యక్షుడు అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. ఆదివారం ఇక్కడ ఎన్ఏడి సమీపాన మేఘాద్రి పేటలో ఉద్యోగులు సంఘం సమావేశంతో పాటు కృష్ణారావు అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా గంట్ల శ్రీనుబాబు పాల్గొని మాట్లాడుతూ డాక్‌యార్డ్ వెపన్ డిపార్ట్మెంట్‌లో నాలుగు దశాబ్దాలు సుదీర్ఘకాలం పాటు అంకితభావం, క్రమశిక్షణతో సేవలందించిన కృష్ణారావు విధి నిర్వహణలో ఉన్నత పురస్కారాలు ఎన్నో పొందారన్నారు. ఉద్యోగుల సంఘం యూనియన్ నేతగా సొసైటీ డైరెక్టర్‌గా కూడా అందించిన సేవలు మరపురాని వన్నారు. రక్షణ రంగంలో పనిచేసే అదృష్టం కొంతమందికే లభిస్తుందని కావున అటువంటి వారు దానిని అరుదైన అవకాశంగా భావించి సేవలు అందించాలని అన్నారు. పదవీ విరమణ అనంతరం మరిన్ని మార్గాల్లో సేవలు అందించే విధంగా ముందుకు సాగాలన్నారు. డాక్‌యార్డ్ సంఘం అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి భాస్కరరావు, సన్యాసిరావు, తేజ చిన్నారావు, రమణ తదితరులంతా కృష్ణారావు దంపతులను ఘనంగా సత్కరించారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

ఏలయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా అక్కయ్యపాలెం జాతీయ రహదారి పోర్ట్ స్టేడియం ప్రధాన ద్వారం ఎదురుగా ఉచిత డయాబెటిస్ వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. పాదచారులు, ఉదయపు నడక నడుస్తున్నారు. వారు పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు. మెడికవర్ హాస్పిటల్స్ వైద్యబృందం పాల్గొని ఉచితంగా డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి చక్కని ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎలయన్స్ వైస్ డిస్టిక్ గవర్నర్ డి.పోలారావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. అందరూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎస్ సోమరాజు కార్యదర్శి ప్రముఖ అధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్ కోఆర్డినేటర్ జెసిఎస్ రెడ్డి, మహిళా ప్రతినిధి పవిత్ర, సిహెచ్ కృష్ణమూర్తి, విశ్వనాధ్, ఎం జె కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అల్లూరి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అజాదీకా అమృత్ మహోత్సవాలు

## అల్లూరి జిల్లా ఏపియుఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గౌతంనాయుడు, కిల్లో అప్పలరాజు



పాడేరు, జూలై 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖా కమిటీ పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆగస్టు 1వతేదీన రాష్ట్రంలో ఉన్న ఐదు వేల పాఠశాలల్లో అజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని ఎపియుఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని అల్లూరి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గౌతంనాయుడు, కిల్లో అప్పలరాజు పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో సుమారు ఐదు వందల పాఠశాలలకు భారత మాత చిత్రపటం, కరపత్రాలను,స్టిక్కర్లను గత వారం రోజులు నుండి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల సమక్షంలో పంపిణీ ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్టు గౌతంనాయుడు,కిల్లో అప్పలరాజు తెలియజేశారు. ఈనెల 1వ తేదీన జగరనున్న అజాదీకా అమృత్ మహోత్సవాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలు అర్పించి నేటి ఈ ఫలాలకు కారణమయ్యారని కావునా సభలు, సమావేశాలు, గేయపోటీలు, ద్వారా అజాదీకా అమృత్ మహోత్సవాలు విజయవంతం చేయాలని ఎపియుపి అల్లూరి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గౌతంనాయుడు, కిల్లో అప్పలరాజు పిలుపునిచ్చారు.

# పేదల పక్షాన్న నిలిచిన గొప్ప వ్యక్తి రావిశాస్త్రి



7వ పేజీ తరువాయి

బాధ వుందన్నారు. నా ఉద్యోగం గొప్పది కావచ్చు, కానీ రావిశాస్త్రి కంటే తక్కువేనని వివరించారు. విశాఖలో కొన్ని ప్రధాన ప్రాంతాల్లో రావిశాస్త్రి సూత్రాలు ఏర్పాటు అవసర మన్నారు. ఉత్తరాంధ్ర మాండలికంలో రావిశాస్త్రి రచనలు ఈ ప్రాంతం విశిష్టత పెంచిందన్నారు. మంచి, చెడు, మోసకారితనం, పీడితతనం రావిశాస్త్రి రచనల్లో కనిపించిందని వివరించారు. లోకంలో పాపం పుణ్యాలు లేవు, వ్యాపారం మాత్రమే అని రావిశాస్త్రి చెప్పిన మాటల్లో ఇప్పటికీ నిజం వుందన్నారు. ఒక సాహితీ వేత్తగా కాదు.. సాహిత్యాన్ని అభిమానించే వ్యక్తిగా విశాఖ వచ్చానన్నారు. వచ్చే దారిలో తన ఫ్లెక్సీ హోర్డింగ్‌లు పెట్టడం చూసి బాధ అనిపించిందని, ఆ స్థానంలో రావిశాస్త్రి కవితలో వారి ఫోటోలు పెట్టి వుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో గిరీశంలు పెరిగిపోయారని రావిశాస్త్రి వారి కవితల్లోనే చెప్పారన్నారు. తెలుగు



భాషను కాపాడుకోవాలంటే మాండలికలను కాపాడుకోవాలన్నారు. రావిశాస్త్రి రచనల్లో వస్తువులు సమాజంలో ప్రజలు ఇబ్బందులు, న్యాయవ్యవస్థ కోసం చక్కగా రావిశా స్త్రి కవితలో చెప్పారన్నారు. రత్తలు రాంబాబు కోసం ఎదురుచూసే వాళ్ళమని, వారం వారం వచ్చే ఆ సంపుటి కోసం ఎదురుచూశామన్నారు. విశ్వవిద్యాలయం ఒక సామాజిక ప్రయోగశాల అని వివరించారు. విశ్వవిద్యాలయం నేర్చుకున్నదే ఎన్ని అటుపోటులొచ్చినా ఎదురు నిలిచేలా చేసిందన్నారు.



న్యాయ వ్యవస్త కోసం ఆరు సారా కథలను చదివితే అర్థం చేసుకోవచ్చునని, అందుకే ఆరు సారా కథల పుస్తకాలు అచ్చు వేసి ఇచ్చానన్నారు. రావిశాస్త్రి పార్లమెంట్ కోసం, శాసన సభ కోసం కథలో చక్కగా చెప్పారన్నారు. మన రాజ్యాంగం కోసం అందరికీ అర్థమయ్యేలా తన కథల్లో, రచనల్లో చెప్పారన్నారు. సమాజంలో వ్యవస్థలపై ప్రజలకు నమ్మకంపోతే ఎమవుతుందో రచనలో తెలిపారన్నారు. సరిగ్గా రాయని చట్టాలు, అమలు కానీ చట్టాలు కోసం చెప్పారన్నారు. ఈ మధ్యనే 124(ఏ) చట్టాన్ని కూడా రద్దు చేశామన్నారు. దశాబ్దాల క్రితం ఒక రావి గౌతమ్ వ్యుడంని ప్రభావితం చేసిందని, ఈ శాతాబ్దంలో ఒక రావి సమాజాన్ని ప్రభావితం చేసిందన్నారు. రావిశాస్త్రి రచనలను ఇంగ్లీషులో తర్జుమా చేయాలనే కోరిక వుందన్నారు. ఎవరైనా ముందుకు వస్తే, తాను ఆ పని చేయాలని అనుకుంటున్నట్టు వెల్లడించారు. విశాఖపై ఉన్న ప్రేమను



యారాడ కొండపై రచన చేసి రావి శాస్త్రి ఆ ప్రేమను చాటుకున్నారన్నారు. తాను పదవీవిరమణ చేశాక రావిశాస్త్రి, శ్రీశ్రీ వారి సాహిత్య కార్యక్రమాలు చేస్తానన్నారు. భాష లేనీదే బ్రతుకులేదు, కనుక తెలుగు భాషను కాపాడండి, తెలుగులో మాట్లాడండి అని, పిల్లలకు తెలుగు పుస్తకాలు ఇచ్చి చదివించాని అని సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జీలు ఎవి శేషసాయి, దుర్గా ప్రసాద్, మానవేంద్ర నాదరాయ్, హైకోర్టు రిజిస్ట్రార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో సర్వే అండ్ రిపోర్టింగ్ టీచర్స్ ఆన్ ట్రైనింగ్ ముగింపు




అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం ఐదు రోజుల వర్క్‌షాప్ సర్వే అండ్ రిపోర్టింగ్ టీచర్స్ ఆన్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమం జరిగింది. ముందుగా కళాశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఉత్తుర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. లైఫ్ స్కిల్ కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులలో భాగంగా విద్యార్థులను నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా తయారు చేయాలని డాక్టర్ శోభారాణి అన్నారు. కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ డేవిడ్‌కుమార్, సర్వే రిపోర్టింగ్ ఆవశ్యకత గురించి వివరించారు. మాస్టర్‌ట్రైనీస్ జి.శ్రీనివాస్‌రావు బి శ్రీనివాసరావు, ఏజిఓ డాక్టర్ కె సుధ, కన్వీనర్ డాక్టర్ కె ఎల్ శిరీష, కోఆర్డినేటర్ డాక్టర్ కె గీతాంజలి, పాల్గొన్నారు. వివిధ కళాశాల అధ్యాపకులు ఫ్యాకల్టీలు డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ చాలా ఉపయోగకరమని తెలిపారు.

# కిండంగిలో ఘనంగా శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ



పాడేరు, జూలై 31, ప్రభాతవార్త

పాడేరు మండలం కిండంగి గ్రామ సమీపంలో ఉన్న మామిడితోటలు వద్ద ఉన్న పురాతన దేవాలయం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి బర్సింగి రామకృష్ణ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగను ఆదివారం నిర్వహించారు. గ్రామం నుంచి మామిడితోటల్లో ఉన్న అమ్మవారి ఆలయం వరకూ అమ్మవారి ఘటాలను శిరస్సుపై పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లారు.

అమ్మవారి పండుగ కార్యక్రమంలో స్థానిక పెద్దలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి, వైసిపి నాయకులు, పాడేరు మాజీ ఎంపిపి ఎస్‌వివిరమణమూర్తి, జనసేన పార్టీ ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య, తెలుగుయువత నాయకులు డుంబేరి విశ్వనాథం, డప్పోడివెంకటరమణ, శరభ

# నోటి ఆరోగ్యంపై గీతం దంత కళాశాల చైతన్య కార్యక్రమం



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

నోటి ఆరోగ్యంపై ప్రజలను చైతన్య పరచడంలో భాగంగా గీతం దంత వైద్యకళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ కె బీచ్‌లో ఆదివారం చైతన్య నడక, ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఆగస్టు 1వ తేదీన జాతీయ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గీతం దంత కళాశాల పెరియోరోడాంటిక్స్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో దంత కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రవిశంకర్ మాట్లాడుతూ నోటిని ఆరోరగ్యంగా ఉంచుకోవడం ద్వారా శరీరాన్ని చాలా రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు. పొగాకు సంబంధ ఉత్పత్తుల నుంచి దూరంగా ఉండటం దంత సంరక్షణ, తరచు బ్రష్‌లను మార్చడం తీయటి పదార్థాలను తగ్గించుకోవడం, తాజా పళ్ళను స్వీకరించడం దంత వైద్యులను సంప్రదించడం చేయాలని సూచించారు. దంత విద్యార్థులు నోటి ఆరోగ్యంపై బ్యానర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవివి ప్రభాకర్, ఇతర దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండోనేషియా చేరిన విశాఖ కళా బృందం

## తొలిరోజు సదస్సులో ఆకట్టుకున్న ఆంధ్ర జానపద నృత్యాలు



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

ఇండోనేషియాలో జరుగుతున్న ఇంటర్నే షనల్ కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు హాజరైన విశాఖ జిల్లా బాల కళాకారుల బృందానికి ఆదివారం జకర్తా ఎయిర్‌పోర్టులో ప్రభుత్వ అధికారులు జెన్ డింగ్ సి లోకా సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం తొలిరోజు జరిగిన ఇండోర్ ఇండో భారత్ డాన్స్ వర్క్‌షాప్‌లో హర్షిత టీనా, అనురాధ, పూజిత చందన, ఎన్ ఎన్ ఎస్ వైష్ణవిలు భారతదేశ డ్యాన్స్ విశిష్టతను ప్రదర్శనాత్మకంగా వివరిస్తూ ప్రశంసలందుకున్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజు పట్నాయక్ ఇండోనేషియా బాలలకు ఆంధ్ర జానపద నృత్యాలు ప్రాధాన్యతను తెలియజేస్తూ వారికి తర్ఫీదు నిచ్చారు. సోమవారం పెద్ద సంఖ్యలో రక్షకులు హాజరయ్యే కార్యక్రమంలో విశాఖ జిల్లా బాల కళాకారుల బృందం భారతదేశానికి చెందిన సాంప్రదాయ శాస్త్రీయ, జానపద నృత్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



అల్లిపురం, జూలై 31, ప్రభాతవార్త

నగరంలోని బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా జరుగుతున్న శ్రావణలక్ష్మి పూజలు ఆదివారం మూడవ రోజు శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. ఈ పూజలో 16మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా పూజలు 36 మంది భక్తుల పేరున పూజ నిర్వహించారు. వారికి ప్రసాదాలు పంపుట జరిగింది. ఈ పూజకు కావలసిన పూజా సామగ్రి దేవస్థానం వారే సమకూర్చేదరు పూజా రుసుము 400/-రూపాయలు అని దేవస్థానం వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి సిహెచ్ మాధవేంద్రనాథ్‌రాయ్, న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ, వార్లను ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయం కార్యనిర్వాహణాధికారిణి కె.శిరీష, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి పెంపల్లి రాంబాబు ఆహ్వానించడం జరిగింది. అనంతరం శ్రీ అమ్మవారికి విశేష పూజ వేద ఆశీర్వచనము నిర్వహించి శ్రీ అమ్మవారి ప్రసాదం అందజేయడం జరిగింది.

# ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ శ్రద్ధ వహించాలి

## ప్రముఖ హీరో సుమన్



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని ప్రముఖ హీరో సుమన్ అభిప్రాయపడ్డారు. సమస్య వచ్చినప్పుడు మాత్రమే వైద్యుల వద్దకు వెళ్లడం సరికాదని, ప్రతి మూడు నెలలకు ఓసారి హెల్త్ చెకాప్ చేయించుకోవడం అవసరమన్నారు. కెజిహెచ్ సమీపంలో డాక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో డిఎస్సార్ క్లీనిక్‌ను హీరో సుమాన్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ కరోనా తర్వాత అందరిలోనూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై కచ్చితంగా జాగ్రత్త అవసరమేనని ఆయన వివరించారు. వైద్యం ఖరీదుగా మారిందని, పేద, మధ్య తరగతి కుటుంబాలు భరించలేని స్థాయికి చేరుకుందన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు నిత్యం వ్యాయమం చేయడం, ఆరోగ్య సూత్రాలు పాటించడం ద్వారా రక్షణగా వుండొచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్, సామాజిక సేవకురాలు పాలూరి శేషమాంబ తదితరులు పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
అనకాపల్లికి ఆర్సీ ఇన్‌చార్జి కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 01-08-2022 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312

## పాత కృష్ణదేవిపేటలో దోమల మందు పిచికారి

**గొలుగొండ జూలై 31, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులు అరికట్టే క్రమంలో భాగంగా పాత కృష్ణదేవిపేటలో సర్పంచ్ పందిరి సత్యంనాయుడు ఆధ్వర్యంలో దోమల నివారణ మందు పిచికారి కార్యక్రమం ఆదివారం చేపట్టారు. పంచాయతీ సిబ్బంది దోమల వ్యాప్తిని నివారించేందుకు దోమల మందు పిచికారి చేశారు. ప్రతి ఇంటి బయట, ఇంటి లోపల మందును చల్లించారు. అలాగే గ్రామంలో ఉన్న అన్ని వీధి రోడ్లు వెంట, మురుగు కాలువలు, నీరు నిలువ ఉన్న ప్రదేశాలు, పిచ్చి మొక్కలు భారీగా పెరుగుతున్న ప్రాంతాల్లో దోమల నివారణ మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి అన్ని వసతులు సిద్ధం : జెడ్పిటిసి

**గొలుగొండ, జూలై 31 ప్రభాతవార్త**



చీడిగుమ్మల జగనన్న కాలనీ మౌళిక వసతులు కల్పనపై జెడ్పి టిసి సుర్ల వెంకటగిరి బాబు ఆదివారం పరిశీలించారు. ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు కలిసి సమీపంలో జగనన్న కాలనీ నిర్మాణ పనులకు తగిన అవసరాలు కల్పన కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి అందుతున్న సౌకర్యాలపై లభ్యదారులతో మాట్లాడారు. ఇప్పటికే కాలనీ సైట్ లో బోరు బావి నిర్మాణం, ఇళ్ల నిర్మాణానికి కావలసిన అన్ని మౌళిక వసతులు సమకూర్చే విధంగా, విద్యుత్‌శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వసతుల కల్పనకు అన్ని చర్యలు చేపట్టారని అన్నారు. విద్యుత్ లైను ఏర్పాటుకు ఇప్ప టికే స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ కనెక్షన్ కూడా ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఇక్కడ జగనన్న కాలనీగా 150 మంది లబ్ధిదారులకు సైట్లు ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచనలు చేశారు.



## ఇంటింటికి తాగునీరు పథకం పనులు ప్రారంభం

**గొలుగొండ, జూలై 31 ప్రభాతవార్త**

పప్పు చెట్టుపాలెం గ్రామంలో ఇంటింటికి తాగునీరు అందించే విధంగా లైన్ ఏర్పాటు పనులను మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. సర్పంచ్ మాకి రెడ్డి విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు కూడా సకాలంలో పూర్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంట్రాక్టర్ దుర్గాప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

## కృష్ణ చైతన్య మఠంలో గుడి-బడి

**విశాఖపట్నం, జూలై 31 ప్రభాతవార్త**



ఏలూరులోని ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ఆశీస్సులతో ఆయన శిష్య బృందం గుడి-బడి కార్యక్రమం నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంతంలో ఉన్న శ్రీ కృష్ణ చైతన్య మఠంలో ఆదివారం నిర్వహించారు. దాదాపు 25 మంది అక్కడి కృష్ణ మందిర ప్రాంగణాన్ని, సంపద ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. గోవింద నామాలు స్తుతించారు. మఖా నక్షత్రం కలిసి ఉన్న శ్రావణ ఆదివారం నిర్వహించడంతో మఠం నిర్వాహకులు అభినందించారు.

## కరాటే పోటీలకు అరకు విద్యార్థిని అమృత ఎంపిక

**అరకులోయ, జూలై 31 ప్రభాతవార్త**



హైదరాబాదు కల్వకుర్తిలో గల బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జూలై 7న విక్టరీ షటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు మండలంలోని ఎండపల్లివలస సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న కొర్రా అమృత ఎంపికయ్యింది. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ కరాటే శిక్షకులు రాజు మాస్టర్ విలేకరులతో మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీలకు అమృత ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. కాగా అరకులోయలో ఇటీవల గిరిబాల నేస్తం జిల్లా కన్వీనర్ వివి జయ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే శిక్షణ కార్యక్రమంలో అనేక మంది యువత కరాటేపై ప్రతిభ కనబరిచినట్లు తెలియజేశారు. కాగా 7న హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ కిరణ్ నాయక్ నైత్రిత్వంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు ప్రముఖ సినీనటులు సుమన్ తల్వార్, విక్టరీ షటోకాన్ కరాటే వ్యవస్థాపకులు, ఇండియా చీఫ్ ఆర్ మల్లికార్జున గౌడ్ హాజరవనున్నట్లు వెల్లడించారు.

## ఈ-కేవైసీ నమోదు అవ్వాలంటే కొండెక్కాల్సిందే

### సెల్ టవర్స్ నిర్మించాలని వేడుకుంటున్న ప్రజలు

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) జూలై 31 ప్రభాతవార్త**





సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకు పోతున్న ఈ రోజుల్లో జీకే వీధి మండలంలో రంపుల, మొండిగెడ్డ చుట్టు పక్కల గ్రామాలలో సెల్ సిగ్నల్ లేక ఆ గ్రామాలలో ప్రజలు ఈ కేవైసీ నమోదు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ కేవైసీ నమోదు అవ్వాలంటే సాహసం చేసి కొండెక్కి మరి ఈ కేవైసీ చేయించు కోవాల్సిందే 31న ఈ కేవైసీ నమోదుకు ఆఖరి రోజు కావడంతో ఎంతో ఇబ్బందులు పడి కొండలు ఎక్కి నమోదు చేసుకోవడం జరుగు తుందన్నారు. గిరిజన ప్రాంతాలలో చాలా గ్రామాలలో ఇటువంటి పరిస్థితులు ఉన్నాయని అది కూడా ఒక పాయింట్ సిగ్నల్‌తో మాత్రమే ముసలి ముతక అనే తేడా లేకుండా సచివాలయ సిబ్బందితో పాటు కొండలు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని, లేదంటే సుమారు 8 నుంచి 10 కిలోమీటర్లు వెళ్తేనే గాని సిగ్నల్స్ అందుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో గ్రామాలు ఉన్నాయని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా గిరిజన గ్రామాలలో కనీసం అభివృద్ధి కనబడడం లేదని, సాంకేతికంగా భారతదేశం ముందుకు దూసుకు పోతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాటింపు చేసుకుంటున్నాయి కానీ గిరిజన గ్రామాలకు వచ్చి చూస్తే ఎంతటి దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తున్నామ్మో తెలుస్తుందని వారి ఘోషను మీడియా ముఖంగా తెలియజేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారి ఆవేదనను అర్థం చేసుకుని సెల్ టవర్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నామన్నారు.



## నేటి నుండి ఉచిత బియ్యం పంపిణీ

### ఉచిత బియ్యానికి వాలంటీర్ల ద్వారా కూపన్ల పంపిణి

**చింతపల్లి(నర్సీపట్నము) జూలై 31, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ వాలంటీర్లు లబ్ధిదారులకు కూపన్లు పంపిణీ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వాలంటీర్ వ్యవస్థ ద్వారా కూపన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు ఒకటవ తేదీ నుండి రేషన్ లబ్ధిదారులకు ఉచిత బియ్యం అందించేందుకు కూపన్లు తప్పనిసరి అని ప్రతి ఒక్క లబ్ధిదారులు వారి వారి కూపన్లను చూపించి రేషన్‌లో ఉచిత బియ్యాన్ని తీసుకోవాలని వాలంటీర్లు కోరుతున్నారు.

## పెండ్లి మామిడి గ్రామం మహిళల నీటి కష్టాలు

**చింతపల్లి(నర్సీపట్నం) జూలై 18ప్రభాతవార్త**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వాగులు దాటి ఊట గెడ్డ నీటిని సేకరించి తెచ్చుకుంటున్నామని గెమ్మెలి లక్ష్మి, లలిత, కనక మహాలక్ష్మి వాపోయారు. వారు మాట్లాడుతూ మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పెండ్లిమామిడి గ్రామంలో తాగునీటి కోసం గిరిజన మహిళలు పడుతున్న కష్టాలను వివరించారు. గ్రామంలో సుమారు 40 కుటుంబాలు నివాసం ఉంటున్నామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2 బోర్లు, కుళ్లాయిలు వేశారని వాటిలో నుంచి నీరు రావటము లేదన్నారు. రక్షిత మంచినీటి సౌకర్యం లేకపోవడంతో గ్రామంలో గిరిజన మహిళలందరూ కిలోమీటరు దూరము వెళ్ళి పెద్ద కాలువ దిగి అక్కడి నుంచి ఊటగెడ్డ నీటిని సేకరించుకొని పొలాల గట్ల మీద నుంచి నడుచుకుంటూ నీటిని తెచ్చుకుంటున్నామన్నారు. ఊటగెడ్డలో నీరు కూడా తక్కువ ఉంటుందని వారు తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరద నీరు ముంచెయ్యటం వల్ల ఊట గెడ్డలో పారుతున్న కలుషిత వర్షపు నీటిని సేకరించి తెచ్చుకొని వాడుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన నీటిని సేవించడం వలన అనేక రోగాలు వచ్చే ప్రమాదముందని వారు భీతుల్లుతున్నారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు దాటలేని గిరిజన మహిళలు వాగు నీటిని సేకరించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గ్రామములో రక్షిత మంచినీటి పథకాన్ని నిర్మించేందుకు హామీ ఇచ్చి, ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదించడం అధికారులకు అలవాటేనన్నారు. వర్షాకాలంలో కలుషితమైన ఆ నీటిని సేవించడం వలన గిరిజనులు రోగాల బారిన పడే పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సదుపాయాల కల్పనకు ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రభుత్వం, అధికారులు ప్రకటించుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పథకాలు అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో తాగునీటి పథకం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చినతల్లి, పుష్ప, వంతల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా అటవీ ప్రాంతాలు జల్లెడ

**గూడెంకొత్తవీధి(నర్సీపట్నం) జూలై 31 ప్రభాతవార్త**





గూడెంకొత్తవీధి మండలంలో మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలుపెరగని సాహసంగా భద్రతా బలగాలు అటవీ ప్రాంతాలు అన్నీ చుట్టుముట్టి ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నాయి. జీకే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ నేతృత్వంలో పెదవలస ఏఓపి ఏరియాలో కొత్తపల్లి, పిల్లి గొంది, జడుమూరు, పెదవలస గ్రామాల్లో సిఆర్‌పిఎఫ్ బలగాలతో కూంబింగ్ నిర్వహించి అడుగడుగున జల్లెడ పట్టారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ బి.కంపెనీ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ పాత్రో, పెదవలస ఏఓపి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, నానాజీ భద్రతా బలగాలు పాల్గొన్నారు.

## యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి దశ మారేనా?

### యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నేడు

**యలమంచిలి, జూలై 31 ప్రభాతవార్త**




స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని అటు అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని పట్టించుకునే పాపాన పోలేదు. ఇక్కడ నిత్యం దుర్గంధంతో రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దుర్గంధం నెలకొనడంతో ఔట్ పేషెంట్ విభాగంలో రోగులు వైద్యుని దగ్గరికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొంది. పేషెంట్లు ఎక్కువగా ఉన్నప్పుడు రోగులు అలా ఆ ప్రదేశంలోనే ఎక్కువసేపు నిల్చుని ఉండవలసిన పరిస్థితి నెలకొంది. రోగుల పట్ల డాక్టర్లు సేవా దృక్పథంతో మాట్లాడాలి గాని దురుసుగా మాట్లాడరాదు కానీ యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఎప్పుడూ రోగులపట్ల దురుసుగానే ప్రవర్తించడం గమనార్హం. కనీసం ఆసుపత్రిలో మంచినీటి సదుపాయం కూడా లేదు. ఆసుపత్రిలో జనరేటర్లు ఉన్నా అవి వినియోగంలో లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో జరగబోయే అభివృద్ధి సమావేశంలోనైనా నాయకులు ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు. ఆసుపత్రి లోపల వైద్యులు వైద్యాధికారులు ఉండగా ప్రతి చిన్న కేసును కూడా అనకాపల్లికిగాని విశాఖపట్నంకిగాని తరలిస్తున్నారు. ఇక్కడ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్న సౌకర్యాలు లేని ఆసుపత్రిగా మిగిలిపోయిందని రోగులు వాపోతున్నారు. ఎమ్మెల్యే కన్నబాబు అధికారులను ఎన్నిసార్లు మందలించిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని రోజుల క్రితమే ఓ బాలుడు మరణించిన సంఘటన జరిగింది కానీ ప్రభుత్వ వైద్యులు మాత్రం తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం చాలా విచారకరమని ఆసుపత్రి పేరుకే 30 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడకు వచ్చే రోగులకు ఏమాత్రం సేవలు అందడం లేదు. గ్రామాలన్నిటికీ ఇదే పెద్ద ఆసుపత్రి హైవే మీద ఏ ప్రమాదం జరిగిన ఈ ఆస్పత్రికి రావలసి ఉంది కానీ ఇక్కడ ఎటువంటి అత్యవసర చికిత్స అందించడం లేదు. ప్రమాదం జరిగిన వెంటనే యలమంచిలి ఆస్పత్రికి తీసుకువచ్చినా ఇక్కడ ఉన్న డాక్టర్లు వెంటనే వారికి తగిన చికిత్స అందించకుండా అనకాపల్లి కానీ విశాఖపట్నం కానీ పంపించేయడం వలన మార్గమధ్యంలో ప్రమాదానికి గురైన వ్యక్తి మరణించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆసుపత్రి లోపల జనరల్ వార్డు చాలా దారుణంగా ఉంది. ప్రధానంగా ఎమ్మెల్యే కన్నబాబురాజు, సంబంధిత అధికారులు ఈ ఆసుపత్రిపై దృష్టి సారించాలని, రోగులకు తగిన సేవలు అందించాలని పట్టణ ప్రజలు చుట్టుపక్కనున్న ప్రజలు కోరుకుంటున్నారు.

## మావోయిస్టు వారోత్సవాలు వద్దంటూ గోడ పత్రికలు

**చింతపల్లి (నర్సీపట్నం) జూలై 31ప్రభాతవార్త**




మావోయిస్టు వారోత్సవాలలో భాగంగా అల్లూరి ఆదివాసి యువజన సంఘం పేరిట మావోయిస్టులకు వ్యతిరేకంగా గోడ పత్రికలు మండలంలో వెలిశాయి. ఆదివారం కోరుకొండ, ఆసుపత్రి బలపం, లోతుగెడ్డ, చెరుకు పాకలు, అన్నవరం తదితర గ్రామ పరిసరాలలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన ఆ గోడ పత్రికలలో అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ నెపంతో చంపుతున్నారని, సెల్‌టవర్స్ పేల్చి ప్రభుత్వ పథకాలను గిరిజన యువత ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నారని, అందువల్ల ఆదివాసీలు అభివృద్ధి చెందలేక పోతున్నారని, రోడ్లు రాకుండా చేసి అభివృద్ధికి దూరంగా మమ్మల్ని బ్రతికేలా చేస్తున్నారని, అందువలన ఈ వారోత్సవాలు మాకు వద్దు అంటూ అల్లూరి ఆదివాసీ యువజన సంఘం పేరిట ఆ గోడ పత్రికలలో పేర్కొన్నారు.

## పార్టీలతో పనిలేదు... అర్హతే కొలమానం

### చిత్తశుద్ధితో అర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ శారద

**చింతపల్లి (నర్సీపట్నము) జూలై 31 ప్రభాతవార్త**



పార్టీలతో పని లేకుండా అర్హతే కొలమానంగా ప్రతీ లబ్దిదారునికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అని చింతపల్లి వైస్ ఎంపీపీ గోపినాయక శారద అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అధికారం చేపట్టిన ఈ మూడేళ్ల కాలంలోనే నెరవేర్చి చూపించారని అన్నారు. ఎన్నో ఏళ్లు పరిపాలించిన తాము చేయలేని అభివృద్ధి, అందించలేని సంక్షేమ పథకాలను చిన్న వయసులోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించడానికి చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక అపనిందలు మోపుతున్నాయన్నారు. కులమతాలు, ప్రాంతాలు, పార్టీలకతీతంగా చిన్నారుల నుండి వృద్ధుల వరకు ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాన్ని వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువ చేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రజా శ్రేయస్సును విస్మరించి స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేసే ప్రతిపక్ష పార్టీలకు లేదన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య సంరక్షణకి నడకే ప్రథమ సోపానం!

### న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ్ చెన్న

**మాధవధార, జూలై 31 ప్రభాతవార్త**

ప్రాధమిక ఆరోగ్య సమస్యలకు నడక ప్రథమ సోపానమని, మానవ జీవన సరళి యాంత్రికమైపోతున్న ఈనాటి ఆధునిక యుగంలో నియమిత ఆహారం వ్యాయామం పట్ల అశ్రద్ధే అనేక అనారోగ్య సమస్యలకు మూల కారణాలవుతున్నాయని, బిపి, షుగర్ వంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వలదని, పాదాలు అరికాళ్ళలో మంటలు, తిమ్మిరి, పాదాలు చేతుల వేళ్ల వక్రత, స్పర్శ భావన కోల్పోవడం వంటి సమస్యలు అంతర్గత నరాల సమతుల్యాన్ని దెబ్బతీస్తాయని అశ్రద్ధ చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డా.విజయ్ చెన్న సూచించారు. మురళీ నగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వాకర్స్ పార్క్ ప్రాంగణంలో విజయ్‌సాయి న్యూరో క్లినిక్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 108 మంది పాల్గొని న్యూరో స్క్రీనింగ్, వెయిట్, పల్స్, బీపీ మధుమేహం తదితర రక్త పరీక్షలు చేసి ప్రాధమిక వైద్యంపై పలు సలహాలను వైద్యులు సూచించారు. డా.విజయ్‌చెన్న నేతృత్వంలో వైద్య సిబ్బంది డి.శ్వేత, ఎం.సత్య, ఎస్.మురళి, పి.మనోజ్ పాల్గొన్నారు. మురళీ నగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె.ద్వారకానాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరాన్ని పూర్వాధ్యక్షులు నిమ్మగడ్డ బుచ్చయ్య ప్రారంభించగా, మళ్ల రామకృష్ణ, ఎస్.నాగేశ్వరరావు, సుధాకర్, సిహెచ్.వాకర్స్ ఇంటర్నేషనల్స్ మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డి.శిరీష, కె.మాధవి, ప్రమీల, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షులు చింతలపాటి వంశీకృష్ణ వర్మ, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రాజు, త్రీస్టార్ వాకర్స్, ఫ్రెండ్లీ వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు పాల్గొని తమ సహకారం అందించారు. డాక్టర్ విజయ్‌ని శాలువ, జ్ఞాపికలతో కమిటీ ఘనంగా సత్కరించారు.

## సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఎన్నిక

**పాడేరు, జూలై31, ప్రభాతవార్త**



పాడేరులో సిఐటియు అల్లూరి జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు సమక్షంలో ఆదివారం జరిగింది. ప్రతినిధులు ఏకగ్రీవంగా 34 మందితో కమిటీని ఎన్నుకున్నారు. వివిధ రంగాల నుండి, సంఘాల నుండి ఈ కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.ఉమా మహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులుగా బోనంగి చిన్నయ్య పడాల్ కోశాధికారిగా శెట్టి నాగరాజు, ఉపాధ్యక్షులుగా పి.బాలదేవ్, వి.భాగ్యలక్ష్మి, వై.మంగమ్మ, ఎస్.పోతురాజు, వై.అప్పలనాయుడు కార్యదర్శిలుగా బి.గంగరాజు జెడ్పీటీసీ, ఎల్.సుందర్రావు, భీమరాజు, ఎ.బుజ్జిబాబు కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరితోపాటు వివిధ రంగాల నుండి 22 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఆగస్టు ఒకటి నుండి 14 వరకు కార్మికులు ప్రజా సమస్యలపై ప్రచారం చేయాలని సెప్టెంబర్ నెలలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్లు కాఫీ కార్మికులు, స్కీం వర్కర్ల సమస్యలపై ప్రచారం నిర్వహించి కలెక్టరేట్లు వద్ద ఆందోళన నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు కమిటీకి అభినందనలు తెలిపారు.

## డీఎస్సీ 98 ఉద్యోగులకు తగిన న్యాయం చేస్తాం

### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి

**నర్సీపట్నం, జూలై 31 ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ 98 క్వాలిఫైడ్ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో ఉద్యోగ భద్రతతో పాటు తగిన న్యాయం చేస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి అన్నారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆమెను ఆదివారం నర్సీపట్నంలో డీఎస్సీ 98 క్వాలిఫైడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ 98 క్వాలిఫైడ్ సంఘం ప్రతినిధులు అప్పలరాజులు, అప్పారావు గణేష్, బి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ త్వరలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్న నేపథ్యంలో సొంత మండలాల్లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రాల్లోనే డీఎస్సీ 98 క్వాలిఫైడ్ ఉద్యోగులందరికీ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, ఎస్జిటి తెలుగు పోస్టుల్లోనే అభ్యర్థులను నియమించాలని కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు అందరికీ అన్ని విధాల తగిన న్యాయం చేస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 98 క్వాలిఫైడ్ సంఘం ప్రతినిధులు అప్పారావు, పి.శ్రీనివాసరావు, సీతయ్య దొర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆమెను 98 క్వాలిఫైడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బృందం సత్కరించింది.

## అస్తవ్యస్తంగా ప్రధాన రహదారి

**మాధవధార, జూలై 31 ప్రభాతవార్త**



జీవీఎంసీ 51వ వార్డు కళింగ నగర్‌లో ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారింది. రెండేళ్ల క్రితం ప్రధాన రహదారి నుంచి పలు వీధుల్లో ఉన్న యూజీడీ పైపులైన్లను అనుసంధానం చేసేందుకు రహదారులను పూర్తిగా తవ్వారు. పనులు పూర్తి చేసినప్పటికీ, సంబంధిత గుత్తేదారుడే పూర్తి స్థాయిలో యూజీడీ మ్యానహోల్స్‌కు సమాంతరంగా రహదారిని నిర్మించాల్సి ఉంది. కానీ పనులు పూర్తి చేసి రహదారిని మట్టితో తాత్కాలికంగా కప్పేసి వదిలేశారు. దీంతో రహదారి మొత్తం రాళ్లు తేలి, గోతులు ఏర్పడటంతో పాటు, మ్యాన్‌హోల్స్ ఎత్తుపల్లాలుగా ఉన్నాయి. రాకపోకలు సాగించే పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహన చక్రాలు గోతుల్లో ఇరుక్కుపోయి ప్రమాదాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు ఏర్పాటు చేసేలా సంబంధిత గుత్తేదారుడికి సూచించాలని ప్రజలు కోరుతున్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా గోడపత్రికలు

**పెదబయలు, జూలై 31 ప్రభాతవార్త**



మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా గోడపత్రికలు వెలిశాయి. సీతగుంట జంక్షన్ వారపు సంతవద్ద ఎంపీడీవో ఆఫీస్ ప్రాంతాల్లో కనిపించాయి. గిరిజనులకు ఉపయోగపడని వారోత్సవాలు వద్దని ఇన్‌ఫార్మర్ నెపంతో గిరిజనులను హత్య చేయడం నేరమని సెల్ టవర్లు పేల్చి గిరిజనులకు ప్రభుత్వ పథకాలను దూరం చేస్తున్నారని రోడ్లు రాకుండా చేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, అల్లూరి ఆదివాసి యువజన సంఘం పేరిట మావోయిస్టులు చేసిన విధ్వంసాలు దృశ్యాలతో కూడిన కొన్ని గోడపత్రికలలో పేర్కొన్నారు.



కాకినాడ జిల్లాలో జరిగిన కాపు నేస్తం కార్యక్రమంలో కార్పొరేషన్ సభ్యులతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిగిన చిత్రంలో కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వీసం రామకృష్ణ ఉన్న దృశ్యం (ప్రభాతవార్త, నక్కపల్లి)

## విద్యుత్ సరఫరా అంతరాయంతో ప్రజల ఉక్కిరిబిక్కిరి

జ్ఞానాపురం, జూలై 31, ప్రభాతవార్త

కంచరపాలెం డివిజన్ విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో రాత్రి వేళల్లో జనాలు అవస్థలు పడుతున్నారు. గత ఐదు రోజులుగా రాత్రి సరిగ్గా 10.30 గంటల నుంచి జ్ఞానాపురంలోని కొండవీది ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఎందుకనే విషయం ఎవరికీ అంతుపట్టడం లేదు. ఎవరైనా ఫిర్యాదుచేస్తే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరిస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. శనివారం రాత్రి కూడా సరఫరా నిలిచిపోవడంతో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌కు సమాచారాన్ని ఐదిలీ చేసినట్టు స్థానికులు చెప్పారు. సమస్య ఏంటనేది పర్యవేక్షిస్తామని చెప్పినట్టు స్థానికులు చెబుతున్నారు. సమస్య ఎక్కడుందనే విషయంపై అధికారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా విద్యుత్‌శాఖాధికారులు ఎలాంటి పనులు నిర్వహించకపోవడంతో సమస్య మరింతగా ముదిరే అవకాశాలున్నట్టు స్థానికులు చెబుతున్నారు. ఇదే సమస్యను ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్‌కు నివేదించినప్పటికీ ఆయన ఎలాంటి సమాచారాన్ని పంపకుండా మిన్నకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. గత ఐదు రోజులుగా సరిగ్గా 10.30 గంటలకు సరఫరా నిలిచిపోతుండటంతో ఎక్కడైనా సాంకేతిక లోపం ఉందా... ఎవరైనా గుర్తు తెలియని వారు ప్రత్యేకంగా సరఫరా నిలిపివేస్తున్నారా అనేదానిపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏపీ మాత్రం అలాంటిదేమీ లేదని చెప్పినట్టు స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ ఆకస్మాత్తుగా నిలిచిపోవడానికి సాంకేతిక కారణాలే కారణమనేది స్పష్టంగా తెలుస్తుంది. గత ఐదు రోజులుగా ఎండలు మండుతున్నాయి. రాత్రి వేళల్లో కూడా వేడి తాండవిస్తోంది. ఫ్యాను వేసుకోకుండా పడుకునే ప్రసక్తే లేదు. ఇలాంటి సమయంలో విద్యుత్ నిలిచిపోతే సమస్య ఎంత తీవ్రంగా ఉంటుందనేది అధికారులకు తెలియంది కాదు. విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే వెంటనే సప్లయి నిలిపివేసే అధికారులు విద్యుత్ సరఫరాలో లోపం ఏర్పడితే ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కంచరపాలెం డివిజన్ విద్యుత్ ఉన్నతాధికారులు దీనిపై స్పందించాల్సి ఉంది.

## న్యాయంపూడి జాతీయ రహదారిపై
# త్రుటిలో తప్పిన ప్రమాదం
### సురక్షితంగా బయటపడ్డ వాహనదారులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని న్యాయంపూడి జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం త్రుటిలో ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. ఊహించిన విధంగా ఒక వాహనం వెంబడి మరో వాహనం ఇంకొక వాహనం ఇలా మూడు వాహనాలు ఢీకొన్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జాతీయ రహదారిపై వెళ్తున్న కారు మరో కారును ఢీకొట్టింది. ఇది గమనించిన హైవే పెట్రోలింగ్ హెచ్‌సి నర్సింగరావు ఆ వాహనాలను పక్కకు నిడుతుండగా అదే రహదారిలో వస్తున్న మరో కారును గమనించని లారీ డ్రైవర్ హఠాత్తుగా ఢీకొట్టాడు. అంతే ఆ కారు జాతీయ రహదారి డివైడర్ వైపు దూసుకుపోయింది. ఆ డివైడర్ అడ్డు లేకపోతే ఆ వాహనంలో ఉన్న ఏడుగురు









ప్రమాదంకు గురై ఉండేవారు

అదే సమయంలో లారీ వెనుకన వస్తున్న మరో కారు లారీ కిందికి పోయింది. ఈ విధంగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. జరిగిన సంఘటన చూస్తే ఎంతో ప్రమాదం జరిగిందని భావించవచ్చు. కానీ అక్కడ హైవే సిబ్బంది ఉండటం వాహనదారులకు సిగ్నల్ ఇవ్వడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. లేకపోతే జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదాన్ని బట్టి ఊహించని పరిణామం చోటుచేసుకునే ఉండేది. ఈ వాహనాల్లో ప్రయాణించి వారు చాకచక్యంగా వ్యవహరించబట్టి ప్రాణాలతో బయటపడ్డారు. పోలీసులకు ఫిర్యాదు అందాల్సి వుంది.





## నేలబావిలో పడి వ్యక్తి మృతి



యలమంచిలి, జూలై 31

ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రామ్ నగర్‌లో ఆదివారం బావిలో ప్రమాదవశాత్తు పడి ఒక వ్యక్తి చెందాడని టౌన్ ఎస్ఐ అమన్‌రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మున్సిపాలిటీలోని రామ్‌నగర్‌లోని పడాల శంకర్ రావు (56) నేలబావిలో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రుషికొండ శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వై.వి.సుబ్బారెడ్డి

7వ పేజీ తరువాయి

ప్రజాప్రతినిధులతో కలిసి వైవి సుబ్బారెడ్డి రుషికొండ వద్ద వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వారితో ఆలయ ఆవరణ ప్రాంతాన్ని సందర్శించిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు.

## రావిశాస్త్రి రచనల ద్వారా
# భావి కవులకు బాట వేశారు

7వ పేజీ తరువాయి

తర్వాత సాహిత్యం కనుమరుగు అవుతుందని సిద్ధాంతీకరిస్తున్న సమయంలో స్కాట్లాంట్ రచయిత పిబి షెల్లీ దానికి ఖండించి, సాహిత్యం ఎప్పుడు జనరంజకరంగా ఉంటుందని చెప్పారని గుర్తు చేశారు. సాహిత్యానికి మరో ప్రయోజనం సోషల్ వేర్నేస్ అని, అందుచేతనే రావి రచనలు చిరస్థాయిగా ఉంటాయన్నారు. రావి కథలలో భాష సరళంగా ఉత్తరాంధ్ర మాండలికంలో ఉంటుందని, రావి భావాలు లేజర్ కన్నా పదునుగా తాకుతాయన్నారు. రావి రాసిన ఆరు సారా కథలలో సారా ఉందని, అందుకే తనకి ఇష్టమని ఆ కథలు గురించి రావి చెప్పారని అయితే ఆ కథలలో సారాంశం ఉందని ఆయన వివరించారు. అంతా డబ్బుమయమని సామాన్యుడిని కాపాడడంలో వ్యవస్థలు ఎలా విఫలం చెందాయో పాత్రల ద్వారా రావి వివరించారన్నారు. యదార్ధ జీవిత గాధలను చెప్పే మేస్త్రిగా రావి నిలిచిపోతారన్నారు. ప్రముఖ నవలా రచయిత్రి ఓల్గా "రావి శాస్త్రి నవలలు,-వలసపాలన విమర్శ" అంశంపై మాట్లాడుతూ వలసపాలనపైరావి తనకోపాన్ని రచనల ద్వారా 'అహంతా' అనే కథలో వ్యక్తపరిచారన్నారు. చదువుకున్నవారిలో బానిసత్వం ఉందని రావి స్పష్టం చేశారన్నారు. రావి రచనల్లో బ్రిటీష్ వారిపై వ్యంగ్యం, విమర్శనాస్త్రాలు ఉంటాయని పేర్కొన్నారు. తెల్లదొరలు దేశం విడిచి వెళ్ళిపోయిన వారి బుద్దులు మన మనస్సులో నుంచి వెళ్ళలేదని ఆరు సారా కథల ద్వారా చెప్పారన్నారు. అందరూ సమానంగా ఉండే సమాజం కోసం చనలు చేస్తూ రావి పరితప్పించారన్నారు. శ్రీశ్రీ షష్టిపూర్తిలో దావిని తొలిసారిగా చూశానని, ఆనాటి సంఘటనలను గుర్తు చేశారు. రావి సమాలోచన ప్రస్తావనపై డాక్టర్ డివి సూర్యారావు మాట్లాడుతూ రవి కథలు, రచనలు, నవలలు 2022లో కూడా మాట్లాడుతున్నాయన్నారు. వారిపై 11 ఎంపిల్ పీహెచ్డీలు తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో చేశారని, ఏయూలో లేకపోవడం విచాకరమన్నారు. న్యాయవాదిగా సిరి సంపదలు కాకుండా, తన రచనలను కుటుంబానికి, సమాజానికి అందించడం గొప్ప వ్యక్తి దారి అని కొనియాడారు. దేవుడు దోపిడీ దారుడు వైపే ఉంటాడనిపేదవాడి వైపు ఉండడనిరావి దేవుడు ఉనికిని ప్రశ్నించారన్నారు. ఆచార్య శిఖామణి, రావిశాస్త్రి రచనలు కవిత్వంపై ప్రసంగిస్తూ పేదల పక్షపాతి రావిశాస్త్రి అన్నారు. విశాఖలో యారాడ కొండ, రాచకొండ ఉన్నాయని, అలాగే నీలి సముద్రం, రావి రచనల సముద్రం ఉన్నాయని చమత్కరించారు. సమాజ శ్రేయస్సు కోసం రచనలు చేసిన మహారచయిత రాచకొండ అని కొనియాడారు. సీనియర్ జర్నలిస్టు మంగు శివరాం ప్రసాద్ రాసిన 'వందళ్ళరావికి వందనం' పుస్తకాన్ని జడ్జి ప్రసాదరావు ఆవిష్కరించారు. 30వేలకు పైగా జానపద పాటలు ఆలపించిన ప్రజా గాయకుడు మజ్జి దేవీశ్రీని ఘనంగా సత్కరించారు. విశాఖ రసజ్ఞ వేదిక కార్యదర్శి ఆచార్య ప్రయాగ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యాతగా వ్యవహరించగా, వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.రఘురామారావు సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆచార్య వి. సిమ్మన్న, రాంబట్ల నృసింహ శర్మ, డాక్టర్ వి. కృష్ణమూర్తి, డాక్టర్‌జి. జికె వేణు, రవి కుమారుడు ఉమా కుమారశాస్త్రి కుమార్తె పార్వతి, రచయితలు, సాహిత్య ప్రియులు, రావి అభిమానులు పాల్గొన్నారు. రావిశాస్త్రి జ్ఞాపకాల్లో భాగంగా ఆయన ఫోటోలతో అలంకరించిన సైకిల్ రిక్షా సభా ప్రాంగణంలో ఆ ప్రత్యేక ఆకర్షణగా ఆహుతులను అలరించింది.

# జగన్ వైపే జనం మొగ్గు

7వ పేజీ తరువాయి

ప్రతి సోమవారం పోలవరం టూర్లు వేసి కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**టీడీపీ విమర్శలు హాస్యాస్పదం**

అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో 95 శాతం హామీలు నెరవేర్చిన వైఎస్సార్ సీపీపైనా... అసలు మేనిఫెస్టోను అమలుచేయకుండా, పార్టీ వెబ్‌సైట్ నుంచి తొలగించిన తెలుగుదేశం పార్టీ విమర్శలు చేయడం హాస్యాస్పందమని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

కృష్ణానది ముంపు నుంచి రక్షణకు జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తలపెట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనుకున్న దానికంటే ఆరు నెలల ముందే రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తిచేసి తమది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరూపించారని చెప్పారు.

## వైసీపీ మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం లేదనే వ్యాఖ్యలపై
# బహిరంగ చర్చకు సిద్ధమా!

7వ పేజీ తరువాయి

మహిళా నాయకురాలు సుజాత తదితరులు బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొంతసేపు పోలీసులకు, టీడీపీ కార్యకర్తలకు మధ్య వివాదం చేసుకుంది. అనంతరం పోలీసులు ఎదుట వైసీపీ మేనిఫెస్టోను చింపేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సర్వసిద్ది అనంతలక్ష్మీ, సత్య, శ్రీదేవి, మంగవేణి, కార్పొరేటర్ ముక్కా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేబీచ్‌లో నలుగురు
# ఇంటర్ విద్యార్థులు గల్లంతు

7వ పేజీ తరువాయి

ఆర్కే బీచ్‌లో గల్లంతయ్యారు. మారికవలస ప్రాంతానికి చెందిన ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న నలుగురు విద్యార్థులు ఆదివారం సెలవు కావడంతో మధ్యాహ్నం 3 గంటలకు సరదాగా ఆర్కే బీచ్‌కు వచ్చారు. కొంత సేపటికి సముద్ర స్నానానికి దిగారు. తర్వాత పెద్ద కెరటం ఎగసిపడటంతో యువకులు గల్లంతయ్యారు. ఆ సమయంలో వారు కేకలు వేయడంతో స్పందించిన స్థానికులు వారిని కాపాడారు. నలుగురిలో వజ్జి తరుణ్ (17) పరిస్థితి విషమంలో ఉండడంతో స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మిగిలిన ముగ్గురు సేఫ్‌గా ఉన్నారు. ఇదిలా వుండగా ప్రస్తుతానికి తరుణ్ పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. సిఐ కొరడా రామారావు నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మేడపై నుంచి జారి పడి యువతి మృతి

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



అపార్ట్‌మెంట్ మేడపై నుంచి జారిపడి యువతి మృతి చెందిన ఘటన ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ఎడి కూడలి సుసర్లకాలనీకి చెందిన యువతి కోన పూజిత (19) శ్రీసాదా అపార్ట్‌మెంట్‌లో తల్లి కోన సుజాతతో కలిసి నివాసం ఉంటుంది. ఈ క్రమంలో శనివారం రాత్రి తన సోదరితో కలిసి మేడపై పిట్టగోడ మీద కూర్చుని ఫోన్ మాట్లాడుతుంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నాలుగంతస్తులపై నుంచి జారి కింద పడిపోయింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎయిర్‌పోర్టు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించి మృతురాలి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు శిథిలావస్థపై మఠంభీమవరం గిరిజనుల ఆవేదన

కొయ్యూరు, ప్రభాతవార్త



సరైన రోడ్డుసదుపాయంలేక రాకపోకలకు ఇబ్బందిపడుతున్నప్పటికీ అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని ఏమాత్రం పట్టించుకోవడంలేదని, ఒకసారి తమ గ్రామానికి వచ్చివెళ్తే తాము ప్రతిరోజూ రాకపోకలకు పడే అవస్థలు తెలిసివస్తాయంటూ మండలంలోని మఠవభీమవరం పంచాయితీ గిరిజనులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండల కేంద్రానికి సుమారు 150కి.మీ.దూరంలో ఉన్న మఠంభీమవరం పంచాయితీ పరిధిలోని చిలకలపాలెం, పోతవరం, చీడికోట, గొడుగుమామిడి, మఠంభీమవరం తదితర గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. దీనికి కారణం ఇప్పటికీ రోడ్డుసదుపాయం లేకపోవడమే. తూ.గో.జిల్లా, వై.రామవరం నుండి మఠంభీమవరం 14కి.మీ.ల దూరంలో ఉండగా, ఈ రోడ్డంతా ఘాట్‌రోడ్డుతో పాటు గతుకులు, తేలిపోయిన రాళ్లతో అస్తవ్యస్థంగా ఉంది. ఈ పంచాయితీకి ప్రధానమార్గమైన ఈ రోడ్డు ఇప్పటికీ నిర్మాణానికి నోచుకోకపోవడంతో పంచాయితీపరిధి గిరిజనులు 14కి.మీ.ల దూరంలో ఉన్న వై.రామవరం, అలాగే 150కి.మీ.ల దూరంలో ఉన్న మండలకేంద్రానికి రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు. అత్యవసరసమయాల్లో వైద్యచికిత్సకై మరింత ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు. వై.రామవరం నుండి మఠంభీమరం వరకు రోడ్డు నిర్మించాలని ఎన్నోఏళ్లుగా తాము అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నప్పటికీ ఇప్పటికీ తమ రోడ్డుకు మోక్షం కలగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వై.రామవరం నుండి మఠంభీమవరానికి రోడ్డునిర్మాణానికి తగుచర్యలు చేపట్టాలని పంచాయితీ గిరిజనులు ప్రాధేయపడుతున్నారు.

# జ్ఞానాపురంలో 'పోకిరీలు'
## నిత్యం తాగడం .. అర్ధరాత్రి వరకు వీధులపై సంచారాలు
## ప్రశ్నిస్తే ... తిరుగుబాటు... తిట్ల దండకం...
### కానరాని కంచరపాలెం పోలీసులు

జ్ఞానాపురం, జూలై 31, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో రాత్రి వేళల్లో కుర్రకారు తప్ప తాగి పోకిరీ వేషాలు వేస్తున్నారు. తాగిన మైకంలో కేబరేలు, పుట్టినరోజులు, తాగి చిందులేయడం .. అబ్బో ఒకటేమిటి ఎవరూ ప్రశ్నించరన్న దీమా ... పోలీసులు ప్రశ్నిస్తే ... రాజకీయ అండ... ఇంకేముంది దర్జాగా మైదానమే హద్దుగా పోకిరీలు రెచ్చిపోతున్నారు. పోకిరీల ఆటకట్టించాల్సిన కంచరపాలెం పోలీసులు జ్ఞానాపురం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఏదో తూతూమంత్రంగా ప్రధాన రహదారిని చూసేసి రాత్రివేళల్లో సంతకాలు తీసుకుని వెళ్ళిపోతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. స్థానికంగా మైదానం గేట్ల వద్ద కుర్రకారు ఫుటుగా తాగేసి రాత్రి 9 గంటల నుంచి తెల్లవారు జామున 3 గంటల వరకు బిగ్గరగా అరుస్తూ. ఇష్టానుసారంగా భరించలేని బూతులు మాట్లాడుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఆయా కుటుంబంపై తిరుగుబాటు చేయడంతో స్థానికులు ఏమీ చేయలేని నిస్సాహాయతతో ఉంటున్నారు. జ్ఞానాపురంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలంటూ స్థానికులంతా ఎంతో ప్రయాసపడి పోరాడి మద్యం విక్రయాలు నిలిపేశారు. వాస్తవానికి షాపులు లేకపోయినా మద్యం ఇక్కడ ఏరులై పారుతుంది. ఈ విషయం పోలీసులకు తెలియంది కాదు. వారు కూడా ఇక్కడ మద్యం అమ్ముతున్న వారివద్ద తృణమో, ఫలమో ఆశిస్తుండటంతోనే మద్యం లేని చోట మద్యం ఏరులైపారుతోంది. పోకిరీలు అల్లరిచేస్తున్న చోటనే సిసి కెమరాలు ఉన్నప్పటికీ ఫూటుగా తాగిన వారు విర్రవీగుతున్నారు. ఏ మాత్రం భయం, భీతి లేకుండా అర్థరాత్రుల్లు వీధుల్లో బైకులపై తిరుగుతూ ఉండటాన్ని ఎందుకు పోలీసులు నియంత్రించలేకపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రస్తుతం జ్ఞానాపురంలో ఆగస్టు 15వ తేదీన ఇతర మతస్థులు పండుగ చేసుకుంటారు. దానికోసం రోజూ వీధుల్లో వారి మాతను ఊరేగింపు చేయడం ఎన్నో ఏళ్ళుగా వస్తోంది. దీన్ని పురస్కరించుకుని ఊరేగింపునకు అవసరమైన పనులు చేస్తున్నట్టు కొందరు రాత్రి అంతా తాగేసి జ్ఞానాపురం మైదానం గేట్ల వద్ద చిందులేస్తున్నారు. ఈ 15 రోజులు పోలీసులు అప్రమత్తంగా లేకపోతే జరగరాని సంఘటనలు జరిగితే పూర్తి బాధ్యత కంచరపాలెం పోలీసులదే. ఇటీవల తాగిన మైకంలో కవాపుల్లతో మెడపై పొడిచిన సంఘటన ఇంకా మరవకముందే ఇలాంటి సంఘటనలు మరిన్ని జరిగే అవకాశాలు లేకపోలేదు. కంచరపాలెం పోలీస్ స్టేషన్‌కు కేసు వెళ్ళిందంటే సర్ధేయడమో, చిన్నపాటి కేసు కట్టి కోర్టుకు పెట్టేయడమో జరుగుతుంది, ముందస్తు ప్రణాళికబద్ధంగా క్రైం జరగకుండా తీసుకుంటున్న చర్యలేవీ లేవని స్థానికులు అంటున్నారు. ఏటా ఆగస్టు 15న జరిగే ఉత్సవాల సందర్భంగా జ్ఞానాపురంలో తాగి కొట్టుకోవడం, పోలీసులు కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారుతున్నా, ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా తీసుకుంటున్న జాగ్రత్తలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ మైదానం వద్ద రాత్రి 9 గంటలకు మొదలవుతున్న పంచాయితీలన్నీ తెల్లవారి 3 గంటల వరకు జరుగుతున్నాయంటే వీరి బరితెగింపు ఎంతగా ఉందో అర్థమవుతోంది. ఎవరూ ఏమీ చేయలేరన్న దీమాతో పాటు కొందరు నాయకులు కూడా పోలీసులను మేనేజ్ చేస్తూ మళ్ళీ, మళ్ళీ తప్పులు జరిగేలా ప్రోత్సాహాన్ని ఇవ్వడం కూడా ఈ తరహా సమస్యలకు కారణమవుతున్నట్టు స్థానిక పెద్దలు చెబుతున్నారు. కంచరపాలెం పోలీసులు చిన్నపాటి అశ్రద్ధ వహిస్తే ఏదైన ప్రమాదాలు, కొట్లాటకు, చంపుకోవడాలు జరిగితే పూర్తి బాధ్యత కంచరపాలెం సర్కిల్ పోలీసులదేనంటూ స్థానిక పెద్దలు చెబుతున్నారు. ఈ నెల రోజులు జ్ఞానాపురం గ్రామంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు చెబుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు దీనిపై స్పందించి కంచరపాలెం సర్కిల్ అధికారితో పాటు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

# సర్వం కల్తీమయం.. రోగాల బారిన ప్రజలు

మధురవాడ రూరల్, ప్రభాతవార్త

తినడం నుంచి తాగడంవరకు అన్నీ కల్తీమయం అయిపోతున్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కల్తీ అక్రమార్కులు డబ్బుఅశతో ప్రజలు అరోగ్యాన్ని గబ్బుపట్టిస్తున్నారని వీరు అరోపిస్తున్నారు. ఈరకమైన అక్రమార్కులు పట్ల, వారు చేస్తున్న కల్తీలపట్ల అప్రమత్తతో మెలగాల్సిన అవరం ఎంతైనా ఉందని వీరు హెచ్చరిస్తున్నారు. తద్వారా అరోగ్యాలను రక్షించుకోవాలని వీరు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఏ అహారపదార్ధాలు ఏరకంగా కల్తీ జరుగుతున్నాయి,వాటిని కొంతవరకైనా ఎలా గుర్తించవచ్చు అనే వివరాలను ప్రభాతవార్త పాఠకులకు అందిస్తున్నాం. ముందుగా కల్తీ వలన జరిగే నష్టాన్ని పరిశీలిద్దాం.

**కల్తీవలన జరిగే నష్టం:**

కల్తీ అహారపదార్థాలను గుర్తించలేక తిని అనునిత్యం ఎంతోమంది అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారు. జేబులు గుల్ల చేసుకుని ఇబ్బందులు పాలవుతున్నారు. అధునిక నగర జీవనం నేటి యువతర జీవనప్రమాణాలను ప్రమాదస్థితిలోకి తీసుకెళ్తుంది. వయసులో ఉన్నపుడు ఏమి తెలియకపోయినా నడివయసుకు వచ్చేసరికి క్యాన్సరులాంటి ప్రాణాంతక వ్యాధులు బయటపెడుతూ వారిని మానసికంగా, శారీరకంగా, అర్ధికంగా కృంగదీస్తున్నాయి. సమయపాలన లేని అహార నియమాలు తినే అహారంలో కల్తీ జీవనశైలి మార్పులు క్యాన్సరుకు దారితీస్తున్నాయి. ఇటీవల కాలంలో నమోదవుతున్న ప్రాణాంతక వ్యాధులు నిపుణులకు సైతం అందోళన కలిగిస్తున్నాయి. మధ్యవయసులోనే అన్నవాహిక క్యాన్సరు, జీర్ణాశయం, పెద్దపేగు,గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువుగా నమోదవుతున్నట్టు ఇటీవల సర్వేలో వెల్లడయింది. సమయపాలన లేని అహారపు అలవాట్లు కొంపముంచుతున్నాయి. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రెస్టారెంట్లు, హోటళ్ళలో బిరియానీలు తినడంతో మొదట జీర్ణాశయ, అల్సర్ వ్యాధులు వస్తాయి. అనంతరం ఈవ్యాధులు క్యాన్సరుకు దారి తీస్తున్నాయి. ఇటీవల నగరంలో నమోదవుతున్న వ్యాధులను చూస్తుంటే అందోళన కలిగిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. నాలుగు పదుల వయసులోనే జీర్ణాశయ పెద్దపేగు, లివర్ క్యాన్సర్ కల్తీ అహారపదార్ధాల వల్ల సోకుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు కల్తీ అహారపదార్ధాల పట్ల అప్రమత్తం కాకుంటే రానున్న రోజుల్లో పెనుప్రమాదం పొంచివున్నట్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల వైద్యులను సంప్రదిస్తున్న వారిలో గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్ తదితర కేసులు ఎక్కువుగా వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇందుకు కల్తీ అహారమే ప్రధాన కారణంగా చెబుతున్నారు.

**కొంపముంచుతున్న కల్తీ అహారం:**

నాన్‌విజ్ వంటకాలు అకర్షణీయంగా కనిపించేందుకు హోటల్ యజమానులు రసాయనాలు కలిపిన కారపు పొడులు ఎక్కువుగా వాడుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మృతిచెందిన జంతువుల కొవ్వులు నుంచి తయారుచేసిన కల్తీనూనెలను ఎక్కువుగా వినియోగించి వంటలు చేస్తుండడంతో జీర్ణకోశ వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. గతంలో పలునగరాలలో అహారనియంత్రణశాఖ నిర్వహించిన అకస్మికదాడులలో ఇటువంటి అక్రమాలను గుర్తించిన విషయాన్ని వీరు గుర్తుచేస్తున్నారు. అయినా అక్రమకల్తీదారులపై తూతూమంత్రంగానే చర్యలు తీసుకున్నారని, ఫలితంగా ఇంకా చాలాచోట్ల ఇటువంటి అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈనేపథ్యంలో బయట రెస్టారెంట్లలోను, ఫాస్టుఫుడ్ సెంటర్లలోను అహారంతినడం తగ్గించడం ఎంతోఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇటువంటి కల్తీ అహారపదార్ధాలు తినడంవల్ల క్యాన్సరు, ఉదరకోశ వ్యాధులు అధికంగా వచ్చే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మహిళల్లో గర్భస్రావాలు, పిల్లలో ఎదుగుదల లోపించడం, వృద్ధులలో నిద్రలేమి, అలసటవంటి అనారోగ్యాలు వస్తాయని, జీవనప్రమాణాలుపైకూడా కల్తీ ప్రభావంపడుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీవ్యాపారులు ఉగ్రవాదులుకన్నా ప్రమాదకరమని న్యాయస్థానాలు అగ్రహంవ్యక్తంచేసినా కల్తీనిరోధానికి ప్రభుత్వశాఖలు చిత్తశుద్దితో కృషిచేస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. కల్తీవ్యాపారుల ధనదాహానికి ప్రజలు బలవుతూ, అనారోగ్యాలను వంటపంటిచ్చుకంటున్నారని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. కాబట్టి ప్రజలు కల్తీ అహారపదార్ధాలపట్ల అవగాహనతో, అప్రమత్తంగా వ్యవహరిస్తే రోగాలబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చని వినియోగదారుల హక్కుల పరిరక్షణసమితి హెచ్చరిస్తోంది.

**కల్తీ జరిగేది ఇలా:**

సాధారణంగా అహారపదార్దాలు కల్తీ ఇలా జరుగుతుందని పలువురు అంచనావేస్తున్నారు. ఈరకమైన కల్తీ అహారపదార్ధాలు నిత్యం అమ్మకాలు సాగించే దుఖానుదారులుకన్నా, సంతలలోను, గ్రామాలలో వాహనాలపై తిరుగాడే వ్యాపారులుఎక్కువుగా సాగించే అవకాశముంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జనాలతో రద్దీగా ఉండే పండగ సమయాలలో ఎక్కువుగా ఉంటుందని వీరు అంచనావేస్తున్నారు. ఒక్కొక్క అహారపదార్ధాన్ని పరిశీలిద్దాం.

కారంపొడి: సాధారణంగా మిరపపంట రైతుకు వ్యయప్రయాసలతోకూడిన పంట. గట్టిగా వర్షాలు పడినా, వర్షాలు పడకపోయినా పెట్టుబడి డబ్బులుకూడా రావు. దీనితో ఈపంటసాగు అంతంమాత్రంగానే లాభసాటిగా ఉందని చాలమంది రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో కారంకు మంచి గిరాకీ ఏర్పడుతుంది. దీంతో చాలామంది అక్రమదారులు కారంపొడిలో ఎక్కువుగా రంపపుపొట్టు, రంగు వచ్చేలా కాంగోరెడ్ అనే కెమికల్‌ను కలుపుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకెమికల్ పెట్రోలియం బైప్రొడక్టు. ఈ రకంగా కల్తీకి పాల్పడడంవలన వ్యాపారులకు డబ్బులు, కొనుగోలుదారులకు క్యాన్సరు వంటి జబ్బులు ఎక్కువుగా వస్తున్నాయని కల్తీనిరోధకశాఖ, వైద్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**దీనిని ఎలా గుర్తించాలి:**

కారంపొడిని టీస్పూన్‌లో కొద్దిగా తీసుకుని, దానిలో బాత్‌రూం క్లీన్‌చేసే యాసిడ్(డైల్యూటెడ్ హెచ్‌సిఎల్) కొద్దిగా పోయాలి.దీనితో కారంపొడి మొత్తం గులాబీరంగులోకి మారిపోతోంది. కాసేపటి తర్వాత దానిలో కొన్ని నీళ్ళుపోస్తే మళ్ళీ ఎరుపురంగులోకి వస్తే అది నిజమైన కారంపొడి. ఒకవేళ రాకుండా రంగులుమారితే కల్తీచేసిన కారంగా అనుమానించవచ్చు.

పసుపు పొడి: పసుపు పంటకూడా అధికశ్రమ, ఖర్చుతో కూడిన వ్యవసాయసాగు. దీనితో దీనిని కూడా కల్తీ అక్రమార్కులు వారికి అనుకూలంగా మార్చుకుని, డబ్బులు సంపాదిస్తున్నారు. ఇతర పొడులకు మెటానిల్ ఎల్లో అనే రంగు కలిపి పసుపురంగులోకి మారుస్తున్నారు.దీన్ని ప్యాకెట్లలో పెట్టి పసుపుగా మార్కెట్లోకి విక్రయిస్తున్నారు.ఇదికూడా పెట్రోలియం బైప్రొడక్టే. ఈరకమైన కల్తీపసుపును వాడడంవలన పక్షవాతంవచ్చే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఎలాగుర్తించాలి: ఈరకమైన పసుపు ఎక్కువుగా వాడితే సక్షవాతం రావచ్చని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. పసుపుపొడిని కొద్దిగా ఒక టీస్పూన్‌లోకి తీసుకుని, దానికి బాత్‌రూంలు కడిగే యాసిడ్‌ను కలిపితే అదిగులాబి రంగులోకి మారుతుంది. దీనిలో నీళ్ళు పోస్తే గులాబిరంగుపోయి తిరిగి పసుపురంగులోకి వస్తే అదినిజమైన పసుపుపొడి.

కొబ్బరినూనె: కొబ్బరినూనెలో పెట్రోలియం క్రూడాయిల్ నుంచి వచ్చే మినరల్ అయిల్‌ను కలుపుతున్నారు. బేబీ ఆయిల్స్‌లోనూ దీన్ని ఎక్కువుగా వినియోగిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈరకంగా కొబ్బరినూనెను కల్తీచేసిన అయిల్స్ వాడడంవల్ల చర్మరోగాలు, చిన్నపిల్లల్లో క్యానర్‌లు వస్తున్నాయనే వైద్యుల హెచ్చరికలు ఉన్నాయి. ఈనేపథ్యంలో సాధ్యమైనంతవరకు బేబీ అయిల్స్‌ను వాడకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా అల్లు రామలింగయ్య : అల్లు శిరీష్


హీరో అల్లు శిరీష్‌ను సత్కరిస్తున్న అల్లు కళాపరిషత్ ప్రతినిధులు శివ,రామకృష్ణ,తదితరులు

**గుంటూరు అర్బన్, జూలై 31, ప్రభాతవార్త :** తెలుగు సినీజగత్తులో ధృవతారగా వెలిగిన అల్లు రామలింగయ్య అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని సినీహీరో అల్లు శిరీష్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక మార్కెట్ సెంటర్‌లోని శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో అల్లు రామలింగయ్య నాటక కళాపరిషత్ అండ్ వెల్ఫేర్ సొసైటీ లోగో ఆవిష్కరణ కార్యక్రమానికి అల్లు శిరీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హీరో శిరీష్ మాట్లాడుతూ తన తాత అల్లు రామలింగయ్య తన హాస్య నటనల ద్వారా సమాజంలో నెలకొన్న రుగ్మతలను వెలికితీసి సమాజానికి మంచి సందేశాలు అందించే చిత్రాల్లో నటించారన్నారు.ఎంతోకాలం తర్వాత గుంటూరు నగరానికి రావడం ఆనందంగా ఉందన్నారు.గుంటూరులోని అల్లు రామలింగయ్య పేరిట అల్లు రామలింగయ్య కళాపరిషత్ ఏర్పాటు చేయడం సంతోషాన్నిచ్చిందన్నారు.అల్లు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అక్టోబర్‌లో జరగనున్న అల్లు రామలింగయ్య కళాపరిషత్ నాటకోత్సవ ముగింపు కార్యక్రమానికి తాను హాజరవుతానని చెప్పారు.అల్లు కళాపరిషత్ నిర్వహించే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అనంతరం అల్లు శిరీష్‌ను పరిషత్ నిర్వాహకులు గజమాలతో ఘనంగా సన్మానించారు.పరిషత్ అధ్యక్షుడు పెండెమ్ శివప్రసాద్ మాట్లాడుతూ అల్లు రామలింగయ్య పరిషత్ రానున్న కాలంలో సమాజహితం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.అలాగే గుంటూరు నాజ్‌సెంటర్లో ఆరు అడుగుల అల్లు రామలింగయ్య కాంస్య విగ్రహం ఏరా ్పటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.తొలుత అల్లు అర్జున్, హారీష్ అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అల్లు శిరీష్‌కు ఘనస్వాగతం పలికారు.ఆ కార్యక్రమానికి ప్రముఖ సినీహీరో హాజరవుతారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పరిషత్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొల్లి మోహనరావు,ఉపాధ్యక్షులు రేజేటి రామకృష్ణ,కార్యదర్శి దళవాయి సుబ్రహ్మణ్యం,కోశాధికారి తట్టల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు,కార్యనిర్వాహక సభ్యులు స్టే రవేష్, ఈ.వీరరాఘవయ్య,యర్రగోవుల జయదీప్,అప్పిశెట్టి హారీష్,దాసరి రవి,సిపిఐ జిల్లా అధ్యక్షులు జంగాల అజయ్,కార్పొరేటర్ పోతురాజు సమత,ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ తీరుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం



**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్త,ప్రతినిధి:** కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టరు తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఆగస్టు2న భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య శతజయంతి జరుగనున్నది.ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు.,ఈ క్రమంలో వెంకయ్య స్వస్థలం భట్లపెనమర్రుకు కిషన్‌రెడ్డి వచ్చారు.వెంకయ్య,ఎన్టీఆర్ విగ్రహాలను కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు.వెంకయ్య మనువరాలు పింగళి సుశీలను ఆయన సన్మానించారు.వెంకయ్య శతజయంతి ఉత్సవాలకు రావాలని ఆయన గ్రామస్తులను అభ్యర్థించారు.మన దేశం కోసం పింగళి వెంకయ్య,అల్లూరి,ప్రకాశం పంతులు వంటి అనేక మంది మహానుభావుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకం చేసారు.వెంకయ్య జాతీయ పతకాన్ని రూపొందించడానికి పూర్వార్ధంలో పత్తి వెంకయ్య,గోల్డు వెంకయ్య,జపాన్ వెంకయ్యగా గుర్తింపు పొందారన్నారు. ఆయన జాతీయ జెండాను రూపొందించి మన తెలుగువారికి అఖండ ఖ్యాతిని తీసుకుని వచ్చారన్నారు.ఈ కార్యక్రమం అనంతరం కిషన్ రెడ్డి గ్రామంలో ప్రజలతో కలిసి జాతీయ జెండా చేపట్టి ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంలోనే ఆయన ప్రజల సమస్యలను అడిగారు గ్రామంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని స్థానికులు కేంద్రమంత్రి దృష్టి తీసుకుని వెళ్ళారు.ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతులపై కుడా కేంద్ర ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్తులు సమస్యలు వివరిస్తున్న సందర్భంలో జాయింట్ కలెక్టర్ ఎక్కడా అని ప్రశ్నించారు.అయితే ఆయన వెళ్ళి పోయారంటూ ఇతర అధికారులు సమాధారం ఇవ్వడంతో మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు,ఒక కేంద్ర మంత్రి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటే,సంబంధిత అంశాలపై స్పందించాల్సిన బదులివ్వాల్సిన జేసి వెళ్ళిపోతారంటూ ఆగ్రహించారు.ఆయన అంత బిజీగా ఉన్నారా ? అంటూ చమత్కరించారు.కొందరు అధికారుల ప్రవర్తన అనేక అపోహలకు దారి తీస్తుందన్నారు.గ్రామ సమస్యల రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టి యుద్ధప్రతిపాదికన పరిష్కరించచేస్తానన్నారు. అవసరమైతే కేంద్ర ద్వారా నిధులు ఇసామన్నారు.
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆయనను అనుసరించి వున్నారు.

# ఇంటింటా జాతీయపతాకం విజయవంతానికి కృషి

## పండుగ వాతావరణంలో పంద్రాగస్ట్ వేడుకలు: కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు



**నెల్లూరు కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆగస్టు 15 నాటికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపధ్యంలో పంద్రాగస్ట్ వేడుకలు... ఈ నేపధ్యంలో నిర్వహించాల్సిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు పండుగ వాతావరణంలో జరగాలని, ఆయా కార్యక్రమాల విజయవంతం అయ్యేలా ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 1 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రంలో రెండు జిల్లాలు ఎంపిక కాగా అందులో నెల్లూరుజిల్లా వుండడం గర్వకారణమన్న కలెక్టర్ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా జాతీయ పతాకాలు ఎగురవేయాలన్నారు. జాతీయ పతాకాలతో సెల్ఫీలు దిగడంతోపాటు దేశభక్తిని పెంపొందించేలా సదస్సులు, చర్చలు, సంగీతం, చిత్రలేఖనం వంటి కళాత్మక రంగాలలో పోటీలు, ర్యాలీలు, వారసత్వనడక తదితరాలు నిర్వహించాలన్నారు. ఇందుకు అవసరమైన కరపత్రాలు, వాల్‌పోస్టర్లు సిద్ధం చేయడం జరిగిందన్న చక్రధర్‌బాబు ఆగస్టు 1న ఆయా కార్యక్రమాలపై గ్రామ-వార్డు సచివాలయాల పరిధిలో సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. ఇక ఆగస్టు 2న స్వాతంత్ర్య సమరయోధులయిన జాతీయపతాక రూపకర్త పింగళివెంకయ్య, బళ్ళారి రాఘవ జయంతి ఉత్సవాలను జరపాలన్న కలెక్టర్ ఆగస్టు 3న కాకాని వెంకటరత్నం జయంతిని నిర్వహించడంతోపాటు వెలుగులోకి రాని స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుచేసుకుంటూ సదస్సులు జరపాలన్నారు. అదేవిధంగా ఆగస్టు 4న దేశభక్తి గీతాలకు సంబంధించి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో పోటీలు నిర్వహించాలన్న ఆయన ఆగస్టు 5న దేశభక్తిని ప్రబోధించే నాటకాలు, ఏకపాత్రాభినయాలు ఏర్పాటుచేయాలన్నారు. ఇక ఆగస్టు 6న దేశభక్తిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు, ఆగస్టు 7న పెద్ద ఎత్తున ర్యాలీలు జరపాలన్నారు. ఆగస్టు 8న చిత్రలేఖనం, వకృత్వం పోటీలు, చర్చలు జరపాలన్న కలెక్టర్ ఆగస్టు 9న దేశభక్తికి ప్రబోధించేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరపాలన్నారు. ఇక ఆగస్టు 10న వీవీగిరి జయంతి ఉత్సవాలను, 11న వారసత్వనడకను, 12న క్రీడాపోటీలను నిర్వహించాలన్నారు. ఇక ఆగస్టు 13న జాతీయ పతాకంతో సెల్ఫీలు, 14న స్వాతంత్ర్య సమరయోధుల ఇండ్లకు వెళ్ళి వారి కుటుంసభ్యులఉన సత్కరించడం చేయాలన్నారు. ఇక ఆగస్టు 15న జాతీయ పతాకంతో పాదయాత్రలు నిర్వహించాలన్న చక్రధర్‌బాబు నెల్లూరులో ఆయా కార్యక్రమాలు జిల్లాపరిషత్, కస్తూర్బా కళాక్షేత్రం, తిక్కన ప్రాంగణంలలో జరపాలన్నారు. ఇక ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలని ఇందులో భాగంగా ఇన్‌చార్జ్ మంత్రి అంబటి రాంబాబు పోలీస్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. జిల్లా ప్రజలందరూ ఆయా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని జయప్రదంచేయాలని చక్రధర్‌బాబు ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఆదాయ అభివృద్ధిలో లేగ దూడలు

## కృత్రిమ గర్భధారణలో మరో కొత్త అంకం - జిల్లాలో పశుగణాభివృద్ధి సంఘం చర్యలు

**నెల్లూరు (కోవూరు,) జూలై 31 ప్రభాతవార్త :** ఆవులు, గేదెల్లో ఏ దూడలు కావాలని కోరుకుంటారు.. సహజంగా అందరూ ఆడదూడలే కావాలని ఆకాంక్షిస్తారు. కృత్రిమ గర్భధారణ సూదులు వేస్తున్నా.. పుట్టేది ఆగదూడ, మగదూడ అని తెలియని పరిస్థితి ఉండేది. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇక నుంచి పాడి అభివృద్ధికి ఆడదూడలే పుట్టించుకునే సదుపాయం అందుబాటులోకి



తెచ్చింది. సార్టెడ్ సెక్స్ సెమన్ ద్వారా నూరుశాతం పెయ్య దూడలను అభివృద్ధి చేసుకునే అవకాశం ప్రస్తుతం పాడిరైతులకు కలిసి వచ్చింది. తద్వారా పాల దిగుబడిని రైతు ఆదాయాన్ని పెంపొందించుకునే అవకాశం కూడా ఏర్పడుతుంది. గతంలో నెల్లూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ పథకంలో గతంలో 200 పశువులకు సెక్ సార్టెడ్ సెమన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జిల్లాలో 3 వేల పశువుల ద్వారా ఆడదూడల సంతతి సాధించి పాల ఉత్పత్తే లక్ష్యంగా జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా జిల్లాలోని తొలి దశలో నాలుగు మండలాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగింది. ఇందుకూరుపేట , బుచ్చి, కోవూరు, అల్లూరు మండలాల్లో తొలిదశలో రైతు పోషకులకు అవగాహన సదస్సులను కల్పించి మేలు జాతి పశువుల ఉత్పత్తే ధ్యేయంగా చర్యలు చేపట్టింది.

- సబ్సిడీపై కృత్రిమ గర్భధారణ వీర్యం

ప్రభుత్వం లింగ నిర్ధారణ వీర్యాన్ని పూణే, అహ్మదాబాద్‌లోని వెటర్నరీ రీసెర్చ్ కేంద్రాల ద్వారా సేకరించి అందులో ఆడదూడలే పుట్టే విధంగా లింగ నిర్ధారణ వీర్యాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ఈ వీర్యంతో కృత్రిమ గర్భధారణ సూదులు వేయగా నూటికి 50 శాతం పైగా పెయ్యదూడలే ఉండడం విశేషం. తాజాగా మరింత సాంకేతికతో అభివృద్ధి చేసిన లింగ నిర్ధారణ వీర్యంతో ప్రభుత్వం ముర్రా జాతి , గిరి జాతి, తార్ పార్కర్, రెడ్ సింధీ, సాహీవాల్ వంటి మేలుజాతి దేశీయ వీర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఒక డోసు పూర్తి ధర 1350 రూపాయలు కాగా ప్రభుత్వం సబ్సిడీ 850 ఇచ్చి రైతు కేవలం 500 మాత్రమే చెల్లించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఎద కట్టిన పశువులకు రైతుకు రెండు సెమన్ స్ట్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రెండు డోసులకు కూడా గర్భం దాల్చకపోతే రైతు చెల్లించిన 500 రూపాయల పైకాన్ని తిరగి రైతుకు చెల్లిస్తారు. ఒక వేళ మగ దూడ పుట్టినా 250 రైపాయలు తిరగి రైతుకు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా ఈ సెమన్ యొక్క లక్ష్యం పెయ్య దూడల అభివృద్ధే. ఈ కార్యక్రమాన్ని గోపాలమిత్రుల ద్వారా కూడా అమలు చేసేలా జిల్లా పశుగణాభివృద్ధి సంఘం తగు చర్యలు తీసుకుంటుంది. ఇందుకోసం గోపాల మిత్రులకు ప్రత్యేకంగా పారితోషకం కూడా అందించేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

పశువైద్యాధికారుల వద్ద రిజిస్ట్రేషన్

సార్టెడ్ సెక్స్ సెమన్ ఇంజక్షన్ కావాల్సిన రైతులు తమ సమీపంలో ఉన్న పశువైద్యాధికారిని కలిసి పేరు నమోదు చేయించుకోవాలి. రైతుకు చెందిన ఆవు కానీ , పశువు కానీ ఎదకు రాగానే ఈ సార్టెడ్ సెక్స్ సెమన్‌ను ఆయా పశువులకు వేస్తారు. తద్వారా పెయ్యదూడలకు జన్మనిచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. రైతులు ఈ సందర్భంగా తమకు కావాల్సిన మేలుజాతి పశువుల వీర్యాన్ని ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఉంది.

- పాల దిగుబడి పెంపే లక్ష్యం

జిల్లాలో అంతరించి పోతున్న మేలుజాతి పశు ఉత్పత్తిని పెంచడమే కాకుండా పాల దిగుబడిని పెంపే లక్ష్యంగా ఈ సెక్స్ సార్టెడ్ సెమన్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సోమయ్య తెలిపారు. ప్రభుత్వం 850 రూపాయలు సబ్సిడీ భరించి 500కే రైతులకు సరఫరా ఏయడం జరుగుతుంది.

ఈ ఇంజక్షన్ వేసిన పశువులకు తప్పనిసరిగా పెయ్యదూడలే పుడుతాయి. పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# పోలవరం ముంపు విలీన మండలాలకు నాలుగు టన్నుల బియ్యం, రెండు టన్నుల కూరగాయలు పంపిన నారాలోకేష్

**మంగళగిరి, జూలై 31, ప్రభాతవార్త :** మానవత్వం మూర్తీభవించిన తండ్రి పిలుపునిస్తే తనయుడు తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.ప్రభుత్వంలో ఉన్నా ప్రతిపక్షపాత్ర పోషిస్తున్నా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రజలకు కష్టమొస్తే, అవి తీర్చేవరకు నిద్రపోరు.ప్రకృతి విపత్తులత సమయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో చంద్రబాబుకి సాటి ఎవ్వరూ లేరు.ఇటీవల వరదలతో జనజీవితం అస్తవ్యస్తమైతూ వైసీపీ సర్కారు బాధితుల్ని నీటికి వదిలేసింది.ప్రతిపక్ష నేత చంద్రబాబు ముంపు బాధితుల్ని పరామర్శించి ఎన్టీఆర్ ట్రస్టు నుంచి టిడిపి నేతల ద్వారా సహాయం అందించారు.పోలవరం ముంపు బాధితులైన విలీన మండలాల్లో పర్యటించిన బాబు వారి దయనీయ పరిస్థితులు చూసి చలించిపోయారు.బాధితుల్ని ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితుల్లో ప్రతిపక్షనేత ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాయం అందించాలని పిలుపునిచ్చారు.జనానికి నిత్యావసరాలు,పశువులకి అత్యవసరమైన మేత కూడా సమకూర్చాలని దాతలను కోరుతూ ప్రకటనలు ఇచ్చారు.తండ్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపునకు స్పందించిన తనయుడు నారా లోకేష్ పోలవరం ముంపు బాధితులైన విలీన మండలాల వారికి పంపించారు.ప్రజలకి కష్టం వచ్చిందంటే



మంగళగిరి నియోజకవర్గం నుండి యుద్ధప్రాతిపదిక తనవంతు సాయాన్ని పంపించారు. 4టన్నుల బియ్యం, 2టన్నుల కూరగాయలను స్పందించి సాయం అందించడంలో లోకేష్ ముందుంటాడని మరోసారి నిరూపించుకున్నారు.

# మనం- మన అమరావతి సంకల్పయాత్ర బిజెపి నేతలకు నిరసన సెగలు

**సచివాలయం,జూలై 31, ప్రభాతవార్త :** రాష్ట్ర భాజపా తలపెట్టిన మనం మన అమరావతి సంకల్పయాత్రలో భాగంగా రాజధాని గ్రామాల్లో భాజపా నేతలకు రైతుల నుండి నిరసన సెగలు ఎదురవుతున్నాయి.ముందుగా ఉండవల్లి గ్రామం నుండి ఈయాత్ర ప్రారంభించగా మొదటిరోజు పెనుమాక గ్రామంలోని రైతుల మీ భాజపా కూడా రాష్ట్రంలోని అధికారపార్టీకి మద్దతు పలకటం కారణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి 3రాజధానులపై ఇష్టానురాజ్యంగా నిర్ణయాలు తీసుకొన్నారని నిలదీశారు.దీంతో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు రాజధాని అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించేందుకు మా భాజపా పార్టీ సిద్ధంగా ఉందని అధికారం మా పార్టీకి వచ్చేలా రైతులందరూ కృషిచేయాలని కోరారు.ఈ విషయంపై దేశంలో అధికారం ఉన్నప్పటికీ రాష్ట్ర నిర్ణయాలపై నియంత్రణలేని భాజపా ఎందుకు మద్దతు ఇవ్వాలని రైతులు ప్రశ్నించారు.2వ రోజు మందడం గ్రామంలోనూ రైతులు భాజపా రాష్ట్రంపై కపటప్రేమ చూపిస్తుందని అవసరం మేరకు రాష్ట్ర ప్రయోజనాలను పొందుతున్నారని ప్రజలు,రైతులు ఇబ్బందులపై స్పందించడం లేదని విమర్శించారు. నిజంగా రాజధానిపై భాజపా శ్రేణులకు అభిమానం ఉంటే ప్రధాని నరేంద్రమోడీ దృష్టికి ఈ విషయం తెలపాలని అవసరమైతే అమరావతి రైతులను నేరుగా ప్రధానమంత్రి,రాష్ట్రపతితో తమ ఆవేదన వివరించేందుకు అవకాశం కల్పించాలన్నారు.

# రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

**వరదలతో నష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వని సర్కార్**

**పంట నష్టాన్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి: సిఎల్‌పి నేత భట్టి**

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** గోదావరి వరద ముంపుతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోకపోవడంతో అప్పుల పాలైన రైతులు చేసుకుంటున్న ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలేనని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు ఆదివారం సిఎల్‌పి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల గోదావరి వరదలు పోటెత్తడంతో తెలంగాణలో సుమారుగా 13లక్షల ఎకరాలకు పైగా పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, వరి, తదితర పంటలకు తీవ్ర నష్ట జరిగిందన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు భరోసా ఇచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రకటన చేయకపోవడంతోనే రైతులు మానసిక స్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలవైపు చూస్తున్నాన్నారు. నిర్మల్ జిల్లా ముథోల్‌కు చెందిన రైతు మంగారపు లక్ష్మణ్ అకాల వర్షాలతో తాను వేసిన పంట పూర్తిగా నీటి పాలు కావడంతో తీవ్ర నష్టపోయి, సాగు పెట్టుబడి చేసిన అప్పులు తీర్చడానికి మార్గంలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుందన్నారు. గోదావరి తీరం వెంబడి సాగు చేసిన రైతులు వరద ముంపు వల్ల తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం నుంచి ఎలాంటి భరోసా రాకపోవడంతో నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ ఆత్మహత్యచేసుకున్నట్లుగానే మిగిలిన రైతుల దుస్థితి అలాగే ఉందన్నారు. ఇప్పటి వరకు వరదలు వచ్చి పంటలు మునిగిపోయి 15 రోజులు అవుతున్నా నష్టపరిహారం ప్రకటించలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు వచ్చినప్పు డు వారిని ఆదుకున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. గోదావరి వరదలు ముంచెత్తి అకాల నష్టాలను అంచనా కోసం అధికారుల పంపించి ఎందుకు అంచనా వేయలేదని ప్రశ్నించారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలోకి పంపించి పంట నష్టం అంచనా వేయించి నివేదికను కేంద్రానికి అందించి కేంద్రం నుంచి నిధులు తీసుకుని వచ్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫసల్ భీమా యోజన, పంట నష్ట భీమా పథకం అమలు చేయకుండా రైతులను ప్రభుత్వం ఆగం చేయడం సరికాదన్నారు. పంటల భీమా పథకాన్ని కూడా వెంటనే అమలు చేసి ప్రకృతి వైపరిత్యాల వల్ల జరిగే నష్టం నుంచి రైతులను ఆదుకోవాలన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్లపై ప్రతిష్టంభన తొలగించండి

## గిరిజన సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్‌నాయక్, రాములు నాయక్ తదితరులు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** ఎస్టీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలభిస్తున్న ప్రతిష్టంభన తొలగించి వెంటనే రిజర్వేషన్లు అమలు చేసేలా చూడాలని రాష్ట్రంలోని వివిధ గిరిజన సంఘాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రాంచందర్ నాయక్ అధ్యక్షతన "ఎస్టీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న ప్రతిష్టంభన" అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి రాష్ట్రంలోని గిరిజన సంఘాలు, విద్యార్థి, యువజన, ఉద్యోగ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపధికన 6శాతం నుంచి 10శాతం రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలన్నారు. అలాగే 2017లో రాష్ట ప్రభుత్వ శాసన సభ ఏకగ్రీకవంగా రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం పంపిం చిందని దాన్ని కేంద్రం వెంటనే అమోదించాలన్నారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు రావాల్సిన రిజర్వేషన్లను కోర్టుకేసులతో ముడిపెట్టకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. పది సంవత్సరాలకు ఒకససారి జనగణన చేస్తున్న నేపథ్యంలో పెరుగుతున్న ఎస్సీ, ఎస్టీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మ నాయక్, కిషన్‌సింగ్ రాథోడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్.మోహన్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ్‌లాల్‌నాయక్, బాబురావు నాయక్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆశయాలను కొనసాగించాలి



**ఆమదాలవలస, జూలై 31 ప్రభాతవార్త :** ఏపీలో జనరంజక పాలనకు శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజలందరూ బాసటగా నిలవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ కోరారు. శ్రీకాకుళం రూరల్, మండలం వాకలవలస ప్రైవేటు కళ్యాణ మండపంలో గాంధీ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమదాలవలసలో గల వైఎస్సార్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి బైక్ ర్యాలీతో కళ్యాణ మండపం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు గాంధీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మునుపెన్నడూ లేనివిధంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందిస్తున్నారని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా పథకాలను డోర్ డెలివరీ విధానంలో అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని ఆయన తెలిపారు. అవినీతికి తావు లేకుండా మధ్యవర్తులతో సంబంధం లేకుండా సచివాలయం ద్వారా చేపడుతున్న పథకాల పంపిణీ సత్ఫలితాలు ఇస్తుందని వెల్లడించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో మరల ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని గెలిపించే దిశగా ప్రజలంతా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గంలోని సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, పొందూరు మండలాల నుంచి పలువురు అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా 'ఆనెపు'



**పాలకొండ, జూలై 31 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బూర్జ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనెపు రామక్రిష్ణం నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖ పట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంపి జివిఎల్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షులు కొనతాల శ్రీనవాసరావు, ముఖ్య నాయకులు చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులను ఆనెపు ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆనెపు రామక్రిష్ణం నాయుడును ఘనంగా దుశ్శాలువలతో సన్మానించారు. శ్రీకాకుళం జిల్లాలో బిసి సంఘ నేతగా, తెలుగుదేశం పార్టీ కీలక నాయకునిగా గుర్తింపు పొందిన ఆనెపు రామక్రిష్ణంనాయుడు పెద్దలకు ఆకర్షితులు కావడంతో ఈ పదవి లభించింది. ఈ సందర్భంగా రామక్రిష్ణంనాయుడు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో ఆనందకరమని, అయితే బిసి సంక్షేమ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు.

# ప్రమాదబాధిత పూజారికి ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం, జూలై 31 ప్రభాతవార్త :** మండలం తేలుకుంచి గ్రామానికి చెందిన వనమాల గోపాలకృష్ణ అనే పూజారి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. బైక్‌లో వస్తుండగా ప్రమాదం జర గడంతో తీవ్ర గాయాలయ్యాయి. వైద్య చికిత్స నిమిత్తం డబ్బులు అవసరం కావడంతో అదే గ్రామానికి చెందిన యువభారత్ సేవాఫౌండేషన్ 10వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థికసాయం చేసి ఆదుకుంది. క్షతగాత్రుని భార్యకు ఆ మొత్తాన్ని అందజేశారు.

# ఉమిలాడలో ఉచిత రేషన్ కూపన్లు పంపిణీ



**సంతబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని ఉమిలాడలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యంకు సంబంధించిన కూపన్లను పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వలంటీర్లుకు పంపిణీ చేశారు. స్థానిక సచివాలయంలో వాలంటీర్లుతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు గాను రేషన్ బియ్యం కూపన్లను వాలంటీర్లు అందించి లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించే బాధ్యత మీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి ఉప్పాడ లోకనాథం, అడ్ల అప్పారావు, మేరుగు కాంతారావు, వీఆర్వో మంగులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొత్తగా 346 పింఛన్లు మంజూరు : ఎంపీడీఓ



**కొత్తూరు, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని 27 సచివాలయాల పరిధిలో నూతనంగా 346 పింఛన్లు మంజూరైనట్లు కొత్తూరు ఎంపిడిఓ బి.చిన్నమ్ముడు 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన కొత్త పింఛన్ల మంజూరులో ఆగస్టు నెలకు సంబంధించి మండలానికి 346 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. ఈ మేరకు 27 సచివాలయాల పరిధిలో స్థానిక ఎంపిడిఓ తెలిపిన వివరాలు ప్రకారం సోమరాజపురం 16, బలద 8, బమ్మిడి 8, దిమిలి 10, గొట్టిపల్లి 5, గూనభద్ర 14, గురండి 14, ఒంద్రుజోల 9, కడుము 30, కర్లెమ్మ 30, కొత్తూరు వన్ 15, కొత్తూరు టు 20, మాతల 7, కుంటిభద్ర 12, కురిగాం 11, లబ్బ 8, మదనాపురం 11, మాకవరం 13, మెట్టూరు బిట్ వన్ 10, నేరడి 15, నివగాం 3, పారాపురం 13, పొన్నుటూరు 14, సిరుసువాడ 17, పనస 9 మెట్టూరు బిట్ టు 13, మెట్టూరు బిట్ త్రీ 11 పింఛన్లు మంజూరైనట్లు ఆమె పేర్కొన్నారు.

# మండుటెండలతో ఖాళీగా ప్రధాన రహదారులు

## – వర్షాకాలంలో ఉక్కపోతతో విలవిలలాడుతున్న ప్రజలు

**మెళియాపుట్టి, జూలై 31 ప్రభాతవార్త :** ప్రతి ఏడాది జూన్ నెల మొదలయ్యిందంటే తొలకరి చినుకులతో ప్రారంభమయ్యి జూలై, ఆగస్టు మాసాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. దీంతో వాగులు, వంకలు నిండుతూ ఎటూ చూసినా జలమయమవుతాయి.అయితే ప్రస్తుత రోజుల్లో మాత్రం అధికంగా ఎండలు మండుతూ వేసవికాలం తలపించేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే ఓ వైపు ఇప్పటికే రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదై పలు జిల్లాలు జలమయమైన విషయం అందరికీ తెల్సిందే. అయితే సిక్కోలు జిల్లాలో సైతం ఇదివరకు గత కొద్ది రోజుల వరకు ఓ మోస్తరుగా వర్షాలు కురిశాయి. అయితే ప్రస్తుత రోజుల్లో మాత్రం సుమారు 30 నుంచి 35 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్లు సమాచారం. అయితే మెళియాపుట్టి మండలంనకు మాత్రం గత రెండు మూడేళ్లుగా అతివృష్టి లేకుంటే అనావృష్టి. దీంతో మండలంలో గల పలువురు రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడే పరిస్థితి కనిపిస్తోంది. ఒక వేళ సకాలంలో వర్షం కురిసింది అని రైతు ఆనందించేలోపు పంట చేతికందే క్రమంలో అధికంగా వర్షాలు కురిసి చేతికందిన పంట తుడుసు పెట్టుకుపోయే పరిస్థితి నెలకొంటుంది. అంతే కాకుండా ప్రస్తుత రోజుల్లో అత్యధికంగా ఎండలు మండుతున్న క్రమంలో ప్రధాన రహదారులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అదే విధంగా వర్షాకాలంలో కూడా ఉక్కబోతలు ప్రజలకు తప్పడం లేదు.

# కుంటిభద్రలో యువత సాయంతో రోడ్డు మరమ్మతు



**కొత్తూరు, జూలై 31 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామంలో స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టినట్లు కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి రంజిత్‌కుమార్, ఎంపిటిసి ఎ.నాగేశ్వరరావులు సంయుక్తంగా అన్నారు. గత ప్రభుత్వం అలసత్వం వలన ఎన్నో ఏళ్లుగా మరమ్మతుకు నోచుకోని రోడ్డు కనీసం ఈ ప్రభుత్వ హయాంలోనైనా రోడ్డు అవుతుందన్న ఆశతో గ్రామస్తులంతా ఎదురు చూస్తున్నామన్నారు. రోడ్డు మార్గం సరిగా లేనందు వలన ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన గ్రామ యువత స్వచ్ఛందంగా ముందుకువచ్చి రహదారి మరమ్మతులు చేయడం వల్ల గ్రామస్తులందరూ యువత పనితీరుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి ఎ.రంజిత్‌కుమార్ మరియు ఎంపిటిసి ఎ.నాగేశ్వరరావు,యువత పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న హోమియో వైద్యం



**సారవకోట, జూలై 31 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లాలో హోమియో వైద్యం ప్రభుత్వాసుపత్రులు 16 ఉండగా ఇప్పటికే 8 మూత పడ్డాయి. చీడిపూడి, శ్రీముఖలిగం, రాజాం మూడు చోట్ల ఫార్మసిస్టులతో నడిపిస్తున్నారు. తోటాడ, బాసారు, పాతపట్నం, తలతరం, సంత ఉరిటి, జగతి, మామిడిపల్లి కేంద్రాలు మేసి వేశారు. పొన్నాడ, కింతలి, బ్రాహ్మణతర్ల, తెంబూరు, తొగరాం, శ్రీకాకుళంలో వైద్యులున్నారు. చీడిపూడి, శ్రీముఖలింగం, తెంబూరు కేంద్రాలకు ఒకే వైద్యులు ఉమా గౌరీ డ్రాయింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అన్నీచోట్ల మౌళిక వసతి సౌకర్యాలు లేవు. ప్రభుత్వం స్పందించి అభివృద్ధికి బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విజ్ఞాన్ ప్రైవేటు పాఠశాలలో ఎన్నికలు



**కంచిలి, జూలై 31 ప్రభాతవార్త :** స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. అంతే గాక పాఠశాలలో ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలో బ్యాలెట్ బాక్స్‌లో ఓట్లు వేసేటట్లు స్కూల్ ప్రిన్సిపాల్ చిగురువలస ఆదినారాయణ పర్యవేక్షించారు. 622 మంది విద్యార్థులు ఓట్లు వేశారు. ఎస్‌పిఎల్ సాయిహర్ష, ఎఎస్‌పిఎల్‌గా తనూషలు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు పార్వతి, శిరీష, నవతలు ఉన్నారు.

# అవసరమైతే అత్యవసర సేవలు నిలిపి వేస్తాం!




**రేగిడి, జూలై 31 ప్రభాతవార్త :** శ్రీకాకుళం యుటిఎఫ్ కార్యాలయంలో ఎపి వన్‌హెచ్‌ఎం జెఎసి రాష్ట్ర చైర్మన్ దయానిధి ఆధ్వర్యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ 17 జనవరి 2022 జిఓ నెంబరు 5 మరియు 7 ఉత్తర్వులు జారీ చేసి ఉన్నప్పటికీ నేటికీ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు మినిమం టైంస్కేలు అమలు చేయకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకుని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని లేదంటే రాష్ట్రంలో ఉద్యోగులందరూ పెద్దఎత్తున పోరాటానికి సమాయత్తం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎన్‌హెచ్ ఎంజె ఎసి రాష్ట్ర కోశాధికారి జెసింహాచలం, యుపిహెచ్‌సి జిల్లా అధ్యక్షులు ఎం.మహేశ్వరరావు, 2వ ఎఎన్‌ఎంలు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.స్వాతి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాకరాపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ



**సంతబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం కాకరాపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. స్థానిక ఎంపిటిసి ప్రతినిధి చింతాడ చిన్నారావు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జైభీమ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాకరాపల్లి పంచాయతీ ఇన్‌చార్జ్ పీస పాపారావు, రవి, శ్రీరాములు, గోవింద్, మురళి, సింహాచలం, మాధవ, శ్రీను, నీలయ్య, అప్పారావు, యువకులు పాల్గొన్నారు.

# నాగయ్యరెడ్డిని పరామర్శించిన టీడీపీ నేతలు



**కోటబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల ఉపాధ్యక్షులు కల్లి నాగయ్యరెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత నాయకుడు మెండ దాసునాయుడు ఆదివారం నాగరెడ్డి గృహంలో పరామర్శి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. అలాగే గంగరాం గ్రామానికి చెందిన ఇలగట్టపు శివరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈయనను కూడా పలువురు టీడీపీ నాయకులు పరామర్శించారు. ఈ మేరకు మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, గుండ లక్ష్మణరావు, పైల తవిటయ్య, శిమ్మనారాయణరావు, పల్లి రాంబాబు, తదితరులు ఉన్నారు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్ అనారోగ్యానికి గురయ్యారు. ఈయనను కొత్తపేటకు చెందిన కింజరాపు యువసేన సభ్యులు పరామర్శించారు.

# జనసేన నాయకులు భారీ ర్యాలీ




**ఆమదాలవలస, జూలై 31 ప్రభాతవార్త** ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. గడచిన ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి రాగానే మూతపడ్డ ఆమదాలవలస చక్కెర కర్మాగారం తెరిపిస్తామని హామీ ఇచ్చి మూడేళ్ల పాలన గడిచినప్పటికీ, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అధికార నాయకులకు గుర్తు చేసేలా నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యన్నారాయణ మాట్లాడుతూ హామీలను నెరవేర్చని పక్షంలో రాజకీయ సన్యాసం చేస్తానని పలికిన సభాపతి తమ్మినేని సీతారాం వాగ్దానాలను గుర్తు చేశారు. అనంతరం మాట్లాడిన రామ్మోహనరావు స్థానికంగా ఉన్న ఇరు పార్టీల నాయకులు ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25
సోమవారం 01 ఆగస్టు 2022

# జగనన్న కాలనీల్లో తాత్కాలిక రహదారులు



**పాలకొండ, జూలై 31 ప్రభాతవార్త :** పాలకొండ లుంబూరు గ్రామ పరిధిలో నిరుపేదల కోసం వేసిన జగనన్న కాలనీ లేఅవుట్లలో నిర్మాణాలకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. ఆదివారం కమిషనర్ నడిపేన రామారావు ఆదేశాల మేరకు ఈ రహదారి నిర్మాణాలు వేగవంతం చేశారు. రెండు రోజులుగా వర్షం తెరుపునివ్వడంతో ఈ రహదారులు వల్ల ఇళ్ల నిర్మాణాలకు మెటీరియల్, మంచినీరు తరలించేందుకు మార్గ సుగమం అవుతుందన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలు కూడా ఏర్పాటు చేశామని, లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి తమ సొంతింటి కల నెరవేర్చుకోవాలని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈ అర్బన్ అవుట్ భవిష్యత్తులో సుందరంగా తీర్చిదిద్దేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించనున్నట్టు కమిషనర్ స్పష్టం చేశారు.

# కత్తివరం గ్రామం వద్ద రోడ్డుకు శంకుస్థాపన

**కంచిలి, జూలై 31 ప్రభాతవార్త :** కంచిలి మండలం కత్తివరం పంచాయతీలో గల కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డుకు ఎంపిపి పైల దేవదాసురెడ్డి శంకుస్థాపన చేశారు. ఆదివారం ఉదయం 130 మీటర్లు పొడవు గల సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 4లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు ఎంపిపి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గాశి శివధర్మారావు, ఎంపిటిసి పొందూరు మాదవి, జెడ్పీటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వర పాత్రో, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6న మండల సర్వసభ్య సమావేశం



**రేగిడి, జూలై 31 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 6న రేగిడి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించను న్నట్లు ఎంపిడిఓ గన్నవరపు కాశీ విశ్వనాథరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశం ఎంపిపి ధార అప్పలనరసమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలస్థాయి నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సర్వసభ్య సమావేశానికి హాజరవ్వాలని తెలిపారు.

# బోరుభద్రలో 'చెత్తశుద్ధి' కరువు

**సంతబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని తీర ప్రాంతం కూడలి అయిన బోరుభద్ర గ్రామంలో అపారిశుధ్యం తాండవిస్తుంది. ప్రభుత్వం పారిశుధ్యం మెరుగు కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసిందనే చెప్పాలి. . అధికారుల హడావుడి తప్పా ఏగ్రామం పొలిమేరలు చూసినా పెంట కుప్పలే దర్శనం ఇస్తున్నాయి. బోరుభద్ర ప్రధాన రహదారి చెంతనే పంచాయతీ పనివాళ్లు స్థానికులు డంపింగ్‌యార్డు పెట్టడం వల్ల రహదారి పైకి చెత్త చేరి దుర్గంధ భరితంగా తయారైంది. ఈ దారి వెంబడి వెళ్లేవారు ముక్కు మూసుకొందే దాటి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిత్యము ఈ రహదారి వెంబడి బస్సులు, ఆటోలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారికి కొద్ది దూరంలో చెత్త వేసుకోవడానికి స్థలం ఉన్నప్పటికి పక్కనే వేయడం వల్ల రహదారిపైకి చెత్త చేరుతుంది. అలాగే ఈ చెత్తపై కుక్కలు చేరి పాదచారులకు, వాహన చోదకులకు దడ పుట్టిస్తున్నాయి. అదే విధంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య కేంద్రం పరిసరాలు కూడా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. ఇప్పటికైనా పంచాయతీ పెద్దలు, సచివాలయం సిబ్బంది పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి



**రణస్థలం జూలై 31ప్రభాతవార్త :** ఎపి రాష్ట్రంలో రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని రజక సంఘం జిల్లా నాయకులు గురజాపు రాము, సోపేటి రామారావు, కుప్పిలి సూర్యనారాయణ, శీల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఎచ్చెర్ల నియోజకవర్గ రజక సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17రాష్ట్రాల్లో 4కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకుల ఎస్సీ రిజర్వేషన్ పొందుతున్నారన్నారు. రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించుటకు గతంతో రజకుల స్థితిగతులు తెలుసుకోవటానికి త్రిసభ్య కమిటీ పర్యటించిందన్నారు. ఒకే దేశంలో ఒకే జీఎస్సీటీ అమౌతున్నప్పుడు ఒకే దేశంలో ఉన్న రజకులు ఒకే కులానికి చెందిన వారిగా పరిగణించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న చేదోడు పథకం షాపులున్న 80శాతం మంది అర్హులైన రజకులకు అందలేదని వారు ఆరోపించారు. ఎచ్చెర్ల మండలంలో ధర్మవరం గ్రామంలో 150కుటుంబాలు రజక వృత్తినే ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తుండగా కేవలం 2కుటుంబాలకు మాత్రమే ఈపథకం మంజూరైందన్నారు. రజక వృత్తుదారులందరికీ చేదోడు పథకం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 50ఏళ్లు దాటిన రజకులందరికీ వృద్ధాప్య పింఛన్ అందించాలనివారు ప్రభుత్వాన్ని కోరారు. రజకులకు చట్ట సభల్లో ప్రాధాన్యత కల్పించి, నామినేటెడ్ పదవులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 25రజక కుటుంబాలు ఉన్నచోట దోభీఘాట్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. రజకులపై జరుగుతున్న కుల బహిష్కరణలు, దాడులు, దౌర్జన్యాలకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు మోపంగి రామారావు, ధమరసింగి మహాలక్ష్మి, శీల సురేష్, కోస్టు అప్పన్న, శీల రామారావు, కోస్టు రమణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# కొండములగాం మోడల్ స్కూల్ సీట్ల భర్తీలో అవకతవకలు

**రణస్థలం జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని కొండములగాం మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి భర్తీ చేసిన సీట్లలో అవకతవక జరిగాయని నారువ గ్రామానికి కొల్లి రాము ఆరోపించారు. ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తన కుమారుడు కొల్లి పణీంద్రకు కొండములగాంలో మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి ఎంపికగా జాయినింగ్ కోసం వెళితే కుల ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని సిబ్బంది సూచించగా మరుసటిరోజు కుల ధృవీకరణపత్రం తీసుకొని తన కుమారుడుని జాయినింగ్ చేసేందుకు వెళ్లగా సీటు రాలేదని చెప్పడంతో అవాకయ్యానని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కొండములగాం మోడల్ స్కూల్‌లో ఎంపికైన విద్యార్థుల సీట్లును ప్రిన్సిపాల్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కలిసి వారికి నచ్చినవారికి సీట్లును కేటాయించుకున్నారని ఆయన ఆరోపించారు.

# మాచర్ల నియోజకవర్గం ట్రైలర్ లాంచ్

నితిన్ మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజకవర్గం. ఈచిత్రం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన చార్ట్‌బస్టరన పాటలు , మాచర్ల యాక్షన్ దమ్కీ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచాయి.. గుంటూరులోని బ్రాడీపేటలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ వేడుకలో నితిన్‌తోపాటు కృతిశెట్టి, కేథరిన్ థ్రెస్సా, సుధాకర్‌రెడ్డి, నికితా రెడ్డి, సముద్రఖని, కాసర్ల శ్యామ్, జానీ మాస్టర్ పాల్గొన్నారు.. ట్రైలర్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మైండ్ బ్లోయింగ్ అన్పించింది. నితిన్, కృతిశెట్టి లవ్లీ ఎంట్రీతో కూల్‌గా మొదలైన ట్రైలర్ వెన్నెల కిశోర్, రాజేంద్రప్రసాద్, మురళీ శర్మ పంచిన హాస్యంతో పర్ఫెక్ట్ వినోదం అందిం



చింది.. కలెక్టర్ సిద్ధార్థరెడ్డిగా నితిన్ ఈచిత్రంలో కన్పించారు. రాజప్పగా సముద్రఖని విలన్ ఎంట్రీ అదిరిపోయేలా ఉంది. నితిన్ క్యాజువల్స్‌లో స్టన్నింగ్ కన్పిస్తూనే ఇన్‌బిల్డ్ ఊర మాస్ క్యారెక్టరైజేషన్ బ్రిలియంట్‌గా అన్పించారు. డైలాగులు అదిరిపోయాయి.. శ్రేష్ఠ్ మూవీస్ ప్రొడక్షన్ వాల్యూసన మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. ప్రసాద్ మూరెళ్లసినిమాటోగ్రఫీ రిచ్‌గా ఉంది.. మహతిస్వరసాగర్ నేపథ్యసంగీతం అలరించింది.. ఆగస్టు 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. హీరో నితిన్ మాట్లాడుతూ, ప్రేక్షకుల ఎనర్జీ చూస్తుంటే ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. ఇండ్రస్టీకి వచ్చి ఇరవై ఏళ్లు అవుతోందని, మీ ఆదరణ, ప్రేమ లేకపోతే ఈ ప్రయాణం జరిగేది కాదన్నారు. మీ ప్రేమ ఎపుడూ ఇలాగే ఉండాలన్నారు..ఆగస్టు 12న సినిమా రాబోతోందన్నారు.. సినిమాలోని పాటలను హిట్ చేశారని, అలాగే చిత్రాన్ని కూడ హిట్ చేయాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనిల్‌రావిపూడిగారికి థాంక్స్ అని తెలిపారు. కృతిశెట్టి, కేథరిన్‌థ్రెస్సాలతో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. సంగీత దర్శకుడు సాగర్ మంచి పాటలు, నేపథ్య సంగీతం ఇచ్చారని తెలిపారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ట్రైలర్ చూస్తుంటే ఈచిత్రం కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని అన్పిస్తోందన్నారు. ఈ మధ్యకాలంలో ఇంత మాస్ యాక్షన్ చూడలేదన్నారు.. కార్యక్రమంలో కృతిశెట్టి, సముద్ర ఖని, కేథరిన్ థ్రెస్సా, జానీ మాస్టర్ తదితరులు మాట్లాడారు.




## సౌత్‌వైపు ఫోకస్!

అందాల భామ జాన్వీకపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వటానికి సమయం ఆసన్న మైందని తెలుస్తోంది. ఒకవైపుబాలీవుడ్‌లో నటిస్తూనే సౌత్‌వైపు ఆమె ఫోకస్ పెట్టబోతోందని సమాచారం.. ఈమేరకు ఆమె తండ్రి బోనీకపూర్ కూడ లైన్‌క్లియర్ చేశారని సమాచారం.. ఇదిలా ఉంటే సౌత్‌లో పెద్ద ప్రాజెక్టుల కోసం చూడాలని ముంబైలోని తన మేనేజర్లకు జాన్వీ ఆదేశించిందని తెలిసింది.. అయితే తెలుగు తెర విషయానికొస్తే జాన్వీ ఏ హీరో సరసన ఎంట్రీ ఇవ్వబోతుందో తెలియాల్సి ఉంది..కాగా మొదట్లో జాన్వీ దక్షిణాదివైపు అంతగా ఆసక్తి చూపించలేదు.. కానీ ఇపుడు పరిస్థితులు మారాయని తెలుస్తోంది..పైగా ఇపుడు తెలుగు సినిమారేంజ్ దేశవ్యాప్తంగా పెరిగి పోవటం తో దక్షిణాది సామర్థ్యాన్ని ఆమె అర్థం చేసుకుందనే టాక్ విన్పిస్తోంది.. అందుకే ఆమె తెలుగు ప్రాజెక్టులకు సైన్ చేయాలనుకుంటున్నట్టు సమాచారం.. పైగా ఇపుడామె తెలుగు స్క్రిప్టులను కూడ వింటోందని తెలిసింది.

# ప్రొఫెసర్ విశ్వామిత్ర..



శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ , మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై కలెక్షన్ కింగ్ మోహన్, మంచులక్ష్మి నిర్మిస్తున్న చిత్రం అగ్నినక్షత్రం.. ఇటీవలే ఈసినిమా టైటిల్ ను రివీల్ చేసిన సంగతి తెలిసిందే.. తాజాగా ఆదివారం డాక్టర్ మంచు మోహన్‌బాబు ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో ప్రొఫెసర్ విశ్వామిత్రగా ఆయన నటిస్తున్నారు.. తన ఆలోచనలతో, ఆదర్శాలతో కొండలను సైతం కదిలించగల, డాషింగ్ డైనమిక్ సైక్రియాట్రిస్ట్ , ప్రొఫెసర్ ..గంభీరమైన లుక్‌తో మోహన్ బాబు ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో ఈసినిమాలో అలరించబోతున్నారని చూస్తే తెలుస్తోంది.. తొలిసారిగా డాక్టర్ మోహన్ బాబు ,ఎవర్‌చార్మింగ్ మంచు లక్ష్మిప్రసన్న కలిసి తెర పంచుకుంటున్న ఈచిత్రంలో విలక్షణ నటుడు సముద్రఖని కీలక పాత్రలోనటిస్తున్నారు. మలయాళంలో విభినన పాత్రలు పోషించిన మలయాళ నటుడు సిద్ధిక్ విలన్‌గా నటిస్తున్నారు. చైత్ర శుక్ల ద్వితీయ ముఖ్యపాత్రలో , విశ్వంత్ కథా నాయకుడిగా, జబర్దస్త్ మహేష్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రతీక్ ప్రజోష్ దర్శకత్వం వహిస్తున్నారు.. లిజో కెజోస్ సంగీతం అందిస్తున్నారు.

# ‘దోచేవారెవరురా’ టీజర్ రిలీజ్

ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌పై బొడ్డు కోటేశ్వరరావు నిర్మాతగా సీనియర్ దర్శకుడు శివనాగేశ్వరరావు తెరకెక్కిస్తున్న చిత్రం ‘దోచేవారెవరురా’. ఇప్పటికే దర్శకుడు రాంగోపాల్‌వర్మ చేతులమీదుగా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. దీంతోపాటు లిరికల్‌సాంగ్‌కు కూడ



ప్రేక్షకులనుంచి స్పందనవచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి మరోఅప్‌డేట్ ఇచ్చారు.. దర్శకధీరుడు రాజమౌళి చేతులమీదుగా టీజర్‌ను విడుదల చేశారు.అనంతరం రాజమౌళి మాట్లాడారు.. తాను శివనాగేశ్వరరావు గారిసినిమాల్లోని కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌ను బాగా ఎంజాయ్ చేస్తానని అన్నారు. ఆయన తెరకెక్కిస్తున్న ఈచిత్రం కూడ అంటే ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని నమ్ముతున్నానని అన్నారు. ఈసినిమా టీజర్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు..అన్ని కార్యక్రమాలుపూర్తిచేసి ఆగస్టులోనే సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. త్వరలోనే వివరాలు తెలియజేస్తామన్నారు.

## ఇలాంటి కథలు రేర్‌గా వస్తుంటాయి

స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న చిత్రం సీతారామం.. వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు.. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంపై ప్రేక్షకుల్లోభారీ అంచనాలు ఉన్నాయి. ఆగస్టు 5న ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా హీరోయిన్ మృణాల్‌ఠాకూర్ మీడియాతో ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు..

**మీ కెరీర్ సీరియల్‌తో మొదలైంది.. ఇపుడు పాన్‌ఇండియా మూవీ చేయటం ఎలా అన్పిస్తోంది?**
నా మొదటి సీరియల్ బాలీవుడ్‌లో కుంకుమభాగ్య ..అ ది అన్ని భాషల్లో డబ్ అయ్యింది.నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది.. ఇలా తెలుగులో వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో హీరోయిన్‌గా చేస్తానని అనుకోలేదు. అందులోనూ దుల్కర్ సల్మాన్ హీరోగా, అశ్వనీదత్ నిర్మాతగా చేస్తున్న సినిమా నాకు ఇదో గొప్ప అచీవ్‌మెంట్.

**సీత పాత్రకు దర్శకుడు మిమ్మల్ని ఎలా ఎంపిక చేశారు?**
హిందీ జర్సీ రీమేక్ షూటింగ్ జరుగుతుండగా నేను చండీగర్‌లో ఉన్నాను.. హనుగారు ఫోన్‌చేసి ఒకసారి కలవాలన్నారు. అలా ముంబైలో కాఫీషాప్‌లో కలిశాం.. ఆ తర్వాత పూర్తి కథను ఆఫీసులో విన్నా... ఆయన నేరేషన్ చేసే విధానం నా ఎగ్జయిట్‌మెంట్ చూసి వెంటనే ఫిక్స్ చేశారు..

**మహానటి సినిమాచూశారట కదా?**
నా మొదటిసినిమా లవ్ సోనియా.. ఫిలింఫెస్టివల్‌లో మెల్‌బోర్న్‌లో జరుగుతుండగా, అక్కడ నాగ్‌అశ్విన్‌గారు కలిశారు.అక్కడ మహానటి సినిమా గురించి నాగ్ వచ్చారు. అందులో కీర్తిసురేష్ అద్భుతంగా నటించింది.. అలా నాగ్ గారు పరిచయం వైజయంతీ ఫిలింస్‌లో నేను భాగమయ్యాను..

**ఆ తర్వాత సినిమాలు చేయకపోవటానికి కారణం?**
లవ్ సోనియా హిట్ తర్వాత కొంతకాలం గ్యాప్ వచ్చింది. మా అమ్మగారు ఏదైనా సీరియల్ చేయవచ్చు కదా అన్నారు.. నాకు మంచి అవకాశం వస్తుందనే నమ్మకంతో ఉన్నాను.. అలా నమ్మకం నిజమైంది.. నా లవ్‌సోనియా సినిమా అన్ని భాషల్లోనూ వచ్చింది.

**సీత పాత్ర ఎలా అన్పించింది?**
సీతారామంలో సీత పాత్ర చేయటం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి నటికి సీత పాత్ర చేయాలనే డ్రీమ్ ఉంటుంది.. నేను ధైర్యంగా చెబుతున్నా.. ఇది నా పుట్టినరోజు గిఫ్ట్‌గా భావిస్తున్నాను.

**రొమాంటిక్ సినిమాలో చేయటం ఎలా ఉంది?**
సీతారామం ఇండియన్ సినిమాలో బేక్‌త్రూ అవుతుంది..నాకు కథక్ అంటే ఇష్టం.. ఇందులో కొరియోగ్రాఫర్ బృందగారు చాలా ఎక్స్‌ప్రెషన్స్ చూపించారు. ఇది రొమాంటిక్ ప్రాజెక్టు.. సీతారామంలో నా పాత్రలో ఐదు షేడ్స్ ఉంటాయి.. కెరీర్‌లో అరుదుగా వచ్చే పాత్ర ఇది.. దుల్కర్‌తో నటించటం చాలా ఆనందంగా



ఉంది.

**సీత పాత్ర ఎంత రొమాంటిక్‌గా ఉంటుంది?**
ట్రైలర్‌లోనే మీకు కన్పిస్తుంది. సినిమాలో చూస్తే మీకు బాగా అవగాహన అవుతుంది.

**రష్మికతో నటించటం ఎలా అన్పించింది. మీ ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ ఉన్నాయా?**
రష్మికలో ఎనర్జీ లెవల్ ఎక్కువ. తను ఒక రోజు ముంబై, మరోరోజు చెన్నై, ఫారిన్ ఇలా చలాకీగా తిరుగుతుది. సెట్‌లో చాలా హుషారుగా ఉంటుంది. అందరినీ చాలా కేర్ తీసుకుం టుంది.. తను కేర్‌ఫుల్‌గా ఉంటుంది. మా కాంబినేషన్‌లో సీన్స్ సినిమాలో చూడాల్సిందే.

**మీరు పర్సనల్‌గా సీతాగా ఉంటారా? సత్యభామగానా? రుక్మిణిగా ఉంటారా?**
ఆ ముగ్గురిని మిక్స్ చేస్తే మృణాల్ ఠాకూరన అవుతుంది. ఏది ఏమైనా ప్రతి ఒక్కరిని నుంచి ఒక్కో విషయం నేర్చుకుంటాం.. అలా ఈ సినిమాలో ప్రతి వారి నుంచి నేర్చుకుని బెటర్ అయ్యాను..

**సీతగా ట్రెడిషన్ దుస్తుల్లో ఎలా అన్పిస్తుంది?**
ఇంతకు ముందు నేను మోడ్రన్ దుస్తులు వేసి చేశాను.. తొలి సారిగా ఇండియన్ ట్రెడిషన్‌లో నన్ను నేను చూసుకోవటం ఆనందంగా ఉంది. సీతగా అందరూ ఓన్ చేసుకుంటున్నారు. ఈసినిమా ట్రైలర్ చూశాక, తెలుగు, తమిళ, మలయాళంలోనూ వస్తున్నాయి. ఇందుకు అశ్వినీదత్, స్వప్నగారికి నేను రుణపడి ఉంటాను..

**కొత్త సినిమాలు?**
పీసా అనే సినిమా బాలీవుడ్‌లో చేస్తున్నా.. ఇండియా బంగ్లాదేశ్ వార్ చిరతం.. ఆదిత్యరాయ్ కపూర్‌తో ఓ సినిమా పూజా మేరీ జాన్ అనే సినిమాచేశాను.

# కామెడీ డ్రామా ‘కళాపురం’

రా మూవీగా ‘పలాస 1978’ను రూపొందించి ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు కరుణకుమార్.. ఆ తర్వాత శ్రీదేవి సోడా సెంటర్ వంటి రా అండ్ రస్టిక్ కాన్సెప్ట్ చిత్రంతో మరోసారి ప్రేక్షకులను అలరించారు.. ఇపుడు కామెడీ డ్రామాగా కళాపురంతో అలరించటానికి సిద్ధంగా ఉన్నారు.. జీ స్టూడియోస్ సమర్పణలో ఆర్4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శ్రీను, రక్షిత్ అల్లూరి



తదితరులు నటించారు. కరుణకుమార్ గత రెండు చిత్రాలకు భిన్నంగా కళాపురం సినిమాను రూపొందిస్తున్నారు. ఈ ఊరిలో అందరూ కళాకారులే అనేది సినిమా క్యాప్షన్‌గా పెట్టారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ఫస్ట్‌లుక్‌లో సినిమాలో ప్రధానపాత్ర ధారులందరూ కన్పించారు. అన్ని పాత్రలు చాలా ఆసక్తికరంగా అన్పిస్తున్నాయి. సిట్యువేషనల్ కామెడీతో ప్రేక్షకులను అలరించటానికి దర్శకుడు రెడీ అవుతున్నారు. ఈసినిమాను ఆగస్టు 26న విడుదల చేస్తున్నారు. మణిశర్మ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



ఈవెంట్ పిక్: తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ‘బింబిసార’ యూనిట్ . చిత్రంలో నందమూరి కళ్యాణ్‌రామ్ తదితరులు

# ‘మాటరాని మౌనమిది’ ...







రుద్ర పిక్చర్స్, పిసిర్ గ్రూప్ సమర్పణలో శుక్ర దర్శకుడు సుకు పూర్వాజ్ రూపొందిస్తున్న సినిమా మాటరాని మౌనమిది.. మహేష్‌దత్త, సోని శ్రీవాస్తవ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. లవ్‌స్టోరీ, థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో మల్టీజోనర్‌గా రూపొందుతోంది.. తుది హంగులు అద్దుకుంటున్న ఈచిత్రం ఆగస్టు 19న విడుదల కాబోతోంది.. తాజాగా ట్రైలర్‌ను పాన్‌ఇండియా స్టార్స్ చిరంజీవి, పవన కల్యాణ్, ప్రభాస్,అల్లు అర్జున్ ఆశీస్సులతో రిలీజ్ చేశారు.. మాటరాని మౌనమిది.. మూవీ ట్రైలర్ చూస్తుంటే లవ్, మిస్టరీ థ్రిల్లర్‌గా ఈసినిమా తెరకెక్కినట్టు తెలుస్తోంది.. స్నేహితుడిలా ఉండే బావ ఇంటికి వెళ్తాడు హీరో. అక్కడ అతనికి మాటలు రాని క్లాసికల్ డాన్సర్ పరిచయం అవుతుంది. ఈ అమ్మాయితో రిలేషన్ ఏర్పడుతుంది.. ఒకరోజుహీరో బావ ఇంట్లో అనూహ్యమైన ఘటనలు జరుగుతాయి.. అవి ఇప్పటి దాకా తను చూడని , వినని ఆ ఇన్సిడెంట్స్ అందరికీ షాక్‌కు గురిచేస్తాయి. ఆ ఘటనలు, ఏంటి? అంతుచిక్కని అదృశ్యశక్తి ఏం చేసింది? అనేది ట్రైలర్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది.. ఈసినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, లిరికల్ పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా కొత్తగా ఉంటుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇపుడు ట్రైలర్ ఆ అంచనాలు మరింత పెరిగేలా చేసింది..ఆగస్టు 19న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతోందని మేకర్స్ తెలిపారు.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ‘రుద్రాక్షపురం’



మ్యాక్‌వుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మణిసాయితేజ, వైదూర్య, పవన్ వర్మ, వర్షిత, పూజా ప్రధాన తారాగణగా ఆర్‌కె గాంధీ దర్శకత్వంలో కొండ్రాసి ఉపేందర్, కనకదుర్గరాజు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం రుద్రాక్షపురం.. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈచిత్రం ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. పక్కా యాక్షన్ థ్రిల్లర్ ఓరియెంటెడ్ మూవీగా రూపుదిద్దుకుంటోంది.. ఈచిత్రాన్ని త్వరలోనే విడుదల చేయనున్నామని మేకర్స్ తెలిపారు. దర్శకుడు ఆర్కే గాంధీ మాట్లాడుతూ, ఈసినిమాకు సంబంధించి డబ్బింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు హైదరాబాద్, నెల్లూరు, బెంగళూరు, వైజాగ్‌లోని పలు ప్రాంతాల్లో షూటింగ్ జరిపినట్టు తెలిపారు. నూతన నటీనటులతో పాటు సీనియర్ నటులు ఈచిత్రంలో నటించటం వల్ల చాలా బాగా వచ్చిందన్నారు.నిర్మాతలు ఎంతగానో సపోర్ చేశారన్నారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు..

విజయనగరం వార్త 25

సోమవారం, 01 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

# కొఠియా వివాదంపై మాటల్లేవ్!



**సాలూరు, జూలై 31 ప్రభాతవార్త :** ఎప్పటి నుంచో ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉన్న కొటియా గ్రామాలలో మొదటి నుంచి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచకపోవడంతో ఇదే అదును చూసుకుని ఒడిశా ప్రభుత్వం శరవేగంగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ కొద్దోగొప్ప అభివృద్ధి పనులు ఏపి సర్కార్ చేపట్టిన అడ్డుకోవడం గత కొంత కాలంగా జరుగుతుంది. ఈ మద్యన కొటియా గ్రామలైన ఎగువ గంజాయిభద్రలో ఏపి ప్రభుత్వం అంగన్వాడీ భవనం నిర్మాణ దశలో ఉండగా కొందరు ఆ భవన పునాదులు సైతం జెసిబితో పెకిలించిన విషయం అందరికీ తెలుసు దీనిపై కేసు కూడా నమోదైంది. ఒడిసా ప్రభుత్వం ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని ఇప్పుడు ఆంధ్ర అధికారులు, పోలీసు యంత్రాంగం గాని ఎప్పుడూ అడ్డు చెప్పిన దాఖలాలు లేవు గాని ఇప్పుడు అనుహ్యాంగా ఏపి ప్రభుత్వం అంగన్వాడీ భవనాన్ని వారు ద్వంసం చేసిన జిల్లా అధికారులుగాని, స్థానిక అధికారులు గాని మాట్లాడకపోవడం శోచనీయం. దీంతో ఇరు రాష్ట్రాల మద్దతుదారులు రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణకు దిగడం కొట్లాటకు దారితీసి పలువురికి గాయాలు పాలవ్వడంతో ఒడిసా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం. ఇదిలా ఉంచితే గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాజన్నదొర కొటియా గ్రామాల్లో ఉన్న గిరిజనులపై దౌర్జన్యం చేసిన, ఒడిశా దుందుడుగుతనానికి పాల్పడిన చర్యలకు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించారు. ఇప్పుడు గిరిజన సంక్షేమ మంత్రి, డిప్యూటీ సిఎం అయిన తరువాత అంగన్వాడీ భవనాన్ని కూల్చివేసిన ఘటన జరిగిన ఇన్ని రోజులైనా కనీసం మాట్లాడక పోవడం దీనిపై ఖండించకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఇంతకుముందు రెండు రాష్ట్రాల సిఎంలు కొటియా వివాదస్పదంపై చర్చలు జరిపి ఏడాది కావస్తున్న ఈ సమస్య పరిష్కారం ఒక్క అడుగు కూడా ముందుకు కదలక పోవడం మన ప్రజాప్రతినిదులు, అధికారులు డొల్లతనం బయటపడుతుంది. అంతేకాకుండా ఈ వివాదంపై కనీసం ప్రతిపక్ష నాయకులు స్పందిస్తున్నారు కానీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఈ ఘటనపై మాటల్వేవ్ మాట్లాడుకోల్లేవ్ అన్నట్టుగా వ్యవహరించిన తీరుపై ప్రజలు రకరకాలుగా విమర్శిస్తున్నారని పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# కాపులను అణగదొక్కేది జగన్మోహన్‌రెడ్డే : కళావెంకటరావు



**గరివిడి, జూలై 31 ప్రభాతవార్త :** కాపులను అణగదొక్కే జగన్మోహన్‌రెడ్డి కాపులపై కపట ప్రేమ ఒలక బోస్తున్నారని తెలుగుదేశంపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు ఆరోపించారు. ఆదివారం చీపురుపల్లిలో కిమిడి నాగార్జున స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. కాపులకు తీరని అన్యాయం చేసిన జగన్మోహన్‌రెడ్డి కాపులపై అభిమానం ప్రదర్శించడం దారుణమన్నారు. కాపులకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలుగుదేశంలో కాపులకు పెద్దపీట వేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రాజకీయంగా కాపులకు ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయింపు, జిల్లాపరిషత్ చైర్మన్లు పదవులు అప్పగించింది తెలుగుదేశమన్నారు. కాపు సామాజిక వర్గమే కాకుండా ప్రతీ ఒక్కరూ చదువుకుని విజ్ఞానవంతులయ్యారని వారు ఆలోచన చేస్తున్నారన్నారు. కాపులకు బిసీల్లో చేర్చే అంశం తన పరిధిలో ఉందో లేదో సిఎం జగన్ చెప్పాలన్నారు. కాపు కార్పొరేషన్ రుణాలు తొలగించడం అన్యాయమన్నారు. కాపుల ఓట్లు కోసం జగన్ చూపిస్తున్న ప్రేమను నమ్మే స్థితిలో కాపు సామాజిక వర్గం లేదన్నారు. సమావేశంలో జిల్లా టిడిపి అద్యక్షులు కిమిడి నాగార్జున, నియోజకవర్గ దేశం నేతలు పైలబలరాం, రౌతుకామునాయుడు, దన్నాన రామచంద్రుడు, తాడ్డి సన్యాసి నాయుడు, సారిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరాయ సాగర్ నుండి నీరు విడుదల



**బొబ్బిలి, జూలై 31 ప్రభాతవార్త :** రెండు జిల్లాలను కలుపుకొని ఉన్న వెంగళరాయి సాగర్ నీటి ఉప ముఖ్య మంత్రి, గిరిజన శాఖామంత్రి పీడిక రాజన్నదొర, బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకటచినప్పలనాయుడు లాంచనంగా విడుదల చేసారు. ఆదివారం మక్కువ మండలం లక్ష్మీపురం వద్ద ఉన్న వెంగళరాయసాగర్ జలాల కుడి, ఎడమ కాలువ తలుపుల తెరిచి పొలాలకు సాగునీరు విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ రైతు బాంధవుడు, రైతు శ్రేయోభిలాషి కీర్తిశేషులు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడలలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడుగా మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారన్నారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలతో సర్వం రైతులకు అన్నివిధాలగా ఆదుకొంటున్నారన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పంట పొలాలకు సాగునీరు అందించాలని ఆంధ్ర, పెద్దగెడ్డ, వెంగళరాయ ప్రాజెక్టులను ఆదునీకరణ చేస్తుందన్నారు. ఈ మూడు ప్రాజెక్టులు ద్వారా సుమారు 56 వేల ఎకరాలకు నీరు అందజేస్తుందన్నారు. ప్రస్తుతం వెంగళరాయ ప్రాజెక్టులో 1.25 టిఎంసీలు నీరు నిల్వ ఉందన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ వెంగళరాయ సాగర్ ద్వారా మక్కువ, బొబ్బిలి, సీతానగరం మండలాలకు 24,700 ఎకరాల పంట పొలాలకు నీరందుతుందన్నారు. రైతులు సాగునీరు వృదా చేయకుండా పంటలకు చక్కగా వినియోగించుకుని పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధాకారులు, గ్రామ రైతులు, సర్పంచులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులు



**శృంగవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవర -తాటిపూడి -విజయనగరం పరిధి వరకు జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు వెడల్పు నిర్మాణ పనులతో పాటు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు పనులు కూడా జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం బొడ్డవర, తాటిపూడి, తామరాపల్లి జంక్షన్ వరకు రోడ్డు ఇరువైపులా పెద్ద పెద్ద వృక్షాలను తొలగించారు. దీంతో రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు జోరందుకున్నాయి. ఈ జాతీయ రహదారిని విజయనగరం, తాటిపూడి, బొడ్డవర మీదుగా అరుకు ఏజెన్సీకి వెళ్ళి రహదారికి కలుపుతున్నారు. ఈ రహదారి వెడల్పు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో జరిగితే ఇక విజయనగరం జిల్లా వసులతో పాటు అటు విశాఖ, తదితర ప్రాంతాల నుంచి ఎస్.కోట మీదుగా బొడ్డవర అరుకు ఏజెన్సీకి వెళ్ళేందుకు వాహనాల రాకపోకలకు పర్యాటకులకు అత్యంత అనుకూలంగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మొత్తం మీద బొడ్డవర -తాటిపూడి, విజయనగరం జాతీయ రహదారి వెడల్పు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి.

# ఉచిత బియ్యం కూపన్లు పంపిణీ



**శృంగవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రదాన మంత్రి గరిబ్ కల్యాణ్ అన్నయోజన పథకంలో భాగంగా అందిస్తున్న ఉచిత బియ్యం కూపన్లు పంపిణీ చేశారు. ముందుగా వలంటీర్లుకు బియ్యం కూపన్లు అందజేశారు. వలంటీర్ల ద్వారా కార్డు లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ రెండు నెలలకు సబందించి కూపన్లు పంపణీ చేయనున్నారు. మండలంలో మొత్తం 21,425 వేల మంది రేషన్ వినియోగదారులకు ఈ బియ్యం కూపన్లు పంపిణీ చేయనున్నట్లు రెవెన్యూ అదికారులు తెలిపారు.

# మినీ అంగన్వాడీలను వర్కర్లుగా గుర్తించాలి!




**పార్వతీపురం, జూలై 31 ప్రభాతవార్త :** అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి అద్యక్షతన వేదాంత స్కూల్లో ఆదివారం మినీ అంగన్వాడీ వర్కర్ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరి మాట్లాడుతూ మినీ అంగన్వాడీలను తక్కువ జనాభా ఉన్న గ్రామంలో ఐసిడిఎస్ సేవలను అందించేందుకు నాలుగు వందల జనాభా ప్రాతిపదికన అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ మినీ సెంటర్‌లో హెల్పర్లను నియమించి, వర్కర్, హెల్పర్ ఇద్దరు చేయాల్సిన పనులు మినీ సెంటర్లో ఒక్కరితో చేయించడం పైగా హెల్పర్‌కి ఇచ్చిన వేతనంతో పని చేయిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన దాటే ప్రస్తుతం కొనిన సెంటర్లు నడుస్తున్నాయి. పని బారం ఎక్కువగా ఉంది పిల్లలకు ప్రీ స్కూల్ నడపడం గర్బిణీలకు బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు వండి పెట్టం ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలు లోపు పిల్లలకు టిహెచ్‌ఆర్ ఇవ్వడం ఆన్‌లైన్ వర్క్ రికార్డులు రాయడం, మెయిన్ వర్కర్లతో సమానంగా పనులు చేస్తున్నారన్నారు. అనారోగ్యమైన శెలవు పెట్టడానికి లేదు, శెలవు పెడితే సెంటర్ మూతపడుతుంది, మినీలకు వేసవి శెలవులు గాని, ప్రమోషన్లు కానీ లేవు అన్నారు. అందువలన మెయిన్ వర్కర్లు పొందిన ప్రయోజనాలు వీరికి వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు వి.ఇందిరా, సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, అద్యక్షులు జి.వెంకటరమణ, చిన్నమ్మి, రజియా, భారతి, తదితర మినీ వర్కర్స్ పాల్గొన్నారు.

# పోతుబందిపాలెం గ్రామంలో వైద్య శిబిరం



**వేపాడ, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని చామలాపల్లి శివారు పోతుబందిపాలెం గిరిజన గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా వైద్య సేవలు అందించారు. గ్రామంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉన్నారన్న సమాచారం మేరకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 18మందికి వైద్య పరీక్షలు జరిపి జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. వారికి చికిత్సలు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది సుధానాయుడు, సాయిరెడ్డి, గోవిందమ్మ, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని గ్రామంలో జ్వరపీడితులను గుర్తించేందుకు సర్వే జరిపారు. ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే ఆసుపత్రికి వచ్చి అందుబాటులో ఉన్న వైద్యులు ద్వారా చికిత్సలు పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా జ్వరాల బారిపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# స్వర్గీయ నడిపల్లి రామునాయుడు సేవలు చిరస్మరణీయం

**- తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ పైడినాయుడు**

**- ఘనంగా రామునాయుడు ద్వితీయ వర్ధంతి**



**నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త :** మండలంలోని బూరాడపేట పంచాయితీకి సుదీర్ఘ కాల సర్పంచ్‌గా, తుమ్మలపేట పిఎ సిఎస్ అధ్యక్షుడుగా వ్యవహరించి గ్రామాభివృద్ధి లోనూ, రైతుల అభ్యున్నతికి కీలక పాత్ర పోషించిన వైసిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ నడిపల్లి రామునాయుడు సేవలు ఈ ప్రాంత వాసుల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తుమ్మలపేట పిఎసిఎస్ ప్రస్తుత అధ్యక్షుడు, వైసిపి నాయకుడు కోట్ల పైడినాయుడు అన్నారు. స్వర్గీయ రామునాయుడు ద్వితీయ వర్ధంతి కార్యక్రమం ఆ గ్రామంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రామునాయుడు చిత్ర పటానికి పైడినాయుడుతో పాటు గ్రామ సర్పంచ్ బెల్లాన రామారావు , పలువురు గ్రామ పెద్దలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో పైడినాయుడు , రామారావు మాట్లాడుతూ బూరడపేట అంటే రామునాయుడు, రామునాయుడు అంటే బూరాడపేట అనే విధంగా ఆయన పేరును నిలుపుకున్నారని అన్నారు.సుమారు 40 సంవత్సరాలు పాటు రాజకీయ రంగ సేవలు అందించి గ్రామానికి, ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని వారు గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజల్లో రామునాయుడు ఎన్నటికీ గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడినాయుడు ,రామారావులతో పాటు పెదబూరాడపేట వైస్ సర్పంచ్ మక్కువ వెంకటరమణ, బూరడపేట గ్రామ పెద్దలు మక్కువ రమణ , కోట్ల సెత్యారావు, కోట్ల కృష్ణ,లోగిశ సత్యనారాయణ,యడ్ల రాజేష్, నడిపల్లి అచ్చింనాయుడు,మొయిద సన్యాసిరావు,పిల్లపెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

**వైద్య శిబిరానికి మంచి స్పందన :**


స్వర్గీయ నడిపల్లి రామునాయుడు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరానికి సుమారు 175 మంది హాజరై వైద్యులు సేవలు పొందారు. వీరిలో 15 మందిని కంటి శస్త్ర చికిత్సలకు వైద్యులు ఎంపిక చేసి వారిని ఉచిత కంటి ఆపరేషన్‌లకు ఆసుపత్రికి పంపించారు. మిగిలిన వారిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ శిబిరానికి నెల్లిమర్ల మిమ్స్ మెడికల్ కళాశాల వైద్యులు హాజరై వైద్య సేవలు అందించారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 4 పరీక్ష



**గజపతినగరం, జూలై 31 ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ (గ్రూప్ 4) పోస్టుల భర్తీకి ఎపిపిఎస్‌సి ఆదివారం గజపతినగరం లో మూడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ప్రతిభ పాఠశాల, బాలాజీ పోలిటెక్నిక్ కళాశాలలో ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మూడు కేంద్రాల్లో మొత్తం 892 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 578 మంది హజరయ్యారు. 314 మంది గైర్హాజరయ్యారయినట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ మరడాన అరుణకుమారి పరిశీలించారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కురుపాంలో టీడీపీ గెలుపు తథ్యం



**విజయనగరం (ప్రభాత వార్త) :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కురు పాం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు తధ్యమని కురుపాం నియోజక వర్గం టిడిపి నేత శత్రుచర్ల పల్లవి రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ నేత గణపతినీడు శ్రీనివాసరావును ఆదివారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకలాపాలపై ఎండి శ్రీనివాసరావుతో ఆయన నివాసంలో కాసేపు మాట్లాడి, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఉభయ జిల్లాల్లోని టిడిపి నేతలను కలిసి నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ పరిస్థితిని వివరిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని, ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం గిరిజనుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, విద్య, వైద్యం సక్రమంగా అందక గిరిజనులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పెదనాన్న శత్రుచర్ల విజయరామరాజు మంత్రిగా ఉన్నప్పుడు గిరిజనుల సమస్యలు పరిష్కరించారని చెప్పారు. పూర్ణపాడు-లాబేసు వంతెన పూర్తి కావడానికి పోరాటం చేసి సాధిస్తామన్నారు.

# ఉసురు తీస్తున్నారు..!

**యథేచ్ఛగా పశుమాంస రవాణా!**

**ప్రముఖ రాజకీయ నాయకుని హస్తం!**

**చోద్యం చూస్తున్న అధికారులు!**



**విజయనగరం (ప్రభాత వార్త) :** మూగజీవాల ఉసురు తీస్తున్నారు. ఓట్లకోసం ఒకరైతే.. నోట్ల కోసం ఇంకొకరు పాపం ఆ మూగజీవాలను హతమారుస్తున్నారు. విధిలేక అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆ మూగజీవాల ఉసురు సదరు రాజకీయ నాయకులకు, అధికారులకు ఏరూపంలో కొడుతుందో..!? ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలో ఉన్న కబేళాల నుంచి రోజుకు ఒక లారీ నుంచి రెండు లారీల వరకు పశు మాంసం రవాణా అవుతోంది. యథేచ్ఛగా సాగుతున్న పశుమాంస విక్రయంపై అటు అధికారులుగానీ, ఇటు ప్రజా ప్రతినిధులుగానీ చూసీ చూడనట్లుగానే వ్యవహరిస్తుండడం విశేషం. చీకటి పడితే చాలు.. పశుమాంసం తయారీ మొదలుకొని లారీలలోకి ఎక్కించడం వరకు అంతా బహిరంగంగానే సాగుతోంది. ఆ దారిన వెళ్లేవారికి ఇది మామూలయ్యింది. ఆ పరిసరాలలో నివశిస్తున్న ప్రజలు నిత్యం దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారు. ఇదంతా మారుమూల ప్రాంతంలో జరుగుతున్న తంతు కాదు. విజయనగరంలోని రద్దీ ప్రాంతమే. జనవాసాల మధ్య ఉన్న కబేళా నుంచే జరుగుతోంది. అర్ధరాత్రి లారీ దర్జాగా పశు మాంసంతో తరలిపోతోంది. పలు ప్రాంతాలకు ఇక్కడి నుంచే పశు మాంసాన్ని రవాణా చేస్తున్నారు. వాస్తవానికి పశు మాంసం రవాణాపై నిషేధం ఉంది. పైగా హిందువులకు పూజ్యనీయమైన గోమాత విషయంలో పలు ఆంక్షలు ఉన్నాయి. అయినప్పటికీ వాటిని భేఖాతరు చేస్తూ పశు మాంస విక్రయ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

**ఓట్ల కోసం..!**

వాస్తవానికి జిల్లా పోలీసు అధికారి ఒకరు ఈ పశు మాంస విక్రయంపై గతంలో దృష్టి సారించారు. వెంటనే చర్యలు కూడా తీసుకున్నారు. కబేళా నిర్వాహకులను హెచ్చరించారు. పశు మాంస రవాణాను అడ్డుకున్నారు. హమ్మయ్యా అని కబేళా పరిసర నివాస ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మూగజీవాల ప్రాణాలు నిలిచాయి. కానీ ఇంతలోనే సీన్ మారింది. విజయనగరానికి చెందిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు రంగప్రవేశం చేయడంతో పరిస్థితులు మారిపోయాయి. కబేళా నిర్వాహకులు సదరు రాజకీయ నాయకుడిని కలిశారు. చర్చలు జరిగాయి. పశు మాంస రవాణాకు సహకరిస్తే ఒక వర్గం ప్రజల ఓట్లు బాగా పడతాయన్న నిర్ణయానికి ఆ రాజకీయ నాయకుడు వచ్చాడు. వెంటనే పోలీసు అధికారిని కలిశారు. కబేళా విషయంలో చూసీ చూడనట్లు ఉండాలంటూ సూచించారు. కబేళా మూతపడితే కొన్ని వందల కుటుంబాలు ఉపాధి కోల్పోతాయని హితవు పలికారు. ఈ కారణంగా పశుమాంస రవాణా విషయంలో సహకరించాలంటూ చెప్పకనే చెప్పారు. రాజకీయ నాయకులు అందులోనూ అధికారపక్షానికి చెందినవారు చెబితే వినని అధికారులు ఉంటారా? ఇంకేముంది ఆ పోలీసు అధికారి కూడా నిస్సహాయ పరిస్థితిలో పడ్డారు. యథావిధిగా పశు మాంస రవాణ ప్రారంభమైంది. అన్నివిధాల అండదండలు ఉండడంతో కబేళా నిర్వాహకులు రెచ్చిపోయారు. ఒక లారీ కాస్తా రెండు లారీలకు రవాణా కొనసాగుతోంది. పనిలో పనిగా కబేళా ఉన్నటువంటి సంబంధిత పోలీసు అధికారులకు మామూళ్లు ముడుతున్నట్లు సమాచారం. నెలకు లక్ష రూపాయలు అందుతున్నట్లు భోగట్ట. ఇలా ఒకరికి ఓట్లు.. మరొకరికి నోట్లు కల్పిస్తున్న పశుమాంస విక్రయం యథేచ్ఛగా సాగుతోంది.


**చోద్యం చూస్తున్న అధికారులు!**

వాస్తవానికి పశువులను వధించేందుకు ప్రత్యేక నియమ నిబంధనలు ఉన్నాయి. పశువులను వధించకూడదు. ఒట్టిపోయిన పశువులను మాత్రమే వధించాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం పశువైద్యులు ధృవీకరించాలి. ఆ ధృవీకరణ ఆధారంగా కబేళాలో పశు వధ జరగాలి. కానీ అలాంటిదేమీ లేకుండా అడగలేవు కదా అని పశువులను ఎక్కడెక్కడి నుంచో తీసుకువచ్చి రాత్రికి రాత్రి వధించి రవాణా చేస్తున్నారు. రాజకీయ నాయకుని జోక్యంతో అధికారులు సైతం మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. అందుకనే రాత్రయితే చాలు ఆ కాసేపు ఆ పరిసరాలకు వెళ్లడం లేదంటే అతిశయోక్తి కాదేమో.

**పత్తా లేరు !**

జంతు ప్రేమికులమని చెప్పుకునే జిల్లా జంతు సంక్షేమ సంఘం ప్రతినిధులు పత్తా లేరు. అప్పుడప్పుడు చప్పుడు చేసే ఈ సంఘం ప్రతినిధులు ఇంత యథేచ్ఛగా పశువులను వధిస్తుంటే అసలు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయినదానికీ, కానిదానికీ నిరసనలతో, ధర్నాలతో అదరగొట్టి, అధికారులను బెదరగొట్టే సంఘం ప్రతినిధులు అసలు కనిపించకుండా పోవడంలో మర్మం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలాగే హిందువులకు ప్రాతినిధ్యం వహించే భారతీయ జనతా పార్టీ కానీ, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు కూడా ఉలుకూ పలుకూ లేకుండా ఉండడం పలువురిని ఆశ్చర్యం కలిగిస్తోంది. హిందువులకు పవిత్రమైన గోమాతను యథేచ్ఛగా హతమార్చి మాంసాన్ని విక్రయిస్తున్నప్పటికీ వీరెవరూ స్పందించకపోవడం అనుమానాలను రేకెత్తిస్తోంది. ఏది ఏమైనా మూగజీవాల ఉసురు రాజకీయ నాయకునికి, అధికారులకి ఎప్పుడో ఒకప్పుడు తగలడం ఖాయమని ప్రజలు చెప్పుకుంటున్నారు.

# నైపుణ్యంలో సెంచూరియన్ అగ్రస్థానం



**విజయనగరం, జూలై 31 ప్రభాతవార్త :** సెంచూరియన్ విశ్వవిద్యాలయం నైపుణ్యంలో అగ్రస్థానంలో ఉందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు అన్నారు. ఇక్కడి విశ్వవిద్యాలయంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్దులకు నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడం, ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ విధానం, నైపుణ్యంలో కోర్సులు అమలుచేయడం వలన మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. అనంతరం వర్శిటీలో ఉన్న ప్రయోగ శాలలు, అత్యాధునిక పరికరాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ కృష్ణమూర్తి, డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ ఎస్ వర్మ, అడ్మిషన్ సెల్ మేనేజర్ సుహాసిని, ప్రతాప్ చిరంజీవి, పలువురు అధ్యాపకులు, విద్యార్దుల త్లిదండ్రులు పాల్గొన్నారు

# తరగతుల విలీనం ప్రభుత్వం వాయిదా వెయ్యాలి : లోక్‌సత్తా పార్టీ



**విజయనగరం (ప్రభాత వార్త) :** నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన 3, 4, 5 తరగతుల విలీన ప్రక్రియను ప్రభుత్వం కొద్దికాలం వాయిదా వెయ్యాలని లోక్ సత్తా పార్టీ జిల్లా ప్రతినిధి విజయనగరం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి నాగభూషణం కోరారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు విలీనం చెయ్యడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అయితే విలీన ప్రతిపాదిత హైస్కూల్లో తరగతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలు తగినంతగా లేవని దీనికి తోడు మన బడి నాడు-నేడు క్రింద వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసి ప్రాథమిక పాఠశాలలను సుందరంగా తయారు చేసిందని ఇప్పుడు ఒక్కసారిగా 3, 4, 5 తరగతులు విలీనం చెయ్యడంలో ఆయా పాఠశాలల భవనాలు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

01-08Pg10exHMNWJQE BPR:Layout 1 8/1/22 12:03 AM Page 1



# చిరు వ్యాపారులకు 'వ్యాపార్ క్రెడిట్ కార్డ్'



న్యూఢిల్లీ, జూలై 31: కిసాన్ క్రెడిట్ కార్డు తరహాలోనే చిరు వ్యాపారులకు బిజినెస్ క్రెడిట్ కార్డులు ఇచ్చే దిశగా మోడీ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. దేశంలో 6.30 కోట్ల చిన్న పరిశ్రమలు, 3.31 లక్షల సూక్ష్మ పరిశ్రమలు ఉన్నాయి. 1.5కోట్ల కంటే తక్కువ ఎంఎస్ఎంఇలు బ్యాంకుల నుంచి రుణాలు పొందాయి. ఈ కార్డుల జారీ చిన్న వ్యాపారులకు నిజంగా చాలా పెద్ద ఊరట అని చెప్పాలి. దీంతో వ్యాపారులు, ఎంఎస్ఎంఇలు ఎలాంటి తనకా లేకుండానే చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ, వివిధ బ్యాంకులతో ఇప్పటికే చర్చలు కూడా జరిపింది. ఈ కార్డ్ క్రెడిట్ లిమిట్ రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుంది. అంటే చిన్న వ్యాపారులు గరిష్ఠంగా లక్ష వరకు రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వ్యాపార వేత్తలకు మాత్రమే వ్యాపార క్రెడిట్ కార్డులను ఇవ్వాలని కమిటీ సిఫార్సు చేసింది. ఎంటర్‌ప్రైజ్ పోర్టల్‌లో నమోదు చేసుకోని కోట్లాది పరిశ్రమలు ఉన్నాయి. వ్యాపార్ క్రెడిట్ కార్డుల ప్రారంభంతో అనేక మంది వ్యాపారులు కూడా ఎంటర్‌ప్రైజ్ పోర్టల్‌కి కనెక్ట్ అవుతారు. వ్యాపార క్రెడిట్‌కార్డ్ జారీ కిరాణా దుకాణదారులకు, సెలూన్ యజమానులను కూడా జారీ చేయబడుతుంది. కరోనా కాలం తర్వాత దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రంగం అతిపెద్ద ఎదురుదెబ్బను చవిచూసింది. దీనికి తోడు కరోనాకు ముందు కేంద్రం తీసుకొచ్చిన నోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావం కూడా వీరిని చావుదెబ్బ కొట్టాయి. ఈ రంగానికి ఉపశమనం కలిగించడానికి, పార్లమెంటరీ స్థాయీ సంఘం ఫైనాన్స్ కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో చిన్న వ్యాపారులకు 'వ్యాపార్ క్రెడిట్ కార్డ్'ని అందించాలని సిఫార్సు చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించిందని, త్వరలోనే ఈస్కీమ్ అందుబాటులోకి రానున్నట్లు సమాచారం.

## జిఎస్‌టి పెంపుతో 15% పెరిగిన ధరలు

న్యూఢిల్లీ, జూలై 31: కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి రేట్లను పెంచిన తర్వాత గత 10 రోజుల్లో చాలా ఆహార పదార్థాల ధరలు 15శాతానికిపైగా పెరిగాయి. ప్రీప్యాకేజ్ చేసిన ఉత్పత్తులపై 5శాతం జిఎస్‌టి విధించిన తర్వాత పిండి, బియ్యం, గంజి, మైదా, సెమోలినా, పప్పులు, రాజ్మాతో సహా ఇతర ఆహారపదార్థాల ధరలు పెరిగాయి. నాన్‌బ్రాండెడ్ పిండి ధర కూడా 25శాతం పెరిగింది. పెరుగు మజ్జిగ ధరలు 7శాతం పెరిగింది. ఇప్పుడు పెరిగిన ధరలకు దుకాణదారులు వినియోగదారులకు సరుకులు విక్రయిస్తున్నారు. గతంలో రూ.280కి లభించే 10 కేజీల పిండి ప్యాకెట్, జిఎస్‌టి విధించిన తర్వాత ఇప్పుడు రూ.295కి చేరింది. అదేవిధంగా గతంలో కిలో రూ.60కి లభించే బియ్యం ఇప్పుడు రూ.65 రూపాయలకు చేరింది. అదేవిధంగా పప్పుల ధరలు రూ.5-7 పెరిగాయి. ఆహారపదార్థాలపై జిఎస్‌టి విధించడం వల్ల దేశీయ బడ్జెట్లు దిగజారిపోయాయి. ఇప్పటికే డీజిల్, పెట్రోల్, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ద్రవ్యోల్బణం ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు జిఎస్‌టిని 5శాతం పెంచడం వల్ల మరింత ఇబ్బంది కలుగుతుంది. దాదాపు అన్ని చోట్లా బియ్యం, పిండి, పప్పులు మొదలైన వాటి ధరలు పెరిగాయి. హోల్‌సేల్ షాపుల్లో కొన్ని చోట్ల ఇప్పటికే దుకాణదారులు ఉంచిన ఆహారప్యాకెట్లపై 5శాతం జిఎస్‌టిని జోడించి వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. జూలై 18 నుంచి అనేక కొత్త వస్తువులను జిఎస్‌టి పరిధిలోకి తీసుకొచ్చారు. 24 ఆహార పదార్థాలపై జిఎస్‌టి విధించిన వెంటనే ద్రవ్యోల్బణం ప్రజలపై ప్రభావం చూపుతోంది.



## సిఎస్‌బి నుంచి క్రెడిట్ కార్డులు షురూ

న్యూఢిల్లీ, జూలై 31: ఈ ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డుల వ్యాపార విభాగంలోకి ప్రవేశించనున్నట్లు సిఎస్‌బి బ్యాంకు ఎండీ ప్రళయ్ మండల్ వెల్లడించారు. ఇందుకోసం అవసరమైన టెక్నాలజీని పటిష్టపర్చుకుంటున్నట్లు చెప్పారు. క్రెడిట్ కార్డులతో పాటు ఇతరత్రా ఉత్పత్తులను కూడా ప్రవేశపెట్టడంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. 2018-19 నాటికి రిటైల్ విభాగం మొత్తం వ్యాపారంలో అతి పెద్దదిగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు మండల్ తెలిపారు. బంగారం రుణాల వృద్ధి నిలకడగా కొనసాగుతోందని, చిన్న, మధ్య స్థాయి సంస్థలకు లోన్‌లు పుంజుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. మొండిబాకీలు తగ్గడంతో తొలి త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 88 శాతం పెరిగి రూ.115 కోట్లకు చేరింది.




### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 83 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 105 |
| విత్ స్కిన్ | (with skin) | 152 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 163 |


## సోనీలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనం

న్యూఢిల్లీ, జూలై 31: సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియాలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జీల్) విలీన ప్రతిపాదనకు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ నుంచి ఆమోదం లభించింది. ఈ విషయాన్ని జీల్ ప్రకటించింది. స్టాక్ ఎక్చేంజ్‌ల నుంచి ఆమోదం లభించడం బలమైన, సానుకూల ముందడుగుగా జీల్ పేర్కొంది. దీని వల్ల విలీనానికి సంబంధించి తదుపరి చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని వివరించింది. అయితే ఈ ప్రతిపాదిత విలీనం అన్నది ఇంకా నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. సెబి, ఎన్‌సిఎల్‌టిల, సిసిఐ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో ఈ రెండు మీడియా సంస్థలు తప్పనిసరి విలీనానికి ఒప్పందం చేసుకోవడం విశేషం. నాడు ప్రకటించిన మేరకు విలీనానంతర సంస్థలో కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 52.03శాతం వాటా ఉంటే, జీ వాటాదారులకు 47.07 శాతం వాటా లభించనుంది. జీల్ ఎండి, సిఇఒగా ఉన్న పునీత్ గోయెంకా, విలీనం తర్వాత సంస్థకు ఎండి, సిఇఒగా కొనసాగనున్నారు.

## వాణిజ్యం

## అదానీ గ్రూప్ నుంచి మరో ఐపిఒ !

న్యూఢిల్లీ, జూలై 31: దేశీయ అత్యంత సంపన్నుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ నుంచి మరో కంపెనీ ఐపిఒకు రానున్నట్లు తెలుస్తోంది. మరో రెండేళ్లలో గ్రూపునకు చెందిన ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ అదానీ కేపిటల్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కంపెనీ సిఇఒ, ఎండి గౌరవ్ గుప్తా తెలిపారు. సంస్థలోని 10 శాతం వాటాను విక్రయించి, రూ.1500 కోట్ల వరకు నిధులను సమీకరించాలనే లక్ష్యంతో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదానీ కేపిటల్ కంపెనీ ప్రస్తుతానికి చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో పాటు రైతులకు రుణాలను అందిస్తోంది. భవిష్యత్తులో కంపెనీని విస్తరించేందుకు వీలవుతుందని, స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ ద్వారా మూలధన సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా రూ.30 వేల నుంచి రూ. 3 లక్షల రూపాయల రుణాల విభాగంలో మార్కెట్ వాటాను దక్కించుకోవాలనే లక్ష్యాన్ని కంపెనీ కలిగి ఉంది. దీనికోసం ఇప్పటికే అవసరమైన టెక్నాలజీని సమకూర్చుకుంటుంది. 2017లో ప్రారంభమైన కంపెనీ ఈ యేడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.16 కోట్లకు పైగా ఆదాయాన్ని సాధిస్తోంది. కంపెనీ దేశంలోని ఎనిమిది రాష్ట్రా ల్లో 150కిపైగా బ్రాంచులను నిర్వహిస్తుండగా, లోన్ ఏజెంట్లు, మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా రుణాన్ని ఆశించే వారికి కంపెనీ లోన్స్ ఇస్తుంది. ప్రతియేటా లోన్‌బుక్‌ను రెట్టింపు చేయాలని భావిస్తున్నట్లు గౌరవ్ గుప్తా వెల్లడించారు.




## డీమ్యాట్ ఖాతాలపై సైబర్ నేరగాళ్ల నజర్

ముంబై, జూలై 31: డీమ్యాట్ అకౌంట్లలో మోసాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు డీమ్యాట్ ఖాతాలపై కన్నేశారు. ఎవరైనా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే ఈ అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బంతా క్షణాల్లోనే సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిపోతుంది. ప్రస్తుతం బ్యాంకు అకౌంట్లపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు రూటు మార్చారు. ఇప్పుడు డీమ్యాట్ అకౌంట్‌లను లక్ష్యంగా చేసుకుని ఖాతాదారులను మోసగిస్తున్నారు. ప్రస్తుతం సాధారణ ప్రజలు నుంచి పెద్దపెద్ద ఐటి నిపుణుల వరకు డీమ్యాట్ అకౌంట్ తీసి స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ఇలాంటి వారు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిపోతున్నారు. సైబర్ నేరస్తుల మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి. అయితే స్టాక్ మార్కెట్లో షేర్లు కొనుగోలు చేసేందుకు డీమ్యాట్ అకౌంట్ అవసరం. ఖాతాదారుడి ద్వారా కొనుగోలు, విక్రయిం చబడిన షేర్ల రికార్డులు ఉన్న ఖాతాను డీమ్యాట్ అకౌంట్ అంటారు. నిబంధనల ప్రకారం, డీమ్యాట్ అకౌంట్ నుంచి షేర్లను విక్రయించినప్పుడు తర్వాత దానికి సంబంధించిన డబ్బులు అకౌంట్‌కు బదలీ అవుతాయి. అదే విధంగా షేర్లను కొనుగోలు చేసినప్పుడు వాటి డబ్బులను కూడా డీమ్యాట్ అకౌంట్ నుంచే చెల్లించాల్సి ఉంటుంది. డీమ్యాట్ అకౌంట్ల ద్వారా పెద్దఎత్తున షేర్ల విక్రయాలు, కొనుగోళ్లు జరుగుతుండడంతో సైబర్ నేరగాళ్లు నిఘా వేసి రెప్పపాటులోనే మోసగిస్తున్నారు.






## కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్‌లో మరో స్వర్ణం

### మిజోరమ్ జెరెమి లాల్‌రినుంగా

ఆట

బర్మింగ్‌హామ్: కామన్‌వెల్త్ గేమ్స్‌లో భారత్ క్రీడాకారులు స్వర్ణాలతో పంటపండిస్తున్నారు. మొట్టమొదటి గోల్డ్‌మెడల్ మీరాబాయి చాను వెయిట్‌లిఫ్టింగ్‌లో సాధించింది. మొత్తం ఆమె 201 కిలోలు ఎత్తి పసిడిపతకం సాధించింది. కామన్వెల్త్‌గేమ్స్‌లో వెయిట్‌లిఫ్టర్లు తమ హవా కొనసాగిస్తున్నారు. మిజోరమ్‌కు చెందిన యువ వెయిట్ లిఫ్టర్ జెరేమీ లాల్‌రినుంగా 67 కిలోల విభాగంలో స్వర్ణం సాధించాడు.స్నాచ్ ఈవెంట్‌లో 140 కిలోల బరువెత్తిన జెరెమీ కామన్వెల్త్‌క్రీడల్లో రికార్డు సృష్టించాడు. క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో ఆతడు 160 కిలోల బరువులెత్తాడు. మొత్తంగా ఆతడు 300 కిలోల బరువు ఎత్తి రికార్డుసాధించాడు. ఇదికూడా కామన్వెల్త్ రికార్డే. జెరేమీకి ఇవే తొలి కామన్వెల్త్ క్రీడలు కావడం గమనార్హం. పిన్నవయసులోనే దేశానికిపేరుప్రతిష్టలు తీసుకువచ్చాడని ప్రధానిమోడీ జెరేమీని అభినందించారు. ముందురోజే మీరాబాయి చాను స్వర్ణపతకం సాధించింది. సాంకేత్ సర్గార్(రజతం) బిద్యారాణిదేవి (రజతం) గురురాజ్‌పూజారి(కాంస్యం) పతకాలు ఒక్క వెయిట్ లిఫ్టింగ్‌లోనే సాధించారు. మిజోరమ్‌లోని ఐజ్వాల్‌కు చెందిన 19 ఏళ్ల జెరేమీ 2018లో జరిగిన యూత్ ఒలింపిక్స్‌లో 62 కిలోల విభాగంలో బంగారుపతకం సాధించాడు. గత ఏడాదిజరిగిన కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్స్‌లో 67 కిలోల విభాగంలోను పసిడి పతకాన్ని గెలుపొందాడు. జాతీయ స్థాయిబాక్సర్ లాల్‌నిత్లువాంగా కుమారుడైన లాల్‌రినుంగా మొదట బాక్సర్‌గానే ప్రస్థానం మొదలుపెట్టాడు. కానీ ఆ తర్వాత వెయిట్‌లిఫ్టింగ్ వైపు మళ్లాడు. కామన్వెల్త్ క్రీడల్లో 165 కిలోల బరువు ఎత్తేప్రయత్నంలో జెరేమీ గాయపడినట్లు కనిపించారు. దీనితో ఆప్రయత్నాన్ని విరమించుకున్నాడు. కానీ స్వర్ణపతకం అందుకోడానికి పోడియం వద్దకు వచ్చిన సమయంలో ఆతడు ఇబ్బందిపడుతున్నట్లు కనిపించలేదు. సమోవాకు చెందిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ వైపోవా రజతం సాధించగా నైజీరియాకు చెందిన ఎడిడియాంగ్ ఉమోవాఫియా రజతం సాధించాడు.

## పద్ధతి ప్రకారమే కోహ్లీకి అన్యాయం

### పాక్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా



కరాచి: జింబాబ్వేతో వన్డేసిరీస్‌కోసం ఎంపికచేసిన భారత జట్టులో స్థానిక బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఎంపిక కాకపోవడంపై పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా తీవ్ర విమర్శలుచేసారు. జింబాబ్వేలో 50 ఓవర్ల ఫార్మాట్ మ్యాచ్‌లో అయినా కోహ్లీ మళ్లీ ఫామ్‌లోకి వచ్చే ఛాన్స్‌లున్నాయని కనేరియా అన్నాడు. కోహ్లీని జింబాబ్వే టూర్‌కు ఎందుకు ఎంపికచేయలేదంటూ టీమిండియా ఎంపిక కమిటీకి ప్రశ్నలుసంధించాడు. అలాగే కోహ్లీని ఆసియా కప్ టోర్నీకి కూడా తీసేయొచ్చు అని జోస్యం చెప్పాడు. కోహ్లీ జింబాబ్వేతో జరిగే వన్డేసిరీస్‌లో ఆడాల్సింది. పెద్ద పెద్ద టోర్నమెంట్లలో మాత్రమే ఆడాలని బిసిసిఐ భావిస్తున్నట్లుంది. కానీ ఒకవేళ ఆతడు అక్కడ విఫలమైతే ఆతని ఫామ్‌లేమిగురించి మరోసారి చర్చలు పతాకస్థాయిలో వస్తాయని దీనివల్ల జట్టులో ఆతడికి స్థానం మరింతకష్టం అవుతుందని, విరాట్‌కు ఒక వ్యూహం ప్రకారం అన్యాయంచేయడమేనని తాను భావిస్తున్నట్లు కనేరియా అన్నాడు. విండీస్‌పర్యటన మొత్తం విశ్రాంతిలో ఉన్నాడని, అందుకుప్రతిగా జింబాబ్వేతో ఆడాల్సి ఉంది. టి20 ల్లోకన్నా వన్డేల్లో ఫామ్‌లోకి రావడం సులువని ఆతడు ఎంపికై ఉంటే జింబాబ్వేతో వన్డేసిరీస్‌లో తన ఫామ్ చూపించేవాడని అన్నాడు. ఇపుడు ఆతడు నేరుగా ఆసియాకప్ టోర్నీలో ఆడాల్సినపరిస్థితి ఉందన్నాడు. ఆతడు ఆసియాకప్‌కు కూడా ఎంపిక అవుతాడోలేదోనని నాకు డౌట్‌గానే ఉందని కనేరియా తన యూట్యూబ్ ఛానల్‌లో బిసిసిఐకి చురకలు అంటించాడు.

## అందుకే జింబాబ్వేకు వెళ్లడంలేదు: కెఎల్ రాహుల్

న్యూఢిల్లీ: విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మతోసహా జింబాబ్వే పర్యటనకోసం భారత్ వన్డేజట్టుకు మరో స్టార్ ప్లేయర్ రాహుల్‌సైతం ఎంపికకాలేదు. ఫిబ్రవరినుంచి టీమిండియా తరపున రాహుల్ ఒక్కటే ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆగస్టు 18నుంచి ప్రారంభం అయ్యే మూడువన్డేల సిరీస్‌కోసం జింబాబ్వేలో పర్యటించేందుకు బిసిసిఐ 15 మంది ప్లేయర్లతోకూడిన జట్టునుఎంపికచేసింది. అందులో కెఎల్‌రాహుల్‌పేరు లేకపోవడం ఆశ్చర్యపరిచింది. అయితే రకరకాలుగా వెలువడుతున్న వార్తలపై రాహుల్ క్లారిటీ ఇచ్చాడు. హే గాయ్స్ నా ఆరోగ్యం ఫిట్‌నెస్ గురించి కొన్ని విషయాలపై స్పష్టత ఇస్తున్నా. జూన్‌లో నాకు జరిగిన ఆపరేషన్ విజయవంతం అయింది. వెస్టిండీస్‌పర్యటనకోసం జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే ఆశతో నేను ఎన్‌సిఎలో శిక్షణ కూడా ప్రారంభించా. దురదృష్టవశాత్తూ నేను పూర్తి ఫిట్‌నెస్ దశకు చేరుకునే టైమ్‌లో నాకు కోవిండ్19 పాజిటివ్ నిర్ధారణ అయిందని తెలిపాడు. దీనితో మళ్లీ మొదటికి చేరానని నాఫిట్‌నెస్ శిక్షణ ఆగిపోయిందని, ఏదేమైనా వీలైనంత త్వరగా కోలుకోవాలని లక్ష్యంగా ఉందని, జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించడమే అన్నింటికంటే గొప్ప గౌరవమని, మళ్లీ బ్లూజెర్సీ ధరించేందుకు ఎంతో ఆశతో ఉన్నానని, త్వరలో కలుద్దామని రాహుల్ వివరణ ఇచ్చాడు.




## మిడిలార్డర్‌పై మరింత ఫోకస్

### నేడు విండీస్‌తో భారత్ రెండో టి20

పోర్టాఫ్ ప్రిన్స్: రెండురోజుల విరామం తర్వాత టీమిండియా మరో టి20 మ్యాచ్‌కు సిద్ధం అవుతోంది. వార్నర్‌పార్క్ వేదికగా సోమవారం వెస్టిండీస్‌తో భారత్ రెండో టి20కి సిద్ధం అయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో ఇప్పటికే తొలి టి20లో భారత్ 678 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగా భారత్ 1:0తో ధిక్యంలోనిలిచింది. సోమవారం జరిగే రెండో టి20లోనూ గెలిచి సిరీస్‌కు మరింత చేరువకావాలనే లక్ష్యంతో రోహిత్‌శర్మ టీమ్ ఉంది. మరోవైపు తమకు అచ్చివచ్చిన టి20 ఫార్మాట్‌లో కూడా తేలిపోవడం విండీస్‌కు మింగుడుపడటంలేదు. పవర్ హిట్టర్లు ఉన్నా తొలి టి20లో భారత బౌలర్లను ఎలా ఎదుర్కొనాలో అర్థంకాలేదు. అయితే రెండో టి20లో గెలిచి సిరీస్‌నుసమం చేయాలని నికోలస్ పూరన్ నాయకత్వంలోని విండీస్‌టీమ్ పట్టుదలతో ఉంది. ఇరుజట్లలోనూ పవర్‌హిట్టర్లు ఉండటంతో భారీ స్కోర్లు తప్పవు. మొదటి టి20 గెలిచినాభారత్ లోపాలు సరిచేసుకోవాలి. భారత మిడిలార్డర్‌ను సరిచేయాలి. గతమ్యాచ్‌లో రోహిత్‌శర్మ అర్థసెంచరీతో మెరిసాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ సూపర్‌ఫినిష్ చేసాడు. ఇద్దరు ఆటవల్లనే ప్రత్యర్థిముందు భారత్ 191 పరుగులు టార్గెట్ ఉంచింది. అయితే శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, రిషబ్‌పంత్‌లు విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ ఫర్వాలేదనిపించాడు. విండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ రాణించాడు. అయితే టి20లో మాత్రం డకౌట్ అయ్యాడు. ఒక మ్యాచ్‌లో ఆడటం మరో మ్యాచ్‌లో విఫలం అవడం అన్నట్లు శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఉంది. తొలి టి20 జట్టు బౌలర్లే యధాతథంగా ఉంటారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రిషబ్‌పంత్; శ్రేయస్ అయ్యరన/(దీపక్‌హుడా, సూర్యకుమార్‌యాదవ్/సంజుశాంసన్/ఇషాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, దినేశ్‌కార్తీక్, అశ్విన్,భువనేశ్వర్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్‌లు ఉంటారని క్రికెట్‌ఫాన్స్ అంచనాగా ఉంది.

IIFL HOME LOAN

iiflhomeloans.com

IIFL గృహ మరియు స్థిరాస్థులపై ఋణాలు

కేవలం 25 నిమిషాలలో*!

100% డిజిటల్ ప్రోసెస్

సులభమైన వాయిదాలు




08033094041

డోర్ నం. 3 - 10 - 7, 1వ అంతస్తు, రత్న కిషోర్ ప్రైడ్, జి.వి.సి. ఎదురుగా, అనకాపల్లి - 531001

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి IIFL హోమ్ ఫైనాన్స్ యొక్క స్వంత అభీష్టానుసారం రుణం

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.